**TEXT PROBLEM WITHIN THE BOOK ONLY**

UNIVERSAL
LIBRARY
OU_204388
UNIVERSAL
LIBRARY

OU—5-70—5,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T83/R16A Accession No. T 193

Author రామకృష్ణ

Title ఆనందభువనము

This book should be returned on or before the date last marked below.

# ఆనందభవనము

అపరాధ పరిశోధక నవల.

శ్రీ రాధాకృష్ణ

ప్రకాశకులు:

కొండపల్లి వీరవెంకయ్య,

శ్రీ సత్యనారాయణ బుక్కుడిపో,

రాజమండ్రి.

1936.

(వెల 1-0-0.

శ్రీ ప్రభాసీ ప్రెస్‌యందు ముద్రింపబడియె.
రా జ మ ం డ్రి.

# విషయసూచిక.


| | | | |
|---|---|---|---|
| | | | పుట. |
| 1 వివాహము—విచ్ఛేదము | ... | ... | 1 |
| 2 బారాబజారు రహస్యము | ... | ... | 3 |
| 3 నిస్పృహ | ... | ... | 7 |
| 4 హాలాహలములో నమృతము | ... | ... | 11 |
| 5 ఆనందభవనము—రెండులక్షల రూపాయల ఆస్తి. | | ... | |
| 6 నళిని | ... | ... | |
| 7 ప్రమాణము | ... | ... | |
| 8 గదిలోని యుత్తరములు | ... | ... | 27 |
| 9 రహస్యాలోచనము. | ... | ... | 30 |
| 10 ప్రేమప్రమాణము | ... | ... | 34 |
| 11 నాల్గవ ప్రయాణీకుడు | ... | ... | 38 |
| 12 అసహ్యాకరమైన దొంగపని | ... | ... | 41 |
| 13 స్టుడియోలోని రహస్యము | ... | ... | 44 |
| 14 నదీతీరమున | ... | ... | 49 |
| 15 సమాగమము | ... | ... | 52 |
| 16 సుహాసిని యవివేకము | ... | ... | 55 |
| 17 మహేంద్రుడు | ... | ... | 59 |
| 18 పేకాట—వింతఒడంబడిక | ... | ... | 63 |
| 19 చిత్రకారునిలేఖ | ... | ... | 67 |
| 20 భయంకర ప్రతీకారము | ... | ... | 70 |
| 21 స్టుడియోలో | ... | ... | 74 |
| 22 వజ్రహారము | ... | ... | 76 |

| | | | పుట. |
|---|---|---|---|
| 23 చేతినుండి యెగిరిపోయినపిట్ట | ... | ... | 78 |
| 24 సత్యానందస్వామి | ... | ... | 82 |
| 25 నళినిపై నౌకరన్న | ... | ... | 85 |
| 26 మాండలే చెఱసాలలో | ... | ... | 87 |
| 27 సుహాసిని | ... | ... | 89 |
| 28 నళిని రహస్యము | ... | ... | 91 |
| 29 కలకత్తాలో | ... | ... | 92 |
| 30 ఆనందభవనమున | ... | ... | 101 |
| 31 పరిశిష్టము | ... | ... | 109 |

ఓం

అవిఘ్నమస్తు.

# ఆనందభవనము

మొదటి ప్రకరణము

## వివాహము—విచ్ఛేదము

"ప్రేయసీ! నిన్నువిడిచివెళ్లుటకు నామనస్సొప్పుటలేదు. కాని తప్పదు—ఏడుసంవత్సరములును ఎట్లో ఓపికపట్టుము, తిరిగివచ్చి నీ కానందము కల్గింతును"

ఈవాక్యములువిని, ఆఖైదీప్రక్క నిలిచియున్న పోలీసుఉద్యోగి కూడ జాలిపడినాడు. ఆతనికి ఏడుసంవత్సరములుకారాగృహవాసము విధింపబడినది. కలకత్తానుండి యతడు 'మాండలే' చెఱసాలకు పంపబడుటకు పూర్వము ఆతనికి—ఆమెకు అప్పుడే వివాహమైనది. ఆతని చేతులకు సంకెలలు తగిలింపబడి యున్నవి. ఆతడుధరించిన వస్త్రములు ధూళిధూసరితములై యున్నవి. ఆతనివదనమండలము విన్నదనము ప్రకటించుచున్నది. ఈవివాహము నవద్వీపమున విష్ణ్వాలయమున జరిగినది. అతనిప్రక్క నలుగురుఖైదీలు నిల్చియున్నారు. వారును మాండలేకు పంపబడవలసినవారే. పోలీసుఉద్యోగి యీవివాహమునకై పైయధికారులనుండి ప్రత్యేకముగా ప్రయత్నించి, అనుమతిబడసి

నాడు కాని వారందరును—ఆమె—శిక్షింపబడిన ఖైదీని—అపరాధి నేల వివాహముచేసికొననభిలషించినదాయని యాశ్చర్యపడసాగినారు. పోలీసుఉద్యోగి "అమ్మాయీ! కలకత్తాకుఁబోవు స్టీమరులో వీనిని మాండలేకు గొనిపోవలసియున్నది. నూతనవధూవరులకు వియోగము మిక్కిలి దుఃఖజనకము కాని ఉద్యోగధర్మము మీఱరానిదికదా ! మాకుసెలవిమ్ము" అనినాడు.

వధువు ఏమియు మాటలాడలేదు. భర్త ఆమెవంక నొకపరి చూచి. యామెతో చెప్పి బయలుదేరినాడు. వారు బస్సుపై కలకత్తాకు బోయినారు. ఆమె హార్బరువరకు భర్తననుసరించినది. ఆతడామెకొక యుంగరమును దనజ్ఞాపకచిహ్నముగ నొసంగినాడు. ఆమె స్టీమరు కదలిపోవువరకు హార్బరుకడనిలచినది. స్టీమరు దృష్టిపథమునుండి దాటి పోయినది.

ఆమె మోము మందహాసముచే వికసించినది. ఆమెనోటినుండి "ఏడుసంవత్సరముల కఠినవఱకము—తిరిగివచ్చుటకల్ల. నీలోని ప్రాణ బలముల నీకఠినవఱకము తనపొట్టబెట్టుకొనును. కాని యీవివాహ పాశమువలన నన్ను బంధించినావనుకొనుచున్నావేమో. నాశక్తి నీకు తెలియదు. ఏడుసంవత్సరములు నీనోరుకట్టివేయుటకే యీవివాహము కల్పించినాను, ఈయేడుసంవత్సరములు నేనేల నిరానందజీవితముగడుప వలెను? నేనేల కారాగృహవాసమొనరించు అపరాధిభార్యనని చెప్పు కొనవలెను? హాయిగా సుఖజీవనమాధుర్యము గ్రోలుదును" అను వాక్యములు వెలువడినవి. ఆమెయప్పుడే తనవ్రేలి నాతడుంచిన యుంగరముతీసి, బలముకొలది సముద్రములో దూరముగబడునట్లు విసరివైచి, "వివాహము—విచ్ఛేదము నొకసారే" యని, బస్సు నెక్కి కలకత్తానగరములోనికి వెడలిపోయినది.

---

# ఆనందభవనము

## రెండవ ప్రకరణము.

## బారాబజారు రహస్యము

రెండు సంవత్సరములు గడచినతరువాత! రాత్రి తొమ్మిదిన్నర దాటియుండవచ్చును ఆకాశమున సుధాకరుడు దేదీప్యమానముగ వెలుగొందుచున్నాడు. బారాబజారురోడ్డున జనసంచారము చాలమట్టుకు సన్నగిలినది. "స్టేట్స్మన్, ఈవెనింగున్యూస్, అమృతబజారు, బసుమతి" అను పత్రికలమ్ము న్యూస్‌పేపరువాలాల కోలాహలమణగినది ఇంతలో ఒకబస్సుభవానీపూరునుండి అప్పుడేవచ్చి, బస్సుస్టాండు కడనాగినది. డ్రైవరుక్రిందకుదిగి, ఫాలభాగము నావరించియున్న స్వేద బిందువుల దుడిచికొని, అరకప్పు చా త్రాగుటకై, ప్రక్కనేయున్న కాఫీహోటలులోనికిపోయినాడు. కండక్టరు ప్రయాణీకులనుండి సొమ్ము వసూలుచేసి; బారాబజారురోడ్డు యింకొక ఫర్లాంగుదూరమున్నదనగనే వెల్లింగుటన్ సినీమాకడ దిగిపోయినాడని, కారులో ఫ్రంట్‌సీట్‌లో నొకప్రయాణీకుడింకను కూర్చుండియున్నాడనియు డ్రైవరుకు జ్ఞప్తికి వచ్చినది. కండక్టరు మామూలుగా రాత్రులందు వెల్లింగుటన్ సినిమాకడనే బస్సునుండిదిగిపోవుట క్రొత్తకాదు. ఆతని నివాసమా ప్రాంతముననే. అతడుభోజనముచేసి, మరల స్టాండుకడకేగి, బస్సులోనే శయనించుచుండును. అరకప్పు చా త్రాగినవెంటనే, డ్రైవరు బస్సుకడకుబోయి చూచినాడు; ఫ్రంట్‌సీటులోనొకరు కూర్చుండియున్నారు. శిరమువంచుకొనియుండుటచే, డ్రైవరాపెద్దమనుష్యుడు నిద్రించు

చున్నాడనితలంచి, దగ్గఱకువెళ్ళి ,,అయ్యా! బౌగాబజారుచేరినాము దయయుంచి దిగు'డనినాడు. అతడుపలుకలేదు. ఆతనికిజబ్బుగానున్న దేమోయని డ్రైవరు చేతినూతగానిచ్చి, మెల్లగాలేవదీసి క్రిందకు దింపినాడు. ఇంతలోనాపెద్దమనుజుడు తూలిరోడ్డుపైబడినాడు. డ్రైవరాతనినడుముబట్టుకొని మఱలలేవనెత్తి, సీటులోకూర్చుండజేసినాడు. డ్రైవరుచేతికేదో చల్లగా—తడిగానున్నది తగిలినట్లయినది. వెంటనే అగ్గిపుల్లవెచి చూచినాడు. రక్తము!

ఆతని చేయికంపించినది. వెంటనే లాంపువెలిగించి, చూచినాడు. రక్తసిక్తమైయున్న జేబురుమాలు కాన్పించినది. ఆపెద్దమనుష్యుడు ధరించియున్న కోటును మెల్లగాతీసి డ్రైవరాతని గుండెపై చేయినుంచి చూచినాడు. హృదయ చలనమాగిపోయి యున్నది. "సింగూ! అదేమి? ఆపెద్దమనుష్యుని జేబు కత్తిరించుచున్నావని యెవ్వరైన ననుకొందురుసుమా" అన్న కండక్టరును చూచి, సింగు "అరే జానీ! ఎవరో యీతడు చనిపోయినాడురా" అనినాడు లాంపు కండక్టరు పట్టుకొనగా, డ్రైవరు చొక్కా తొలగించి చూచినాడు. బాకుతో పొడువబడిన గాయమునుండి రక్తమింకను ప్రవహించుచు నేయున్నది.

"ఎవరో శక్తికొలది బాకుతో పొడిచి నారు—హత్య, జానీ! కర్తవ్యమే"మనిడ్రైవరు ప్రశ్నించినాడు.

"వెంటనే పోలీసు రిపోర్టుచేయుటకు నేను వెళ్ళి రక్షకభటునొకనిగొనివత్తు" నని కండక్టరు వెళ్ళినాడు. ఇంతలో చిన్నసమూహమేర్పడినది. ఆజేబురుమాలునుడ్రైవరుతీసి చూచినాడు. చాల అందమైన బోర్డరులతో సిండియున్నది. "ఇది స్త్రీల కుపకరించు చేరుమాలు" అనికొనినాడు. ఇంతలో యిరువురు పోలీసులు కండక్టరు వచ్చినారు. మరియొక నిముషమున కింకొకమార్గమునుండి డిటెక్టివు సార్జెంటు మరియొక రక్షకభటునితో వచ్చినాడు. జరిగినదంతయు డ్రైవరు టూకీగా

చెప్పగావిని, సార్జెంటు "ఈతనిని నీవెరుగుదువా?" యని డ్రైవరును ప్రశ్నించినాడు. రక్షకభటుల నిరువురి నేదో పనిచెప్పిపంపినాడు.—

"ఎరుగను అదిగాక యీతడు బస్సులో నెప్పు డెక్కినాడో కూడనాకు తెలియదు. బొబజారు మొగలో కారాపినపు డిరువురుప్రయాణికులు దిగినారు."

"అప్పుడే యీతడెక్కి యుండవచ్చును. హంతకుడు కూడ ఆసమయముననే బస్సునెక్కి, హత్యచేసి, చాల చాకచక్యముతో బస్సు నడుచుచుండగనే దిగిపోయినాడు ఆతనిని యిచ్చటనే చూచినావన్న మాట"

"అవును సార్"

మరల సార్జెంటు "బొబజారునుండి యిచ్చటి కెంతకాలములో బస్సువచ్చు?" నవిప్రశ్నింపగా, "నాలుగైదు నిముషములకంటెయెక్కువకా"దని డ్రైవరు బదులుపలికినాడు.

ఇంతలో అంబ్యులెన్సు కారువచ్చినది. అప్పుడేయొక జట్కా వచ్చినది ఆజట్కాలోని యువకుడు ఆపుము, ఆగుంపేమో చూచివచ్చెదను." అనికిందకుదిగి ".అదియేమి?" మని యొకని నడిగినాడు. హత్యయని యెవరో పలికినారు. డాక్టరుపరీక్షచేసి హత్యయని స్థిరపరచినాడు ఇరువురు రక్షకభటులాతని కళేబరమును కారులో నెక్కించుచుండగా యెదుటనున్న కాఫీహొటలు బోర్డుకమర్చబడియున్న విద్యుద్దీపముల కాంతియాతని ముఖముపై బడినది. చూపట్లకతడు ముప్పది యైదుసంవత్సరములు వయస్సుకలవాడని, దరించినదుస్తు లతడున్నతకుటుంబీకుడని చాటుచున్నవి. జరిగిన దంతయు నాగుంపులోని యొకనివలనవిని, జట్కాలోనుండిదిగిన యువకుడు "ఇదియంతనిగూఢ రహ

స్యమా?" యని జట్కాలోనెక్కి "ఇట్టిభయంకర దృశ్యములు మనస్సునమితముగకలవరపరచును. ఆతనినెటనో చూచినట్లుజ్ఞాపకమున్నది. ఏమో! నాగొడవయే నాకుమతి పోగొట్టుచుండగా నితరులగొడవలలో తాపత్రయ పడుటెందులకు? "అని" గొణుగుకొని, పోనీ! నీశక్తికొలది అశ్వమును మేఘములపై పరుగెత్తించు మనగా జట్కావాడు నవ్వుకొని, శీఘ్రగమనమున బండిని పోనిచ్చినాడు.

# ఆనందభవనము

## మూడవ ప్రకరణము

## నిస్పృహ

"ఇదిగో! క్షితీశబాబూ! నిన్న-ఎందుచేత నట్లు ఏదో ఆందోళనతో నున్నట్లు కాన్పించుచున్నావో చెప్పెదవా లేదా?"

"నేను సర్వనాశనమై పోయినాను. అంతకంటె ఏమాత్రము చెప్పలేను."

"ఏమి? సర్వనాశనమా?"

"అవును."

చిత్రకారుడు చేతిలోని కుంచెను క్రిందనుంచి "క్షితీశా! నీపరిస్థితులన్నియు తెలుపుము. చేతనైనంతవరకు సద్దుబాటు చేసికొందు" మనినాడు. గతప్రకరణములోని సంఘటనలు జరిగిననాడుగాక మరుచటిదినము మధ్యాహ్నమున నొకస్టుడియోలో నిరువురకు పైరీతిని సంభాషణ జరుగుచున్నది. అదిచిత్రకారుడు, మహేంద్రనాథముఖర్జీ. స్టుడియో లోయరు చిత్పూరురోడ్డులోనున్న యొకమేడపై యంతస్తుననున్నయాస్టుడియో, ఆసమయమున చిందరవందరగ నున్నది. మహేంద్రనాథుడు క్షితీశ చంద్రునివంక రెప్పవాల్పక చూచుచున్నాడు. మహేంద్రనాథుడు ప్రశిద్ధ చిత్రలేఖకుడు. ఎన్నోమాసపత్రికల కతడు చిత్రములు వ్రాసియిచ్చుచుండును ఎగ్జిబిషనులన్నిటిలోను అతనిదే ప్రథమ బహుకృతి. అతడు నిత్యముకష్టపడి పనిచేయును, అతడునిత్యముకష్టపడి పనిచేయుచు నేదోయొక చిత్రము రచించుచుండును.

క్షితీశచంద్రుడు సుందరుడు బలాఢ్యుడు విలువైనవస్త్రములుధరించిన యతడు నారీజన మన్మథుడన నొప్పును. వమునారేంద్ల ప్రియముగల కోమలి--అనమాన సౌంధర్యవిభాశిత —వారి నిర్వ్యరనుజూచుచు వారిసంభాషణ నాత్రముతో నాకర్ణించుచుండెను, ఆమెయాచిత్రకారునిస్టుడియోలో "మోడలుగ" పనిచేయుచుండెను, (మోడలు-అనఆర్టిస్టుయెదుట దిగంబరయై వివిధ భంగిమములలో నిలుచుస్త్రీ) ఆమెక్షితీసుడు వచ్చినంతనే చీరధరించివచ్చినది ఆమెపేరు సుహాసిని చిత్రకారుడు మహేంద్రనాథునకు సకల విదముల తోడ్పడుచు—స్నేహితునివలెనలహాలనిచ్చుచు, సోదరివలె నాదరింప బడుచుండెను. ఆమెకును మహేంద్రునకు జాలవత్సరములనుండి పరిచయముకలదు. ఆమెకుమోడలుగానుంచి కష్టపడి రచించినచిత్రములే, మహేంద్రునకు ప్రపంచవిఖ్యాతిగూర్చినవి. అతనిచేతిలో ధనము లేనపుడెన్నోసార్లామె ఉచితముగనే మోడలుగా పనిచేసినవిశ్వాసము,మహేంద్రుని చిత్తమున విశేషముగనుంకుటచేతనే ఆమె యాచిత్రసాలలో మిక్కిలిచనవు కలిగిమెలగుచుండెను. ఆమెపాషమిట్లుసంపాదించి తనవృద్ధ మాతృదేవతను కుంటిదై, కదలలేని సోదరిం పోషించుచుండెను. మహేంద్రుని మిత్రులందరును సుహాసినికి పరిచితులే.

తన యునికి వారిసంభాషణకు నిరోధముగ నున్నదేమో యని సుహాసిని "మహేంద్రా!" మీరేవోరహస్యముల మాట్లాడుకొందురేమో నేను ప్రక్కగదిలో విశ్రమింతునా అనినది. క్షితీశచంద్రుడు సుహాసినీ! నీకుతెలియరాని రహస్యములులేవు. మనముమువ్వరము చిరపరిచితులము. ఒకగంటసేపట కాలక్షేపము చేసిపోవుదమని వచ్చినాను. ఇచటకి వచ్చుట కిదికడపటిసారికదా! అనినాడు

"కడపటిపర్యాయమా!" అని సుహాసిని ఆశ్చర్యముతో ప్రశ్నించినది.

,,అప్పుడు——''

,,ఎందుచేత కడపటిసారియని, నిరాశాహతుడవై పలుకుచున్నావు క్షితీశచంద్రా!''

,,సుహాసినీ! చెప్పలేదా——నేనుసర్వనాశనమైపోయినానని ప్రాణపదయుగమెులగు నీయావటిమిత్రులను విడిచిపోవుట నున్నను కష్టాంత వ్యాకులముగ లేకపోలేదు కాని. దురదృష్టదేవత నన్నావరించినది. అప్పులు తలకు మించిపోయినవి. ఋణదాతలు పిశాచములవలె పీడించుచున్నారు. ననొక్కసారిగ నధోలోకమున త్రోసివేయుటయే వారి పరిబలమనోరథమని తోచుచున్నది. అందుచేత యీనగరము వీడి, ఏబొంబాయియో, మదరాసునకో పోవుటయే శ్రేయస్కరమని నా తలంపు.''

,,క్షితీశా! నీవు ఆస్థిపరుడవని, ఒకరికిందనౌకరీచేయక, కులాసాగా కాలక్షేపము చేయుచున్నావనియే యిన్నాళ్ళవఱకును నాయూహ. ఇట్టివిషమ పరిస్థితులందున్నావని, కల్లనైనదెలపనైతిని. నీ భూవసతి యేమైనది?

“అంతయు నమ్మివైచినాను. నాతండ్రి మరణాంతర మాస్థిని చాలమట్టుకు సంగ్రహించుకొని నాజ్యేష్ఠసోదరుడు సుకేశుడు వెడలి పోయినాడు.ఆతనికి నాకు జాతివిషయముల నభిప్రాయభేదముండుటచే నతనితో మాట్లాడుటకూడ మానివైచితిని. సాలుసరికైదువందల రూప్యములు పొలములవలనవచ్చెడి ఆదాయము నాకుజాలకుండెను. అప్పులు పెరిగిపోయినవి. భూమినివిక్రయించి, ఋణవిముక్తుడనుగాదలంచి, విక్రయించినను, నాకోరిక నెఱవేరలేదు. ఇప్పుడు నే నేయుద్యోగమును జేయలేను గదా! అందుచే వెడలిపోవుటయే కర్తవ్యము”

“అప్పులున్నవా రెందరులేరు? వారందరును దేశాంతరములకు బోయినారా? వారిబాధ యంతగా దుర్భరమైనదో నిచ్చట్లనుండరా

డా?" అనిన సుహాసిని పలుకుల కనుకూలముగ చిత్రకారుడు "మిత్రమా! నీవిచట నుండుమనినాడు.

క్షితీశుడు "మహేంద్రా! సుహాసినీ! మీకడ దాపరికమేల? ఈస్థితిలో నొకమిత్రునిచెక్కు (*Cheque*) పై దొంగసంతకము (*forgery*) ఫోర్జరీచేసి, బ్యాంకునుండి అయిదువేల రూపాయలు తెచ్చినాను. ఎల్లుండి, ఆచెక్కు రహస్యమామిత్రునకు తెలియగలదు. అపుడు నేను అరెస్టుచేయబడుదును చెక్కుధనము చెల్లించుటకవకాశమెంతమాత్రములేని, యీసమయమున నరెస్టగుటకంటె—దేశాంతరము పోవుటయే మేలు" అనినాడు.

"ఫోర్జరీయా" యని సుహాసిని నిశ్చేష్టయైనది.

"మిత్రుడా! సరే. నాకోరికచెల్లింపుము. నేను నూరురూపాయలిచ్చెదను. ఉచితమని సంకోచింపవలదు. పోనీ ఋణముగ స్వీకరింపుము."

"మహేంద్రా! క్షమింపుము. డబ్బులేని యీచిక్కుసమయమున నీకడనుండి నూరురూపాయలు ఋణముగ గ్రహింపజాలను. ఎప్పుడో యొకప్పుడు మఱలనాదుస్థితితొలగకపోదు. మనస్నేహపాశమెప్పుడును నిట్లే దృఢతరముగనుండుటకై పరమాత్ముని ప్రార్థింతును."

"క్షితీశా! నీకెప్పుడేసహాయ్య మవసరమైనను, నదిచేయుటకు సంసిద్ధుడనై యుందుననుమాట మరువకుము."

క్షితీశచంద్రుడు లేచినాడు. ఆతనిముఖము పాపము వన్నె దొఱగియున్నది. "నేను వెళ్ళెదను నిజముగా నాబాధలతో మిమ్ము విసిగించరాదు" అనినాడు.

"ఏమివచ్చినను, నేను నీస్నేహితుడనని మరువకు" మని మహేంద్రనాథుడు పలికినాడు. క్షితీశచంద్రుడు వెడలిపోయినాడు.

# ఆ నం ద భ వ న ము

## నా లు గ వ ప్ర క ర ణ ము.

## హాలాహలములో నమృతము

గడియారము టంగుటంగుమని తొమ్మిదిగంటలు కొట్టినది. భవానీపూరు హారిసుముఖర్జీవీథిలోని 11వ నెంబరు సౌధము పైయంతస్తుననున్న గదిలో క్షితీశచంద్రుడు కూర్చుండియున్నాడు. పాపమతని ముఖపద్మము ముకుళితమైయున్నది. ఏమో ఆలోచనలోనతడు నిమగ్నుడయి యున్నాడు. అతడు టేబిలుపైనున్న గంటను నొక్కినాడు. గంట గణగణమోగినంతనే నౌకరు జయరాం ప్రత్యక్షమైనాడు. జయరాం ఏబదివర్షముల ప్రాయముగలవాడు. ముప్పదిసంవత్సరముల నుండి యతడాయింట పరిచారికోద్యోగము సేయుచుండెను. ఆయింట నతడు నౌకరువలెగాక, ఆప్తమిత్రునివలె భావింపబడుచుండెను. క్షితీశు డిట్లనినాడు—

"జయరాం! నాకొఱకెవరైన వచ్చినారా?"

"లేదు బాబూ!"

"తలుపువేసిరమ్ము. నీతో గొన్నివిషయములు చెప్పవలసి యున్నది."

జయరాం తలుపుబంధించివచ్చి, దగ్గఱగా నిలిచినాడు. అతని నుద్దేశించి, క్షితీశుడు గద్గదస్వరమున నిట్లనినాడు-

"జయరాం! చిరకాలమునుండి యీసౌధమున కొలువుచేయు చున్నావు. నాపరిస్థితులిపుడు విషమించినవి. నేను సర్వనాశనమైనాను. ఈయదనున—యీభయంకర నరపిశాచముల బారినుండి—యీఋణ దాతల నిర్బంధపాశములనుండి యేదేశమునకైన పలాయనమొనరించి, ప్రాణము నిలుపుకొనుటకంటె గత్యంతరములేదు. ఇవిగో ఏబది రూపాయలు. ఈవెండిపళ్లెరము—చెంబు—గ్లాసులు తీసుకొని, విక్రయించి, ఆధనముకూడ నీవేతీసికొనుము. ఈసౌధములోని నుకే వస్తువుకావలసినను తీసికొనుము. నీవుగొంపోవకున్నో ఋణదాతలు తప్ప క గొంపోవుదురు. ఈసౌధమును వారెల్లను విక్రయించి, తమబాకీల క్రింద కొంతకొంత తీసికొందురు."

డ్రాయరులోనుండి క్షితీశుడయిదు పదిరూపాయలనోట్లను దీసి యిచ్చినాడు. అవృద్ధుడాసొమ్ము స్వీకరించుటకు సంకోచించి, "బాబూ! ఈరూప్యములు నాకువలదు. తమయొద్దనే యుంచుకొనుడు. నేనుకూడ మీవెంటవత్తు"ననినాడు. "నాసమాచారము నీకు తెలియజేయుచుం దును. ఒక్కడనే పోవలయును. నీవుతప్పక యీనోటును దీసికొనవ లయు"నని పలికి, క్షితీశుడు జయరాం జేబునందా నోట్లనిడినాడు.

"జయరాం! అదృష్టదేవత యెన్నటికైన నన్ననుగ్రహించినచో మనము కలసి కొందుము. నీవింకపోయి శయనించు" మని క్షితీసుడు పలుక; జయరాం విచారబాష్పాకుల నయనుడై, తనస్వామికి నమస్క రించి తనప్రభువు నావహించిన దురదృష్టదేవతను నిందించుచు; క్రింద కుదిగిపోయినాడు.

క్షితీశుడయిదు నిముషముల కాలమిట్లుయోచించి, టేబిలుపై నున్న "ఈవెనింగు న్యూస్" పత్రికను దీసినాడు. ముఖపత్రముపై పెద్ద యక్షరములతో "బారాబజారు బస్సుస్టాండు వద్దజరిగిన హత్య" యని యున్నది.

"ఓహో! అప్పుడేమఱచి పోయినా నీహత్యా సమాచారము నుగురించి వ్రాయబడిన రిపోర్టులు జదివి "విచిత్రమే—దారుణము కూడ—కలకత్తానగర మద్యమున—బస్సునడచుచుండగా హత్యగావించి, యెవ్వరునుచూడకుండ వెడలి పోయిన యాహంతకుని సాహసమే సాహసము. కానియాతడెవరై యుండును? ఈతనిని హత్య చేయుటలో హంతకుని యుద్దేశమేమి?" అనుకొని యావార్తా పత్రికను ప్రక్కగా పారవైచినాడు.

"ఈగొడవల కేమి? ఇప్పుడు నాగతి యేమి కావలయును? ఏమియు తోచుటలేదు స్నేహితులు నన్ను అన్నివిధముల నాశనము చేసినారు దారిద్ర్యపిశాచమునకు బలియై తుదకు దేశాంతరమునకు పోవలసిన గతి పట్టినది. నన్ను నాశనముచేసిన మిత్రులకిపుడు నేను పరిహాస పాత్రుడనైనాను. నా తెలివితక్కువకిపుడు పశ్చాత్తాపపడుచున్నాను. నిజముగా తగినశాస్తియైనది."

క్షితీశుడు లేచి—"నాకిపుడు తగినశిక్షయేమి? భయంకర దారిద్ర్యము—తీఱనినిరాశ—ఇంతకంటె మరణమువేయిరెట్లుమేలు" అని ఆగినాడు.

"మరణము—ఏలనేను మరణించరాదు? బ్రతికియనుభవించవలసిన సౌఖ్యమేమి? అనుభవించవలసిన సౌఖ్యము లీవఱకే యనుభవించినాను. జీవితముపై నాకేమియునాశలేదు. నాకష్టములనుండి విడినడుటకు మృత్యువుకంటె శ్రేష్టతరమైన మార్గములేదు. ఎచ్చటికైన వెడలిపోయినచో ఋణదాతలకుభయపడి, వెడలిపోయినారందురు. నేనట్లు చేయను మృత్యువుకొఱకే ప్రయత్నింతును."

దృఢముగ నిశ్చయించుకొని, క్షితీశుడు బీరువాలోని యొక సీసాను దెచ్చి బల్లపై నుంచినాడు. ఒకగ్లాసులో బ్రాందీపోసి, ఆసీసాలోని మందునందుంచినాడు. ఈవిషపానీయము నాఋణదాతల హృదయ

చలన మాపివేయగల''దని త్రాగుటకు సంసిద్ధుడై, కుర్చీపైగూర్చుండి గ్లాసును పైకెత్తునంతలో నౌకరు జయరాం తలుపుతట్టినాడు.

క్షితీశుడాగ్లాసును బల్లపైనుంచి, తలుపుతెరచినాడు. జయరా మొకకవరు నిచ్చివెడలిపోయినాడు. క్షితీశుడాకవరులోని యుత్తరము నీ జూడ నందిట్లున్నది.

''కైలాసనాథముఖర్జి యం. యే. యల్. యల్. బి.

సాలిసిటరు. కలకత్తా

మిస్టర్ క్షితీశచంద్రరాయ్!

చాలాజరురుగురువిషయమునుగూర్చి మాట్లాడవలయును. రేపు పదిగంటలకు మీకై వేచియుందును. అతిజరురుగా సంభాషించవలసిన విషయము ఇట్లు

కైలాసనాథముఖర్జీ''

ఆయుత్తరమును క్షితీశుడెన్నో పర్యాయములు చదివినాడు వెంటనే యాతడాగ్లాసులోని విషపానీయమును పారబోసి,మరునాటియుదయమున కైలాసనాథముఖర్జీకడకరిగి, అజరురు వ్యవహారమేదో తెలిసికొనుటకు నిశ్చయించినాడు.

హాలాహలమును ద్రాగనెంచిన క్షితీశునకా లేఖ యమృతమైనదిగదా!

---

# ఆనందభవనము

## అయిదవప్రకరణము

## రెండులక్షల రూపాయలు

వకీలు కైలాసనాథముఖర్జీ ఆఫీసుగదిలో కూర్చుండి, ఏవో దస్తావేజులు శ్రద్ధగా పరిశీలించుచున్నాడు. ఆతడు క్షితీశచంద్రుని తండ్రి వ్యవహారములను కూడ సరిచూచెడివాడు, సుమా[illegible]దుసంవత్సరముల ప్రాయముగలవాడు. ఇంతలో నొకరువచ్చి, విజిటింగుకార్డు నిచ్చినాడు, "క్షితీశచంద్రరాయ్" పేరుచూచి, లోనికిరమ్మనుమనినాడు. క్షితీశుడు లోనికివచ్చి కుర్చీపైనాసీనుడై "మిష్టర్! కయిలాసనాథ్! దయయుంచి, నన్నిటకు రావించినకారణము తెలుపకోరెద" ననినాడు వకీలిట్లనినాడు-

"నీయదృష్టము నభినందించుటకే రమ్మని కబురంపినాను, నేను చెప్పబోవునది నీకు కొంతవిచారమును కల్గించినను, విశేషమైన సంతృప్తినిగూడ యీయగలదు——"

"ఏమి! అదృష్టమా? త్వరగా చెప్పుడు——"

"నీసోదరుడు సురేశచంద్రుడు చనిపోయినాడు, ఆతనిమరణశాసనమునుబట్టి, కిడగుపూరులోని ఆనందభవనమును, ఆతడార్జించిన రెండులక్షలరూప్యములవిలువైన ఆస్తియు నీకుచెందును——"

"మహాశయా! నిజముచెప్పుడు, నాసోదరుడు-సురేశుడు మృతినొందెనా?"

"ఇదిగో చూడు" మని, యావకీలు కయిలాసనాధముఖర్జీ "అమృతబజారు" వార్తాపత్రికనిచ్చినాడు. "బారాబజారు బస్సుస్టాండుకడ హత్యగావింపబడినది సురేశచంద్రరాయ్ అను ధనాఢ్యుడని, అతని జేబులోదొరకిన కొన్ని యుత్తరములవలన బోధపడినది, కొన్ని కారణములచే పోలీసువారీ విషయమునింతవఱకు గూఢముగ నుంచవల సివచ్చినది," అని యందున్నది.

"ఆహత్య గావించపబడినది నాసోదరుడు సురేశుడేయని యెట్లు స్థిరపరచగలము?"

"క్షితీశా! అవిమన్నియు ననవసరము. రమ్ము ఆతనిఫొటో యున్నది, నీవుగుర్తింపుము, రేపే పంచాయతీజరుగును, మనము హాజరుకావలసియున్నది"

"మహాశయా! సురేశునిచూచి అయిదాఱువత్సరములైనది, ఆతనినిపుడు గుర్తింపగలనా?"

"వెఱ్ఱివాడా! ఆరుకాదు, పండ్రెండుసంవత్సరములైనను, సోదరుని గుర్తించవచ్చును, నీతండ్రివలెనే, నీసోదరుడుకూడ తనవ్యవహారములజూచు బాధ్యత సంపూర్ణముగ నాపైనుంచెను, ఆత డిటీవలనే దేశాంతరములనుండి, మహదైశ్వర్యమార్జించి వచ్చినాడు, నిన్న నన్ను కలిసికొందునని యుత్తరముకూడ వ్రాసినాడు కాని హత్యజరిగి—"

"ఆర్యా! హత్యారహస్యము మీకేమైన దెలియునా?"

క్షితీశా! నన్ను విశేషముగ నేమియు నడుగవలదు. అడిగినను చెప్పుటకు నాకిష్టములేదు. నీయదృష్టమువలన నాతడువివాహముచేసికొనలేదు. ఆతని మరణశాసనమునుసరించి, నీవే ఆతనియాస్తికి— ఆనందభవనమునకు— 'సీల్డా' జమీందారుకి కర్తవు. రమ్ము మార్చు

యరీకి (*Mortuary*) పోయి, అతని మృతకళేబరమును గుర్తించి వత్తము. నేనుకూడ తోడ్పడుదును——"

క్షితీశచంద్రుడును, వకీలు కైలాసనాధుడును శవపరీక్షకై పంప బడిన సురేశుని మృతకళేబరమున్న చోటునకుబోయి, యొకగంటకు తిరిగివచ్చి మరలకూర్చుండినారు——వకీలిట్లనినాడు——

"క్షితీశా! నీకింక నేమియు సందేహములేదుగదా?"

"లేదు. ఆచెవివంకర నాకు బాగుగా జ్ఞాపకమున్నది."

"పంచాయితీ పూర్తియైనంతనే, జమీందారీ, ఆనందభవనము ఆయాస్తి నీస్వాధీనము కాగలవు. ఋణముల తీర్చివైచి, హాయిగా కాలము గడుపుము."

"ఇది భవానీమాత లీలావిలాసము. మీలేఖ చేరుటకుపూర్వ ము నేను హతాశుడనై యుంటిని."

"మీతండ్రివలెనే——మీఅన్నవలెనే నీవుకూడ నాయందు దాద రాభిమానములు కలిగి మెలగుదువని విశ్వసించుచున్నాను. నేను రేపటి యుదయమున కలిసికొందును."

"సరే! యని క్షితీశుడు వెడలిపోయినాడు.

---

# ఆనందభవనము

## ఆఱవ ప్రకరణము.

## నళిని

"అదిగో! చూడు. ఆమె యెంత యందముగా—ముద్దుగా నున్నదో—స్త్రీలలో నంతసౌందర్యవతిని నేనెచ్చటను జూచియుండ లేదు."

"కాని—ఆమెవంటిస్త్రీలు లేకుండుట సంఘమునకెంత మంచి దనుకొన్నావు? అబ్బా! అట్టియువతులు నిజముగా సంఘమునకు వేరు పురుగులవంటివారు"

"ఏమి? ఆమెను నీవెరుగుదువా?" యని క్షితీశుడడిగినాడు.

"ఆమె పరిచయమొకప్పుడు విశేషముగాగల దురదృష్టవంతు డనే."

"ఎన్నాళ్ళనుండి, ఆమెకు నీకు పరిచయము?"

"సుమారొక పక్షమునుండి"

ఈవిధముగా కాస్మాపాలిటన్ క్లబ్బులో నొకగదిలో కిటికీదగ్గఱగా కూర్చుండి, సిగరెట్లు కాల్చుకొనుచు యిరువురుయువకులు మాట్లాడుకొనుచున్నారు. ఉదయమున నపు డెనిమిది గంటలై యుండును. క్లబ్బు హుగ్లీనదీతీరముననున్నది. ఉదయసాయంకాలములందెందరో ఆపార్కునకువచ్చి, కాలక్షేపము చేయుచుందురు.

ఆస్తియంతయు తనవశముకాగా, క్షితీశచంద్రుడు ఋణము లన్నియు దీర్చివైచినాడు. చెక్కుధనమైదువేలు చెల్లించినాడు. తాప

శ్రయము లేమియులేక, సౌఖ్యముగ—ఆనందమయజీవనము చేయ నిశ్చయించినాడు. నౌకరు జయరాం మరలకొలువున్నాడు. ఆస్తినంత యు స్వాధీనపరచుకొని, క్షితీశుడు రెండువారములు కిడరుపూరు ఆనందభవనమునుండి, యంతయు భాగుచేయించి వచ్చినాడు. చిత్రకారుడు మహేంద్రనాథునకుగూడ నేమియుపనిలేక, కొంచెముతీరికగా నున్నందున తనతో నాలుగైదుదినములు గడుపుమని, క్షితీశుడు కోరినాడు ఇరువురును క్లబ్బులో కూర్చుండి, సంభాషించుకొనుచున్నారు.

క్షితీశుని దృష్టినాకర్షించిన యువతి విలువైన సిల్కుచీరధరించినది. బి. ఏ., చదువుచు, ఏకారణముచేతనో మానివయిచిన్నది. ఆమె చక్కగా నలంకరించుకొనినది. ఆమె తఱచుగా క్లబ్బులోనికి, డ్యాన్సింగుహాలులోనికి వచ్చుచుండును, చాల భాగ్యశాలినియని పాఠక. సంఘములో నెరమరికలేక తిరుగుచు నామె వేసంగికొకసారి డార్జిలింగు మరొకప్పుడు సిమ్లా యింకొకప్పుడు, ఉదకమండలము—యీవిధముగా వెళ్లుచు హాయిగా కాలముగడపుచుండెను.

“మహేంద్రా! రమ్ము ఒకసారి పార్కులోనికి షికారువెళ్లుదము”

క్షితీశుడును మహేంద్రుడును పార్కులోనికివెళ్ళినారు. ఒక చెట్టునీడను నిర్మింపబడిన ఱాతితిన్నెపైగూర్చుండి, నళిని యేదోకథల మాసపత్రిక చదువుచున్నది. ఆమెయిరువురనుజూచి, మందహాసమొనరించినది. క్షితీశుడును మహేంద్రుడును ఆమెప్రక్కనే కూర్చుండినారు. ఆసౌం[illegible]స్వరూపిణి నళినిని, క్షితీశచంద్రుడు రెప్పవాల్పక చూచుచుం[illegible] మహేంద్రుడు గమనించినాడు క్షితీశుడు “నళిని వంటి సుందరి [illegible]మునకు వేరుపురుగు వంటి”దని హెచ్చరించిన మహేంద్రుని వా[illegible]ములజ్ఞప్తికిదెచ్చుకొని, “ఈఅమాయికురాలి హృదయమున విష[illegible]ండునా? ఈమెమోము సౌజన్యము ప్రకటించి, హృదయ

ము దారుణవిషజ్వాలాన్వితమై యుండుననని, నేను నమ్మజాల నను కొని నాడు.

నళిని క్షితీశుని చూచి "చిత్రకారుడు మహేంద్రుడు మీకు పరిచితుడేనా?" అనినది.

'మేము చాలకాలమునుండి పరిచితులమే కాదు స్నేహితులము'

"నళినీ! నీవిట నుంచున కోనలేదు" అని మహేంద్రుడు పలికె నాడు.

"ఓహో! అటులనా" యని నళినియాతనిపై తీక్షణములగు దృక్కులబఱపినది.

"అదుగో నాస్నేహితుడు. క్షితీశా! ఇప్పుడే అతనితో సంభాషించివచ్చెద" నని, మహేంద్రనాథుడు వెడలినాడు. అతడు వెడలి నంతనే నళిని "అయితే క్షితీశచంద్రా! నీవును మహేంద్రుడును మిత్రులా?" యని, ప్రశ్నించినది.

"అవును. అతడుచాలమంచివాడు. సహృదయుడు"

"కాని నాకు తెలిసినంత సవిస్తరముగా అతని వృత్తాంతము నీకు దెలియదు."

"నళినీ! అతనితోడి మైత్రికి నీకభ్యంతరమేమి?"

"క్షితీశా! నన్ను ప్రేమించుచున్నానని నిన్న నాతో చెప్పలేదా?"

"అవును. మనసార నిన్ను ప్రేమించుచున్నాను కనుకనే అట్లు చెప్పినాను."

"సరే. అట్లయిన నామాటవినుము నీతో నేను జెప్పినట్లుగా నాకు జాలమంది విరోధులు కలరు అట్టివారిలో నీమహేంద్రనాథుడు కూడచేరును. మనము పరస్పర ప్రణయపాశబద్ధులమని తెలిసినంతనే అతడు నాపైనిగల నదభిప్రాయమును జెడగొట్టుటకు యథాశక్తిని ప్రయత్నించును."

"నళినీ! ఆతనిస్వభావము నాకు పూర్తిగా తెలియును. నిన్ను గురించి, అతడు హీనమైన చెడ్డగా చెప్పును."

"అతనిని విశ్వసింపవలదు ఒక్క విషయమై వాగ్దానము చేయుము"

."ఏవిషయమైనను వాగ్దానము చేయుదును. చెప్పుము."

"క్షితీశా! నాకువ్యతిరేకముగ మంత్రీంద్రుడేమి చెప్పినను విశ్వసింపనని వాగ్దానము చేయుము"

ఆమె ప్రేమరసప్రపూర్ణములగు దృక్కుల నతనిపై సారించినది.

"నళినీ! నామాటపై విశ్వాసముంచుము. నిన్ను గురించి, యెవరేమి చెప్పినను నమ్మను."

"క్షితీశా! నేను విద్యావతినై, అవివాహితనై యుండుటచే ననేకులకు నేనయిష్టురాలనైనాను. నన్ను గూర్చి, కొనవంతులు వ్యాపింపజేయుటయే కొందరికి వృత్తిగానున్నది."

"నళినీ! నిన్ను మనసార ప్రేమింతును. ఇంక భయమేల?"

క్షితీశు డిట్లుపలికి, ఎంతో ముద్దుగొలుపు నామె కోమలకరపల్లవమును ముద్దిడుకొనినాడు. నళిని యవాచ్యానంద పరవశయైనది. "నళినీ! నిన్ను మనసార ప్రేమింతు" నన్న క్షితీశునింపలుకులామె హృదయకుహరమున ప్రతిధ్వనింపసాగినవి. నదీతరంగముల మంజులనిస్వనమా ప్రేమపాశబద్ధుల కర్ణములందు వినబడుచున్నది. పార్కులోని జనము ఒక్కొక్కరే వెడిలిపోయినారు. నళినీ క్షితీశు లక్కడ కూర్చుండిపోయినారు.

# ఆనందభవనము

## ఏడవ ప్రకరణము

## ప్రమాణము.

ఆనురునాటి సాయంకాలము ఆల్ఫ్రెడ్ థియేటరులో గొప్ప డ్యాన్సింగు జరుగునని. ప్రకటింపబడినది. చైనాదేశమునుండి ప్రసిద్ధ నర్తకి వచ్చినందున, హాలు అయిదుగంటలుకాకుండగనే ప్రేక్షకజనముతో క్రిక్కిరిసిపోయినది. క్షితీశచంద్రుడు కొందరుమిత్రుల న్మేజరుగురుగా కలిసికొని, మాట్లాడుటకై, ఆలీపూరు వెళ్ళినాడు. ఉన్న పనిముగించుకొని, చిత్రకారుడు మహేంద్రనాథుడు ఆనాట్యము చూచుటకై ఆల్ఫ్రెడ్ థియేటరుకు బోయినాడు.

మహేంద్రుడు హాలులోప్రవేశించగనే, అతనిదృష్టి నాకర్షించి నది నళిని. ఆమెగేటుదగ్గరగా కూర్చుండి, ద్వారము వైపు పదింబదిగ నెవరిరాకకో వేచియున్నట్లు చూడసాగినది. ఆమెప్రక్క నొకకుర్చీ రిజర్వుచేయబడియున్నది. అతడామెను సమీపించి, ''నళిని! గుడ్ యీవెనింగ్'' అని యామెప్రక్కకుర్చీలో గూర్చుండినాడు. నళిని యలంకరణ మత్యంతానంద సంధాయకముగ—నతిమనోహరముగ నున్నది.

ఆమె ,,మహేంద్రా! నీమిత్రుడేడీ?'' అన్నది.

,,ఏదోపనిమీద నత డాలీపూరు వెళ్లినాడు''

,,అతడెప్పుడు తిరిగివచ్చును''

"నాతో చెప్పలేము. నీసౌందర్యమును గాంచి, విమోహితుడై యున్నడిన క్షితీశుడొట్టేనేపు నిన్నువిడిచియుండజాలడు. ఆతనిని ముగ్ధుని చేయజాలిన నీచాకచక్యము నిక్కముగా ప్రశంసాపాత్రమైనది."

నళిని మహేంద్రునినంక రూక్షవీక్షణములబఱపి "ఏమి మహేంద్రా! నన్నుగురించి, క్షితీశునితో వ్యతిరేకముగ చెప్పియుందువా?" అని కర్కశస్వరమున నడిగినది.

"చెప్పియున్నను, మానినను, ఏలనింతలో నివ్విధమున నుద్రేకముతో సంభాషింతువు నీట్లు రిజర్వుచేయబడినదేగదా. ఆవలకొకసారి రమ్ము మాట్లాడుదము. మనసంభాషణ నీరు విననేల?" నని ప్రశ్నించినాడు.

ఆమె యాతనిననుసరించెను. ఇరువురును థియేటరులో నొక మూలనున్న వెయిటింగురూములోనికి వెళ్ళి, కుర్చీలపై నాసీనులైనారు.

"నళినీ! ఇప్పుడు నీమనస్సులోనున్నది తెలుపు"మని చిలిపికాడుడు మహేంద్రు డడిగినాడు.

"మహేంద్రా! వినుము మనము తెలివితేటలలో—సాహసములో నొకరికొకరము తీసిపోవువారము కాము. నాజీవితాకాశములో కొన్నినీలిమేఘములు లేకపోలేదు. నాచర్యలను క్షితీశునకెరిగించినవో నేను నాసర్వోన్నతత్వమును బుజువుచేసికొనుటలో శ్రమపడనక్కర లేదు. సరిగదా, నాకు తెలిసిన నీవృత్తాంతము నిన్నుగాథములో ద్రోసివేయునని మఱచితివికాబోలు."

"అట్లయిన నన్ను బెదరింతువా? "నారహస్యముల క్షితీశునకు తెలుపుపక్షమున నీకుతప్పక యపకారము సేయుదును." "ఇదివఱకు నీప్రేమ విషవాహిని" యనియతనికి తెలియదు, అతడును నేనును చిరకాలమునుండి యాంతరంగికమిత్రులము. నీమాయా జాలములో నతడుపడిపోకుండ చూచుట నావిధ్యుక్త ధర్మము.

మహేంద్రా! అతనినిరక్షింప బద్ధకంకణుడవయ్యెదవా? నీరహస్యము తెలిసినపిమ్మటకూడ నతడు నీస్నేహము నంగీకరించుననియే భ్రమించుచున్నావా?

“నాకుభయములేదు. నీగౌరవప్రతిష్ఠల కాపాడుకొనుటకై నీనోటినుండి నారహస్యము వెలువడదను ధైర్యము నాకు కలదు.”

“మహేంద్రా! క్షితీశుడు నన్ను గాఢముగ ప్రేమించినాడు.”

“ప్రేమించినాడా? అతని ప్రేమప్రవాహము పూర్తిగ ప్రవహించకుండ నరికట్టెదను లే.”

“ఎట్లు?”

“ఆయుపాయమునాకు తెలియును. రంగూనులో పగోడావీధిలో హరికృష్ణభవనరహస్య—

„ఆగి వినుము మనము యిరువురము ప్రవర్తనలో కళంకములు కలవారమే. మోసగించుటలో నసత్యమాడుటలో నిరువురము నగ్రగణ్యులమే. నారహస్యమెక్కింత యాతని చెవియందూదితివేని, యెంతకయినను వెనుదీయక నీయంతము చూచెదను. ప్రపంచ మంతకు నీరహస్యము వెల్లడింతును. క్షితీశుడు నాప్రియుడు. నేనాతనిని వివాహము చేసుకొందును.„

„నళినీ! ఆతనికి నీయుదంతము తెలుపుచో”

„అనుభవింతువు. నేనుమాత్రమతనిదృష్టిలో పూర్వపునళినినేయయియుందును. మహేంద్రా! ఒకరిగౌరవము కాపాడుకొనుటకొకరము మనకోళ్లు కట్టివేయుట శ్రేయస్కరము. నారహస్యమాతనికి చెప్పుటవలననీకులాభముండదు. సరిగదా నీసత్వరవినాశమునకు హేతుభూతమగును. కనుక మనమొక యొడ బడిక చేసుకొందము. రహస్యముల నెవ్వరము తెలుపరాదు”

"నాగేంద్రుని వినాశమునకు సమ్మతించి యీరహస్యముల నన్వేషించుచుంటివా?"

"నాస్నేహితునికి నేనేమియు నపకృతిసల్పను."

"నళినీ! అతనికేయపాయము జరుగదుగదా?"

"నాకు బోధపడుటలేదు సరిగాచెప్పుము."

"హా. ఏమంటె మనుజులప్పుడప్పుడు ఆకస్మికముగా స్మృతినొందుచుందురు. ఏమో. అతనికి దారుణమైనవిపత్తు ఘటిల్లునను భీతినాచిత్తమున నుత్పన్నమైనది. అతనితో నీసంగతి సవిస్తరముగా చెప్పెదను. తదనంతరమతడే కర్తవ్యము నిర్ధరింపగలడు."

"చెప్పెదనని బెదరింతువా మహేంద్రా! అట్లయిననీబ్రతుకును గూర్చియోచించుకొనుము. ఒక్కత్రుటిలో నధఃపతితుడవైపోవుదువు నారహస్యము కాపాడుదునని వాగ్దానము చేయుము. లేదా తెల్లవారు సరికి నిన్నుపోలీసుల వశమొనరింతును కారాగృహజీవనము నీకానందము కలిగించునేమో—" నళినిమోము క్రోధముచే నెఱ్ఱబారినది.

"అతనికపకార—"

"అనవసరము రహస్యసంరక్షణమో—కఠిన కారాగారావాసమో—రెండే నీకుతెరువులు" అని నళిని కఠినముగపలికి, ఆతని వంకచూచినది. ఏలకోనళినికి క్షితీశునిపై నకారణ వ్యామోహము దయించినది. మహేంద్రుడు తనవృత్తాంతము తెలుపుచో, నతడు వెంటనే తన్ను తిరస్కరించునని యామెయెరుంగును. అంతవఱకు నామె కుపథముల గుఱ్ఱించిలినమాట వాస్తవమే కాని' క్షితీశునియెడ నామెకు జనించిన మోహమగ్గల మగుటచే—నతనిని పరిణయమై, సుఖముగ జీవించుట కాంక్షించినది. తనప్రణయమును—తనమనోరథము తలంచుచో మహేంద్రుడు భగ్నమొనరింప గలడని యామెకు తెలియును.

కనుక నేయాతని నోరునెట్లయిన కట్టుట కామె సంకల్పించు కొనినది. నళిని "ఏమిమహేంద్రా? నీవేమినిర్ధరింతువ?" వని యడిగినది.

"ఒక పద్ధతిమీాద నీరహస్యమును కాపాడుట అంగీక రింతునా?"

"ఏమది?"

"క్షితీశున కేవిధమైన యపాయము కలుగకుండ జేయుదునని బాస చేసినచో—"

"మహేంద్రా! క్షితీశున కేయపకృతియు జరుగదు. నేనాతనిని త్రికరణశుద్ధిగా ప్రేమించుచున్నానను మాటమరచితివా?"

"సరే. ఆతనితో నావృత్తాంతమెన్నడును చెప్పనని, యాతడు ప్రమాణముచేసినాడు.

"ఆమాటపై నిలిచియుందుము. మనమిరువురమును స్నేహపాశ బద్ధులమై, యొకరి మర్మములు నొకరము కాపాడుకొనినచో—నిర్వి ఘ్నము నధఃపతితులమగుదుము. నీప్రమాణమునకు భిన్నముగ ప్రవర్తిం చితివా—విశేషముగా పరితపింపగలవు సుమా."

# ఆనందభవనము

## ఏడవప్రకరణము

## గదిలోని యుత్తరములు.

కిడరుపూరులోని 'ఆనందభవనము' మనోజ్ఞమైనయుపవనమధ్యమున నున్నది. ఆయుద్యానవనమున నెన్నోరకముల పుష్పజాతులు కలవు, ఆభవనమెంతో రమణీయమైనది, కుడ్యములపై చిత్రకారులు రచించిన చిత్తరువులు చూపరదృష్టినాకర్షింపగలవు, కిడరుపూరులో 'నానందభవనము' నిజముగా సౌందర్యనిలయమని యెల్లరుపలుకుచుందురు. భవనములో కొంతభాగము మరమ్మతుచేయించుటకును, తన యాస్తిని గూర్చిన వ్యవహారముల రైతులతోను తదితరమిత్రులతోను మాట్లాడుటకును, క్షితీశచంద్రుడు వారమురోజులనుండి కిడరుపూరులోనే మకాముచేసినాడు.

క్షితీశుడు కిడరుపూరులోనున్నను, అతనిచిత్తముమాత్రము సౌందర్యమయి నళిని వంకనే పరుగెత్తుచున్నది. ఆమెను చూచుటకై యతని హృదయ మారాటపడసాగినది. మరునాటిమధ్యాహ్నము తన ప్రేయసి నళిని దివ్యసుందర వదనాలోకనార్థము కలకత్తాకు పోవలెనని యాతడు నిశ్చయించుకొనినాడు.

కాలక్షేపమునిమిత్తమై, యతడు గదిలోకూర్చుండి సిగరెట్ కాల్చుచు బీరువాలోనున్న యుత్తరములకట్టలవిప్పి, ముఖ్యములైన లేఖలేమైన యుండునేమోయని చదువసాగినాడు. ముఖ్యవిషయములే

మియులేనియ. గ్రమాలకు దనయన్న తగులబెట్టక యేలబీరువాలో నలల్చి కారణము ఉంచినాడాయని సంశయించినాడు. ఇంకనీగదిలో చూడవల సినదేమికలదా?' యనుభావమునొకవిహ్వారయాంబరమున విద్యుల్లతవలె మెరసినది. ఆతనిదృష్టినాకస్మికముగా కుడ్యముపైనున్న యొకచిత్రము వాకర్షించినది. క్షితీశుడు వెంటనేలేచి, యాప్రతిమ నీవలకు దీసిచూచి నాడు. ఆశ్చర్యము! ఆఫోటో నళినిది.

నళిని చిత్తరువు తనయన్న సురేశుని వశమున నెందులకున్నదా యను సంశయమతని చిత్తమున నుదయించినది. నళిని సురేశుని ప్రేమిం చినదా? ఆతడు వెంటనే బీరువాను సమీపించి, యెర్రని టేపుతో కట్టబడిన యుత్తరములకవరును తీసినాడు. ఆకవరులో మూడుత్తరము లున్నవి, క్షితీశుడొకలేఖనుగీసి, చూచినాడు. దస్తూరి నళినిదే. క్షితీ శుని హృదయమున నేదో చెప్పరాని బాధబయలుదేరినది. ఆయుత్తర ములో రెండేవాక్యములున్నవి.

"డియర్ సురేశబాబు! రాత్రి ఏడుగంటలకు డాల్హౌసీస్క్వేరు లోని 'కైలాస్ నిగార్ రెస్టారెంటు'లో కలిసికొన కోరెదను. నళిని"

క్షితీశుని వదనమండలమును విషాదమేఘములాక్రమించుకొని నవి. రెండవయుత్తరమతని చిత్తమును మరింత కలవరపరచినది. ఆ యుత్తరము రంగూనునుండి వ్రాయబడినది. అందిట్లున్నది—

'రేపు మధ్యాహ్నము రెండుగంటలలోపుగా నన్నునీవు కలిసి కొననియెడల, నీవునాతో సరియైనపద్ధతిలో రాజీచేసికొనుట కంగీకరిం చుట కిష్టములేదని భావింతును. నీతోవాదోపవాదముల నొనర్చుటకు నాకునుంతయైన వ్యవధిలేదు, రేపురాత్రియైనను, నేనురంగూనువిడిచి పోవలయును. అప్పుడైనను, యీవృత్తాంతమెల్లరకును దెలియకమా నదు నీవురేపురానిచో— విరోధివని నిశ్చయించుకొందును నేను దురదృష్టవతినైన— నేనొక్కర్తెనే యనుభవింతునని భ్రమింపకుము.

ఈలేఖయందిన వెంటనే—నేను వెడలిపోవులోపున నన్ను గలిసికొని విషయములామూలాగ్రముగ చర్చించుట నీకు శ్రేయస్కరము. న’’

నళినీ సురేశులమధ్య నేదోనిగూఢ రహస్యముండితీరవలయును. అదియేదో తెలిసికొనుటెట్లు? వీరిద్దరునేదో యాపదలో చిక్కుకొని యుందురని యీలేఖలోని విషయములవలన దెల్లమగుచున్నది.’’

క్షితీశు డివ్విధమున తలంచుచుండగా చిత్రకారుడు మహేంద్రనాథుడామెను గూర్చి క్లబ్బులో హెచ్చరించిన వాక్యములు జ్ఞప్తికి వచ్చినవి. ఆతని మెదడు పనిచేయమానినది మూడవలేఖ నతడు విప్పి చదువసాగినాడు. ఆయుత్తరముచుట్టును కాల్చివేయబడియున్నది. కాని ముక్కలలో నిట్లున్నది.

“మన అగ్రిమెంటు.[redacted]. చనిపోయి............నేను .[redacted].కలకత్తాలో కలిసి కొందును ........నాడు 13 వ తేదీ ......సొమ్ము విషయమై...రం.........పగోడావీధి ......హరి కృష్ణభవన.........నిరూపకునకు సాధ్యముకాదు’’.......... ..

ఆలేఖ నతడెన్నో సార్లుచదివినాడు. కాని అకొలదిమాటలవలన నతనికేమియు బోధపడలేదు. ఏదోసొమ్మునిచ్చు విషయమై యెవరో వాగ్దానము చేసియుందురని ,చనిపోవు విషయము మెవరిమృతినిగూర్చియో యైయుండునని, యూహించినాడు. అలేఖలను, నళినిఫోటోను తనతోటుచేబునయుంచుకొని మిగిలిన వానినన్నిటిని భస్మీభూతమొనరింప సేవకునకాజ్ఞాపించినాడు నళినియు, తనసోదరుడు సురేశుడును సుపరిచితులే యని క్షితీశుడా లేఖలవలన గ్రహించినాడు. నళిని సురేశుడనిన భయపడుచుండెననికూడ యీయుత్తరములలోని విషయములు సూచించుచుండెను. ఎట్లయినను, నళినియుదంతము సాంతముగ నెరుంగవలెనని యాతడు సంకల్పించుకొనినాడు.

# ఆనందభవనము

## తొమ్మిదవ ప్రకరణము.

## రహస్యాలోచనము.

ధూళిధూసరితములైన గోడలతో నున్న ఆగదిలో నలిగిపోయిన తివాచీ, నాలుగుకుర్చీలును ఉన్నవి. ఆగదిలో నిరువురు మాట్లాడుచున్నారు వారి దుస్తులుకూడ—ఆగదిగోడలవలెనే—క్రిందపరచబడినతివాచీవలెనే చినిగి మాసిపోయియున్నవి కలకత్తాలో చౌరంఘీలో మదన్‌థియేటరు ప్రక్కనున్న ద్వారకనాథ్ లేన్‌లో కొంతదూరముపోయి, యచటినుండి యెడమవైపునకు మరలినచో నీ "జమునాం బిల్డింగు" కన్పించును. ఆసౌధము నిజముగా నిర్భాగ్యులకాటిదై యుండును. ఆమేడపై యంతస్తులోని గదిలో మనమిత్రులు సంభాషించుచున్నారు. ఆసందులో నివసించునది 'సెకండుహ్యాండుసరుకు' అనిచెప్పవచ్చును. ఆచిన్నసందులో త్రాగుబోతుల దాహముతీర్చువైనుషాపులు రెండుకలవు. ఆయిరువురును ఒకరికొకరెదురుగా కూర్చుండి సిగరెట్లుకాల్చుకొనుచు, ఎవరిరాకకో వేచియున్నారు.

అందులో నొకడిట్లనినాడు—

"విలాసబాబూ! మనమిచటకూర్చుండి కాలము వ్యర్థపుచ్చరాదు. త్వరితముగా కార్యసాఫల్యమునకై యత్నించవలెను."

విలాసబాబు "శశిపాదబెనర్జీ! మనముకొంతకాలమైన నిచటనే యుండుట శ్రేయస్కరమని నాతలంపు" అనినాడు.

విలాసబాబు సుందరుడు. పొడవరి. అతడు ,,మనమిచట కూర్చుండియున్న వో మనకున్న యవకాశము కొంచెము జారిపోవునుగదా' యనినాడు.

,,రెండునెలలపాటు మనముతటస్థముగనుండుటయే శ్రేయస్కరము. పరిస్థితులు మనకనుకూలముగ నుండుటకు కొంతకాలముపట్టును ఈలోపుగా తొందరపడుటవలన ప్రమాదము సంభవింపగలదు.''

''అవునుకాని విలాసబాబూ! ఆకార్యభారమంతయు నాకు నదలుము. మనమేం సఫలీకృతమనోరథులము కావలెను? కొంచెము చాకచక్యమున్న చాలును. మనపనిముగిసినపిదప, నీదేశమునుండి వెడలి పోవుదము.''

'' మనమిచ్చటినుండి, యేదేశాంతరమునకో రేపేబయలుదేరినను, నాకుపిచారము కలుగదు''

,,విలాసబాబూ! అదేమి? చిత్రముగామాట్లాడుచున్నావు? కార్యము సఫలోన్ముఖమునకు వచ్చినసమయమున—నిందుండి విరమించుట తగునా?''

శశిపాదబెనర్జి ,,అదిగో? అన్నమైమునకు సరిగా నళిని వచ్చినదనినాడు.

నళినిలోనికివచ్చి, ఒకకుర్చీపైకూర్చుండినది. ,,ఏమిమి శేమము?'' లని, యువకుడైనవిలాసబాబు నుద్దేశించి ప్రశ్నించినది శశిపాదబెనర్జి ,,నళినీ! చనిపోవుచున్నాము. చేతిలో నెర్రని యేగాణియైనలేదు.'' అనినాడు—నళిని యిట్లనినది.

,,శశిపాదా! నాకసలేదోయున్నదను కొనుచున్నావేమో. నేను కూడచాలయిబ్బంది పడుచున్నాను.ఎట్లయిననాకిపుడు వేయిరూప్యములవసరము. లేనిచో కార్యముసఫలము కానేరదు. రోజుకథమమైదార

రూపాయలు ఖర్చుపెట్టనిదే—ప్రపంచము నేఁ భాగ్యశాలిని ననివిశ్వ
సింపదు" విలాసబాబిట్లనినాడు—

„నళినీ! అట్లయిన మాగతియేమి?"

"విలాసబాబూ! గతఅయిదు వత్సరములనుండి యెట్లుగడపు
కొనుచున్నారో యిట్లే మఱికొంతకాలము గడపుకొనుడు. ఎట్లయిన
మీరు వేయిరూపాయలును తెచ్చియిచ్చినచో కార్యము సంపూర్ణ
ముగా నాశమైపోవును"

"నళినీ! డబ్బులేక మాడిపోవుచున్న యీరోజులలో వేయి
రూపాయల నేకరించుటెట్లని," శశిపాదబెనర్జియడిగినాడు—

"ఎట్లు సంపాదింతువో నాకు తెలియదు. ధనము రేపునా
యంకాలమునకు నాకందవలెను."

"అయిదువందలు చాలదా?"

"చాలదు. అయితే సత్యానందస్వామి కనబడుచున్నాడా?"

"నళినీ! ఆతనిమాటయే నాకిపుడుస్ఫురించినది. మఠములో నత
నిని కలిసికొందునా?" యని శశిపాదుడడుగనామె 'వల' దనినది.

"అట్లయిన రేపుకలిసికొనుమని, యొక కార్డు వ్రాయుదును.
నళినీ! మనస్సు విస్కీపై పోవుచున్నది నీకడ నేమియులేదా?"

నళిని పర్సులోనిచిల్లర బల్లపై దిమ్మరించినది. నాలుగురూపా
యల పండ్రెండణాలున్నవి. శశిపాదుడా చిల్లరకిక్కుఱుమనకుండ జేబు
నందిడుకొని, 'క్రిందకు రండు. ముఖ్వరము నారగింత మనినాడు. ఆత
డేమరల "విలాసబాబును మాయముచేసినచో కొంతధనము సుళువు
గా సంపాదింపగల" మనినాడు.

నళిని, "జాగరూకతగలిగి మెలగనిచో విలాసబాబు చాలగొప్ప చిక్కులో నిఱుకుకొనునుసుమా" అని, యాతని బుగ్గపైనవ్వుచు నొకచిన్న దెబ్బకొట్టినది

"తెలివితక్కువగ ప్రవర్తించుటకుమేమంత బుద్ధిహీనులమా?" యని విలాసబాబానందాంబుధిమగ్నుడై, నళినిని లేవదీసినాడు. మువ్వురును హాలులోనికిపోయి, నౌకరుచే విస్కీబుడ్డి తెప్పించుకొని, త్రాగి, వెడలిపోయినారు.

---

# ఆనందభవనము

## పదియవప్రకరణము

## ప్రేమప్రమాణము

ఒకనెల గడచినది—

మిషనురోడ్డులోని 12వ నెంబరు సౌధమున నళిని తనగదిలో సోఫాపై కూర్చుండి, యింగ్లీషునవలను చదువుచున్నది. నిజముగా నామె చేతిలోపుస్తకమున్నను, నామెచిత్త మాలోచనాయత్తమై యున్నది, ఆమె యానాడత్యంత మనోహరముగ నలంకరించుకొనినది. ఆమె ఒకదీర్ఘనిశ్వాసమువిడిచి, "అతడు వచ్చునా?" అనినది. ఇంతలో పరిచారికవచ్చి "అమ్మా! క్షితీశచంద్రరాయ్ వచ్చినా" రనినది.

"లోనికి రమ్మనుము"

క్షితీశుడు లోనికివచ్చి "నళినీ! అనుకొనినంతత్వరగా రాక, ఆలసించినందులకు మన్నింపగోరెదను. కారులో కొంతదూరము పోయివత్తమా?" అనినాడు.

"నన్ను క్షమించవలెను. నాశరీరమస్వస్థముగ నున్నది"

"నళినీ! బజారులోనికిపోయి, యాస్పిరిన్ బిళ్ళకొందము. లేదేని మందుతీసికొనవచ్చును"

"వలదు—కాని మహేంద్రుడు నిన్నుతఱచుగా కలిసికొనుచున్నాడా?"

"ఆహా! మాయిరువురి మైత్రి ప్రగాఢమైనదిగదా!"

"ఆతడు నీప్రాణస్నేహితుడు. అదే చాల విచారకరమైన విషయము. అతడు రంగూనులో విద్యార్థిగానున్నపుడు నీకు స్నేహితుడు కాడనుకొందును"

"నళినీ! నేనతనినపుడెరుగను. అతడుచేసిన యపరాధమేమి?"

"అపరాధమా? క్షితీశా! అతనియపరాధమును గూర్చి నీకెవరు చెప్పినా?" రని తొట్రుపడుచు నడిగినది.

ఆమె యాశ్చర్యావేశములగాంచి, క్షితీశుడు దిగ్భ్రాంతుడయినాడు. "నీవు చెప్పినదానికంటె, మహేంద్రునిగూర్చి నాకేమి తెలియదు" అనిన క్షితీశునకు రంగూనుమాటజ్ఞప్తికిరాగానే, తనయున్న సురేశుని గదిలోనియుత్తరములు—ఆమెఫోటో స్ఫురణకువచ్చినవి. మహేంద్రుని ప్రశంసతెచ్చిన నళిని నేత్రములవంక తీక్షణముగ జూచుచు క్షితీశుడిట్లు ప్రశ్నించినాడు—

"నళిని! నీవునాసోదరు నెఱుగుదువా?"

"నాసోదరుడు సురేశచంద్రుడీ మధ్యనే హత్యగావింపబడిన విషయము నీకుతెలిసియుండునని యూహింతును."

"ఏమీ! సురేశచంద్రుడు—మీయన్న హత్యగావింపబడినాడా? అతడు జ్వరపీడితుడై మృతినొందినాడని వింటిని"

"అయితే నీవాతని నెరుగుదువా?"

"ఎరుగను—ఎప్పుడు నితనిని కలిసికొనలేదు—"

"విపరీతమే—ఆతనికి నీకును పరిచయములేదనుట నాకాశ్చర్యముకలిగించుచున్నది"

"ఆశ్చర్యమా? ఆతడు నేను పరిచితులమను భావము నీహృదయమున నెట్లుజనించినది."

"నళినీ! కారణమున్నది. ప్రబలమైనది కాదనుకొనుము—కాని నీకాయాత్రమేల?"

"క్షితీశా! ఆత్రము కాదు—స్త్రీజన సహజమైన కుతూహలము."

"నాకును అట్టికౌతుకమే. అతనినెచటనైనకలిసికొంటివా?"

"లేదు. ఎన్నడు నతనిజూచి యుండలేదని చెప్పితివిగాదా?"

"అతని ప్రేమించియుందువా నళినీ!"

"అతనిగూర్చి నాపై నపోహపడుచుంటివా? క్షితీశా! నేడిట్లువిరుద్ధముగ సంభాషించు చున్నావేమి? నీహృదయము మత్సరగ్రస్తమైనదా?"

నళినీ! నిన్ను నేను గాఢముగ ప్రేమించియున్నందున, నిన్ను గూర్చియేమి విన్నను, నాహృదయము దురంత విషాదానల తప్తమగుచున్నది."

"క్షితీశా! క్షితీశా! నన్నెల్లప్పుడును ప్రేమింతువుగదా!" యని, నళిని లేచి, ఆవేశముతోనతని యొడిలోగూర్చుండి, శిరమునతని భుజముపైనుంచి, వెక్కి వెక్కి యేడ్చుచు క్షితీశా నాహృదయమున మరొకరికి స్థానములేదు నిన్ను ప్రేమించినంత గాఢముగా నెవ్వరిని ప్రేమించలే"దని, యామె యతనినిగాఢాలింగనమొనరించుకొనినది. తనహృదయమునకు నళిని తనగుండియల నదిమి, కౌగలించుకొనినను, ఆమెవిశాలలోచనములు ప్రణయామృతమువర్షించుచున్నను, ఆమెస్వరముగాద్గద్యమువహించినను, క్షితీశునిహృదయావేదన మించుకైనయుపశమింపలేదు ఏదో చెప్పరానిబాధ—ఆమెజీవితమును ఆమెప్రవర్తనమునుగూర్చిన నిగూఢ రహస్యము నెరుంగవలెనను నాందోళనమతని సౌఖ్యమును నాశమొనర్చినది. అతని యాశాలతిక నాయనుమానపిశాచము తుంచి వేసినది. అయినను తనహృదయమున నామెచిత్రముగాఢ

ముగా ముద్రితమైనదని—ఆమెతోడి వియోగము కేవలమసంభవమని యతడెరుంగును తమయిరువురిచిత్తములు నేకీభవించిన వనియతనికి తెలి యును.

నళిని "క్షితీశా! నాహృదయముననేదో యారాటముదయించి నది. ఇంకవెళ్లిపొమ్ము. ఒక్కర్తుకనే యుండనభిలషింతును" అని యత నిని ముద్దిడుకొనినది.

"నళినీ! నేనట్లు విరసముగ మాట్లాడినందులకు క్షమింపగోరె దను."

"క్షితీశా! నిజముచెప్పుము. నన్ను వివాహముచేసికొందువా?"

'తప్పక నీవుతక్క తదన్యులు నాప్రేమకు పాత్రముకాజాలరు.'

'నామనస్సిపుడు సంతుష్టి నొందినది.'

క్షితీశుడు వెడలిపోయినాడు. నళిని 'నాయెడలనాకే యసహ్య ము కలుగుచున్నది. ఇదంతయు భయావహముగనున్నది. ఏమో.-నేను కేవలమశక్తురాలనైపోయినా' ననినది.

# ఆ న ం ద భ వ న ము

## ప దు నో క ం డ వ ప్ర క ర ణ ము.

## నాల్గవప్రయాణీకుడు.

'మనపని చాలమట్టుకు పూర్తియైనదని తలంతును.

'అవును'

'అంతయు సిద్ధముగ నున్నదా?'

'ఉన్నది.'

పైవిధమున ద్వారకనాథ్ లేన్‌లోని జయరాం బిల్డింగ్సులో నొకగదిలో కూర్చుండి యిరువురు మాట్లాడుకొనుచున్నారు అట్లు ఏకాంతముగ సంభాషించువారిలో నొకడు శశిపాదబెనర్జి. మరొకరు సత్యానందస్వామి. సత్యానందస్వామి కాషాయాంబరముల దాల్చియున్నాడు. వారికెదురుగా విలాసబాబు, నతనిప్రక్క సుమారు ముప్పదివత్సరముల ప్రాయముగల జగన్మోహనచటర్జి కూర్చుండినాడు. ఆనలువురును విస్కీ త్రాగియున్నను, కొంచెముహెచ్చుగా మోతాదు సేవించుటవలన జగన్మోహనఛటర్జి యిటునటు తూలుచున్నాడు. శశిపాదబెనర్జి, సత్యానందస్వామితో నిట్లనినాడు.

'మనముచేయనున్న యీసాహసకృత్యము నెవ్వరును యెరుగజాలరు.'

"కానినాకు క్షితీశచంద్రుడనిన భీతికలుగుచున్నది. ఆతనికి చాలవఱకు తెలియును."

స్వామీ! క్షితీశుడేమియు చేయజాలడు. నళినిప్రేమజాలము లో నతడు చిక్కుకొనినాడు. ఒక్కనుహేందునకే భయపడవలసిన వారము. ఆతనినోరుకూడ నళిని బంధించినది.

'అట్లయిన నీకార్యములో నాతలదూర్చినందులకు నాకు కల్గులాభ మేమి?'

'వేయిరూపాయలు—'

'చాలదు. రెండువేలైన కావలయును.'

"వీలులేదు. వేయిని మించి, కాసీయైనని కీయబడదు."

"నేను నీపనిచేయ నిరాకరించినచో—"

"నీభవిష్యత్తునుగూర్చి యోచించుకొనుము. నళిని ఒక్కమాటాడినచో నీబ్రతుకేమగునో యాలోచించుకొనుము"

"సరే అట్లయిన నాక్షేమముకొరకు నీవుచెప్పినట్లుచేయుదును"

ఇట్లని, స్వామిజీ "విలాస్‌బాబూ! మనముబయలుదేరవలసిన వేళైనది. ఆలసించినచో నెనిమిదిగంటలకు సీల్దాచేరజాల"మనినాడు.

నలువురును వీధిలోనికివచ్చి, కారునెక్కి స్టేషనుకుబోయినారు. దారిలో జగన్మోహనఛటర్జి మైకము హెచ్చుకాగా, స్మృతిహీనుడై పడియున్నాడు. స్టేషను చేరగనే విలాసబాబు ఛటర్జిని లేపినాడు. శశిపాద బెనర్జి సీల్దాకు టిక్కెట్లుతీసినాడు. నలువురును రైలెక్కినారు. రైలులో విలాసబాబు "దాహముగానున్న"దనగా, బెనర్జి తనకిడనున్న సూట్‌కేసునుండి యొకబ్రాందీబుడ్డి తీసి, రహస్యముగా దానిలోనొక పొట్లములోని మందునుంచి, యిచ్చినాడు. విలాసబాబు ఛటర్జివంక చూచి "జగన్మోహన్! ఈబుడ్డినంతయు త్రాగినచో 10 రూపాయలిచ్చెదను. లేదా నేనుత్రాగుదును. మీలోనెవరైన పందెమిడగలరా? అనినాడు.

జగన్మోహనభట్టర్జీ తానాపందెమును గెలుతునని, యానీసాలోని పానీయమును బూర్తిగ త్రాగివైచి, "అబ్బా! విషమువలెనున్నది వీరందఱునుకలిసి, ఏదోకలిపిన బ్రాందీనిచ్చినా"రనుచు, తూలి పడిపోయినాడు. ఆతనిజేబులోని కాగితములు తొలగింపబడినవి. మరికొన్ని కాగితముల నాతనిజేబులో విలాసబాబుంచినాడు.

రైలు సీల్దాస్టేషనులో నాగగనే, కంపార్టుమెంటునుండి మువ్వురు మూత్రిమే ప్లాటుఫారముపై దిగినారు. ఒకరినొకరెఱుగనట్లు వారుస్టేషను నుండి వెడలిపోయినారు. సత్యానందస్వామియును, శశిపాదబెనర్జీయును నడచి, యూరిలోనికిబోయినారు.

శశిపాదబెనర్జీ బండినెక్కి, వెడలిపోయినాడు. స్వామిజీ యూరిలోనికినడిచిపోయినాడు. విలాసబాబు ఆవలకుబోయి, సమీపమున నున్న కాఫీహోటలులో నొకకప్పు 'చా' త్రాగి, మరలస్టేషనుకువచ్చి కలకత్తాకుబోవు రైలురాగానే, టిక్కెట్టుకొని, యందెక్కినాడు. వెనువెంటనే రైలు కదలినది.

కలకత్తా రహస్యములజాబితాలో మరొకక్రొత్తరహస్యము చేర్చబడినది.

# ఆ న ం ద భ వ న ము

## పం ద్రెం డ వ ప్ర క ర ణ ము

## అసహ్యకరమైన దొంగపని.

వకీలు కైలాసనాథముఖర్జీ తనఆఫీసుగదిలో కూరుచుండి బల్లపై నున్న కాగితముల పరిశీలించుచుండగా. నౌకరువచ్చి యేదో కార్డునిచ్చి నాడు.

"అసహ్యకరమైనపని—దొంగపని—కాని దస్తావేజులో సాక్షుల సంతకములు—అన్నియు సరిగానున్నవి. కావున నిందులకువ్యతిరేకముగా జరుగునని భీతిల నవసరములేదు."

ఇట్లుతలపోసి, వకీలు నౌకరునుజూచి, రమ్మనుమనినాడు. శశిపాదబెనర్జీ లోపలికివచ్చి కుర్చీలోగూర్చుండినాడు. ఆతనివదనము మందహాసోదంచితమై యున్నది. "అట్లయిన మీనాటకమునకు నాందియప్పుడే వ్రాసినారన్నమాట. ఈవిషయమై వార్తాపత్రికలందుచదివి, నీవుకూడ నిందు ప్రమేయముకలిగి యున్నావని యూహించినా"ననినాడు.

'అవును మహాశయా! మీబుద్ధివైశద్యమెంతయు ప్రశంసింపదగినది. కార్యమింతవరకు మనకనుకూలముగనే నెరవేరినది అనుమానమేమియు నెవ్వరికిని జనింపదు. మేమువెళ్లిపోయిన అరగంటకు శవము రైలు పట్టాలపై కన్పించినది. ఆనవాలు పట్టుటకుకూడ వీలులేకుండ ముఖము వికృతమైపోయినది. శవపరీక్షజేసిన డాక్టరు మితిమీరితాగి, రైలుపట్టాలపై బడిపోయినాడనియు, పంచాయితీదార్లు మరణము

ప్రమాదజనితమనియు సిఫారసుచేసినారు. మనలోనెవరో నీరహస్యము నితరులకు జెప్పవలెనుకాని మరెవ్వరును చెప్పజాలరు మనమెన్వరితోను చెప్పుకొనముగదా. నేనును, సత్యానందస్వామియును నీయాజ్ఞానుసారముగ ప్రవర్తింతుము అతనిజేబులోని కాగితములలోనున్నట్లుగనే గుర్తింపబడి పత్రికలలో ప్రకటితమైనది. వారములోజులకంటె ఎక్కువగ నాలసింపవలదు. సొమ్ము చాలజరుగును."

"సరే. నేనంతయు సానుకూలము చేయుదునుగదా!"

నౌకరువచ్చి, మరొక విజిటింగుకార్డు నిచ్చినాడు. దానిపై "క్షితీశచంద్రరాయ్" అనియున్నది.

"సరే. శశిపాదబెనర్జి! నీవింక వెడలిపొమ్ము. ఎల్లుండి ఉదయమున పదిగంటలకు నీవు సత్యానందస్వామితో నిచ్చటికిరమ్ము. మనము మిగిలిన పనుల పూర్తిచేయుదము. ఈదారినిపొ" మ్మని, వకీలు కైలాసనాధముఖర్జి పలికినాడు.

శశిపాదబెనర్జి వెడలిపోవగనే, వకీలు గంట మోగించినాడు. క్షితీశచంద్రుడు "హల్లోగుడ్ మార్నింగ్ వకీలుబాబూ!" అనుచు వచ్చి, కూర్చుండినాడు.

"ఒకవిషయమై మిమ్మడుగుటకు వచ్చినాను ఒకస్త్రీనిగూర్చి"

"ఆహా! ఏమది?"

"బాబూ! నాయన్న సురేశునకు నళినియను పేరుగల స్త్రీతో పరిచయము కలిగియున్నట్లు మీకు తెలియునా?"

"న-ళి-ని- పేరుమంచిదేకాని నేనెరుగను."

క్షితీశుడు వకీలు ముఖవైఖరిలోని మార్పునుగ్రహించకపోలేదు

"వినవిచో సరే నేనుపోవుదును."

"క్షితీశచంద్రా! ఆమెకును నీకును పరిచయముకలదా?"

"అవును"

"ఓహో! నీబోటి యువకులతో వయస్సులోనున్న స్త్రీల పరిచయము కలుగుట సహజముగదా!"

క్షితీశుడనన్ని, వెడలిపోయినాడు, శశిపాద బెనర్జి పలుకులు క్షితీశుని వాక్యములు వీనినిగూర్చి వకీలు యోచింపసాగినాడు. ఆవిషయము లసమంజసముగనున్నను చాలదగ్గర సంబంధమున్నవిషయము నతడు గమనించకపోలేదు.

---

# ఆ న ం ద భ వ న ము.

## ప ద మూ డ వ ప్ర క ర ణ ము.

## స్టుడియోలోని రహస్యము.

"బాబూ! ఎవరోపిల్ల మిమ్ముకలిసికొనుటకు వచ్చిన" దనినాడు నౌకరు జయరాం.

"పిల్ల! లోనికిరమ్మను" మని క్షితీశచంద్రుడు పలికినాడు. సుహాసిని మెల్లగా లోనికివచ్చినది,

"అట్లు బెదరినలేడిపిల్లవలె సందేహించుచువచ్చెదవేమి? నేనేమి క్రొత్తవాడనా సుహాసినీ!"

"సందేహములేదు. ఒకవిషయమునుగూర్చి మాట్లాడుటకు వచ్చినాను."

ఆమె యొకసోఫాపై కూర్చుండినది. ఆతడు మరొకసోఫాపై కూర్చుండి, సిగరెట్ కాల్చసాగినాడు. నౌకరు టీ తెచ్చియీయగా నిరువురును త్రాగినారు. తానేవిషయమై సంభాషించుటకు దలచినదో యావిషయమై యాతనియభిప్రాయమెట్లుండునో యనుసంశయ మామె చిత్తమును పీడించుచునేయున్నది.

"సుహాసినీ! ప్రత్యేకముగ నాతో మాట్లాడదలచివచ్చినవిషయ మేమి?" అని నవ్వుచు క్షితీశుడు ప్రశ్నించినాడు—సుహాసిని యిట్లనినది—

"నాపై కోపించనని వాగ్దానముచేసినగాని చెప్పుటకు నాకిష్టము లేదు. అదిగాక నాయీరాక రహస్యముగ నుంచకోరెదను. నీపరిచయ భాగ్యము లభించినయొకరినిగూర్చి కొన్నిమాటలు చెప్పుటకే వచ్చినాను."

"ఎవరినిగూర్చి?"

"నళినిని——"

"చెప్పుము. నా అంతరంగికమిత్రులలో చేరిన సుందరాంగివి. నేనువివాహముచేసి కొందునని నళినికి వాగ్దానముచేసియున్నను, నీవేమి చెప్పినను కోపించ్రధముపూనను."

"వివాహముచేసికొందునని వాగ్దానముచేసితివా?" యని సుహాసిని నిర్విణ్ణతచెందినది

"ఏమి? ఆమెనుగూర్చి ఏదో అసహ్యాకరముగ సంభాషించుటకే నీవును వచ్చియుందువా?"

"క్షితీశా! నళినిని నేనుస్వయముగా నెరుగను. కాని నీమిత్రుడు నీక్షేమాభివృద్ధుల నిరంతరము నభిలషించుచిత్రకారుడు మహేంద్రుడు నీకామెభార్యగా నుండతగదని చెప్పలేదా?"

"ఆతడట్లు స్పష్టీకరించక, అదొకమాదిరిగా——అస్పష్టముగ—— వ్యంగ్యముగా చెప్పినాడు. అదిగాక సుహాసినీ! యువకులు——నావంటివారు ప్రేమనుగూర్చిన విషయములందు తమమిత్రుల మాటలను వినుటకంటె తమకుతోచినట్లు చేయుటకే ప్రయత్నింతురు."

"అవును. అందులకే నేనిచ్చటికివచ్చినది. మహేంద్రుడు నళినిని గూర్చి చెప్పినది నీకెరిగించుటకే నేనువచ్చినాను——"

"ఏమది?"

"ఎవరికిని చెప్పరాదుసుమా. కొలదిదినములకుపూర్వము నీవు నళిని సౌందర్యమునకు ముగ్ధుడవైనావని, ఆమెను ప్రేమించుచున్నావని

మహేంద్రుడు చెప్పినాడు. ఆమె రహస్యమును తెలిసికొన్నచో— నీవామెను విషముగంటె నికృష్టముగ చూచెదవని—యితరులనెందరనో ఆమె తనప్రేమజాలమున బద్ధులై చుకొని నాశనమొనర్చెనని—నీకు కూడ కష్టములను—దుఃఖమును కల్పించితీరునని చెప్పినాడు. ఆమెను గూర్చి యతనికి సంపూర్ణముగ తెలియును. నిన్ననామె స్టుడియోకు వచ్చినది. నళినీ మహేంద్రులిరువురు ఏదో ఉద్రేకముతో మాట్లాడు కొనినారు. నేనపుడు హాలులోలేను గాని—"

"ఏమీ? నళిని నిన్న మహేంద్రుని స్టుడియోకొనికివచ్చినదా? ఎందులకు?"

"నాకు తెలియదు. నేడుకూడ వచ్చెదనని చెప్పినది ఏవిషయము మునుగూర్చియో, అతనిని నిర్బంధించుచున్నదామె ఆతని సహాయార్థా సము నెరుగుంగుటకే ఆమె చిత్రశాలకు వచ్చునట."

"ఇప్పుడు నళిని స్టుడియోలో నుండునా?"

"ఉండవచ్చును—"

"అట్లయిన నేనువెళ్ళి ఆమె రాకలోని యర్థము తెలిసికొందును. జయరాం! కారువానిచెనవిన్నైన గొనిరమ్ము."

సుహాసినీ క్షితీశులు కారునెక్కి వెడలినారు. ఇరువురును ఒకే సారిగా వెళ్ళుటమంచిదికాదని, సుహాసిని స్టుడియో యికఫర్లాంగుదూర ములోనున్నదనగా దిగిపోయినది. మంహేంద్రునిసౌధము పైకిపోయి క్షితీశుడు నిశ్శబ్దముగా నొరవాకిలిగానున్న తలుపునుతోసి, లోని కేగినాడు. నళిని కుర్చీలో కూర్చుండియున్నది. మహేంద్రుడామెకు చా లదగ్గరగా కూర్చుండినాడు. ఆమెకుడిచేతినితడు పట్టుకొని, ఏవోప్రణ యరస భరితములైన మాటలను మెల్లగా పలుకుచున్నాడు. నళిని క్షితీశునిచూచి, యులికిపడి, యకస్మాత్తుగాలేచి నిలువబడినది. ఆమె బుగ్గలెఱ్ఱవారినవి. ఆమెమోము వన్నెదొరఱగినది.

తలుపుతటక లోనికి వచ్చినందులకు క్షమింపగోరెద'' ననినాడు క్షితీశుడు.

''నీవా!—క్షితీశచంద్రా!''

''ఓహో! నళినీ! ఏమిది? సంజవేళ మహేంద్రునిచిత్రశాలలో నుండుట విచిత్రమే ఆనందదాయకమైన మీసంభాషణ కంతరాయము కలిగియుంటినా?''

''లేదు—ఊరకనే మాట్లాడుచున్నార''మని మహేంద్రుడు పలికినాడు.

''నాఫోటో ఎన్లార్జిమెంటు వ్రాయమని యడుగుటకు వచ్చినా'' ననినది నళిని.

''నేనడుగకుండగనే యిద్దరును తగినసమాధానములనిచ్చినారు నిన్ను భార్యగా స్వీకరింపబోవుచున్నందున యిచ్చటకీ యసమయమున వచ్చిన కారణమడుగుటలో తప్పులేదనుకొందును. నేను లోనప్రవేశించుసరికి మీరు విపరీతమైన పరిస్థితులలో నుండుటచూచినాను.'' నళిని యిట్లనినది.

''క్షితీశచంద్రా! నాకును మహేంద్రునకును నెట్టి విరుద్ధమైన సంబంధమును లేదు. నామాటనమ్ముము. ఇరువురము స్నేహితులమంతే''

''నీవేమందువు మహేంద్రా!''

''శ్రీసుపరీక్షచేయుటకు నాకిష్టములేదు. ఇరువురము చిరకాలమునుండి పరిచితులము.''

''నళినీ! మీపలుకులు విశ్వసనీయముగ తోచుటలేదు మీరిర్వురు నొకరినొకరు ప్రేమించుకొనుచున్నారు.'' నళిని యిట్లనినది—

''లేదు క్షితీశా! ప్రమాణముచేసి చెప్పెదను.''

''నమ్మను—''

"అట్లయిననిక చేయునదిలేదు. పోనిమ్ము, నీయిచ్ఛవచ్చినట్లొనర్పుము."

"నీవు నీనిర్దోషిత్వము ఋజువుచేసికొనువఱకును నాకుకనబడవల"దని క్షితీశచంద్రుడు నళినినుద్దేశించి పలికినాడు.

నళిని నిశ్చలముగ నొకసారి క్షితీశునిపై దృష్టినిల్పి, మారుమాటాడకుండ స్టుడియోనుండి వెడలిపోయినది.

"మహేంద్రా! దీనియర్థమేమి?"

"ఏమియును లేదా?"

"నాకు సంతృప్తికరముగ సమాధానముచెప్పజాలవా?"

"ప్రియస్నేహితుడా! నేనుచెప్పలేను—నీవే గ్రహింపవలెను. చెప్పుట సంభవముకాదు—"

"నీవామెను ప్రేమించుచున్నావా?

"లేదు. క్షితీశా! నీకిదివఱకే చెప్పియుంటిని. ఆమెయనిన నాకసహ్యము. ఆమెనుగూర్చి, నాకుగల యభిప్రాయము నీతకుమున్నే తెలిపియుంటిని. నళినిగాని నేనుగాని ఒకరినొకరము ప్రేమించుకొనియుండలేదు."

"ఆమెనుగూర్చి నీకుచాలతెలియును. ఇప్పుడామె యెందులకు వచ్చినదో చెప్పవా?"

"నేను ఏమియును జెప్పుటకువీలులేనిస్థితిలోనున్నాను. క్షితీశా! క్షమింపుము. నన్ను నిర్బంధింపకుము."

మరికొంతసేపు మాట్లాడి క్షితీశుడు వెడలిపోయినాడు. ఇంటికి పోవుసరికి జయరామొక యుత్తరమిచ్చినాడు—నళినివ్రాసినలేఖయది.

"నన్ను గురించి నీవుసందేహించినందున నేను రంగూను వెడలిపోవుచున్నాను. ఎవుడైన లేఖవ్రాయదలచినచో "17—పగోడావీధి, రంగూను" అని వ్రాయకోరెదను. నళిని" అని యందున్నది.

క్షితీశచంద్రుడు యీజీచెయిరులో మేనువాల్చి, మఱల నాలేఖ వంకచూచి, నిట్టూర్పువిడిచినాడు.

# ఆనందభవనము

## పదునాల్గవ ప్రకరణము.

## నదీతీరమున.

"క్షితీశా! చాలనాలస్యమైనది. ఇకపోవుదమురమ్మ. చలిగా కూడనున్నది. విశేషముగ జాగుచేసినచో మహేంద్రుడు మనల నను మానింపగలడు."

కిడరుపూరులోని ఆనందభవనమున్న యుద్యానవనమున రెండు చిన్న డాబాల నిర్మించు తలంపుతో ప్లాను గీయుటకు చిత్రకారుడు మహేంద్రనాథుని రమ్మని క్షితీశుడు లేఖవ్రాసినందున అతడును, సుహాసినియు వచ్చినారు. ముప్వురు నానందమయముగ నొకనెలదినములు గడిపినారు. మరునాటి యుదయమున నిర్వురును కలకత్తాకు పోవుటకు నిశ్చయించుకొనినారు. సాయంసమయమున నారుగంటలకు క్షితీశుడును సుహాసినియు కారులో హుగ్లీనదీతీరమునకు షికారు వెళ్లినారు వారట్లు చాలదూరముపోయి, యొకచో కారునాపి, అందేకూర్చుండి సంభాషించ సాగినారు. ఇరువురును అయిదు నిమిషములకాలము నిశ్శబ్దముగనున్న పిదప క్షితీశుడు "సుహాసినీ! మనకందరకును వివాహములై హాయిగా కాలముగడుపుటయే నాహృదయమున జనించిన కోరిక" యనినాడు-

"అందరిమాటయేల? నీమాటయేమో చెప్పరాదా?"

"నామాటకాదు సుహాసినీ! అందరిమాట—"

"క్షితీశా! నళినిమాట యీమధ్య వినబడుటలేదు. ఆమెయే

మైనది?"

"రంగూనులోనున్నది. ఒకనెలకుపూర్వమొక లేఖవ్రాసినది. కొలదిదినములలో నామెను చూడవలెను." సుహాసిని ఆలోచనానిమగ్నయై యిట్లు పలికినది.

"కొలది దినములలోనా? ఆమెయిచ్చటికివచ్చునా?"

"రాదు. నేనే రంగూనుపోదలంచినాను"

"అయితే క్షితీశా! నీవు మెను మరచిపోలేదన్నమాట"

"లేదు. ఎందులకు మఱచిపోవలెను?"

"మఱచుట శ్రేయస్కరముకనుక. క్షితీశా! నేను నీయెడల చాలగాఢమైన స్నేహభావము కలిగియున్నాను. ఏలనోచెప్పలేను కాని నళిని నీజీవితమును దుఃఖభాజనమొనర్ప గలదని నావిశ్వాసము ఆమె నీకు సతిగానుండతగదని నాతోనెన్నోసార్లు మహేంద్రుడు చెప్పినాడు ఆమె మొదటవచ్చినపుడు కఠినముగనేవేగో యడిగినది."

"నాకును నది విచిత్రముగ—దురవగాహముగనున్నది."

"క్షితీశా! మనోజ్ఞమైన యీయుద్యానవనసౌధమున నానందముగ కాలము గడపరాదా? రంగూనుపోవుటకేల సంకల్పించుకొంటివి కష్టములనేల కోరుకొందువు?"

"అసంభవము సుహాసినీ! నళినిని నేను విడిచియుండ జాలను.. ఆమెయెడల నాకుగలప్రేమ యపారమైనది. దయయుంచి, ఆవిషయమై మఱల ప్రశంసింప వలదని కోరుచున్నాను. రమ్ము పోవుదము"

క్షితీశుడట్లు పలుకునని తలంపని సుహాసిని నివ్వెఱపోయి క్షమింపుము. నీహృదయము నొవ్వజేసిన నాతప్పుసైరింపగోరెద "నని మెల్లగా పలికినది. కారు తిరుగుముఖము పట్టినది.

ఇట నిట్లుజరుగుచుండగా నానందభవనములో క్షితీశునిగదిలో కూర్చుండియున్న మహేంద్రుని గమనించుటవసరము. అతడేదో

వార్తాపత్రిక చదువుచుండగా జయరాముకకవరు తెచ్చి ,,క్షితీశబాబు'' కని, టేబిలుపై నుంచి వెడలినాడు. మహేంద్రుడాకవరుపై నుదరి చూచినాడు. ,రంగూ'నని యున్నందున నది నళినిచే వ్రాయబడిన లేఖయని గ్రహించి, నగ్గిపుల్ల వెలిగించి కొంచెము వెచ్చదనముకలుగజేయు జిగురు కరిగిపోయినది. మెల్లగా నాకవరులోని యుత్తరముదీసి, పూర్తిగ చదివి, దీర్ఘనిశ్వాసమువిడిచి ,,నళినీ! ఇదియంతయు నీవుపన్ని నపద్మవ్యూహామే సంశయములేదు. కాని పక్షియింకను వలలోపడలేను. నేను ఖైదుకు భయపడి నీరహస్యము నాతనికి దెలుపనని నీధయిర్యము, కానిమ్ము. చూత''మని, మఱల నంటించి కవరును బల్లపై నుంచినాడు. బీరువా తెరచి, యందురహస్యముగనున్న యరలోనున్న వార్తాపత్రికనొండు తీసినాడు. ఆపత్రికలో నొకకాలముప్రక్క నెర్రసిరాగీతయున్నది. ఆయరసంగతి క్షితీశునకుగూడ తెలియదు. ,,ఈవార్తాపత్రిక—యీ చిన్నియుత్తరము యిచ్చుటనుండుటకంటె నాకడనుండుట శ్రేయస్కరము'' అని తలంచి. మహేంద్రుడు, వానిని తనజేబునందిడుకొని, యథాప్రకారముగ బీరువాతాళమువైచి, సిగరెట్ కాల్చుకొనుచు, సుహాసినీ క్షితీశులకొరకు నిరీక్షింపసాగినాడు.

---

# ఆ న ం ద భ వ న ము

## ప దు నై ద వ ప్ర క ర ణ ము.

## స మా గ మ ము

రంగూనునగరమున పగోడావీధి ఉన్న యన్నివీధులలోను మి క్కిలి యందమైనదని చెప్పవచ్చును. క్షితీశచంద్రుడు 17వ నెంబరు సౌధమెచటనున్నదో వెదకుచున్నాడు. అతనిదృష్టి వీధిలో నిరువంకల నున్న మేడలపై లేదు. ఆతని మనోగగనమున నళిని దివ్యసుందరవదన మే మెరయసాగినది. కొంచెము కష్టముమీద నతడు నళిని నివసించు 17వ నెం సౌధముకనుగొనినాడు.

మేడమీదగదిలో నళినితో శశిపాదబెనర్జీ మాట్లాడుచున్నాడు. "నళినీ! ఇంతవఱకుమన పన్నుగడ జయప్రదముగానే నిర్వహింపబడినది. ఇప్పుడు వెనుకంజ వేయుట వెఱ్ఱితన"మని శశిపాదబెనర్జీ పలుకునంత లో పరిచారికవచ్చి "అమ్మా! కలకత్తానుండి యెవరో క్షితీశచంద్ర రాయ్‌గారు వచ్చినా"రనినది.

"ఆతడు మనల నిర్వురనిచట చూడరా" దనిశశిపాదబెనర్జీ లేచి నాడు. నళిని శశిపాదునుద్దేసించి యిట్లనినది.

"తోటలోనుండి వెడలిపొమ్ము."

"ఆతనినెట్లువశముచేసుకొందువో, సాయంకాలమారుగం[illegible]కు కలిసికొందును. నిన్నుమోల్మేను గొనిపోవలసియున్న"దని శశిపాద[illegible] వెడలి పోయినాడు.

నళిని యద్దముదగ్గఱనిలిచి, చెదరియున్న కుంతలముల సవరించుకొని, కుర్చీపై కూర్చుండినది. ఇంతలో క్షితీశచంద్రుడు లోనికివచ్చినాడు. నళిని "తుదకు నన్ను కలిసికొనుటకు వచ్చినావే. ఆమాత్రము దయగలదా" యనినది.

"నళినీ! నిన్నానాడు నిరసించిన నాయవివేకమును క్షమింపగోరుటకే వచ్చినాను."

"క్షమించుటకు నీవేమి తప్పుచేసితివి?."

"నళినీ! నాడు నన్ను తృణీకరించి మాటాడినందులకు నేటిదనుక హృదయ మత్యధికముగ వ్యాకులపాటు నొందియున్నది. నా జీవిత మెండిపోయిన మొక్కవలె నానందరహితమైనది."

ఆతనిపలుకులు ప్రేమసుధను చిలికినవి. స్నేహితుల హెచ్చరిక లాయగాధ ప్రేమప్రవాహమున గొట్టుకొనిపోయినవి. ఆమె రెప్పవాల్పక యతనివంకచూచి "క్షితీశా! నిజముగా నన్నింకను ప్రేమింతువా?" అనినది.

"ఇంకను సందేహమా ? నా హృదయము—నా సర్వస్వము నీవే. ఇతరు లెన్నో నీవయి లేనిపోనివి చెప్పినను, నేను విశ్వసింపలేను. నీకు కళంక మాపాదించిన యా దుర్మతులకు తగినశాస్తి చేయుదును. నిన్ను వివాహమాడుదును. నాహృదయేశ్వరివై, నిరతిశయానంద మొనగూర్పుము"

నళిని నేత్రములు దుఃఖాశ్రుపూర్ణములయినవి. ఆమె మోమెత్తినది. ఇరువురి యధరములును కలిసికొన్నవి.

"నిన్ను మనసార ప్రేమింతును. నా జీవితములో నిది

మహోత్కృష్ట దివసము. మనము వివాహము చేసికొన్నచో, నీకు పతినై, నీవు విన్నది కల్లయని నిరూపణయగునట్లు వర్తింతును ”

నళినీ క్షితీశు లిట్లే సరస సంభాషణ నిమగ్నులై యుండగా గోడనున్న గడియారము టంగు టంగున నారుగంటలు కొట్టినవి. ‘మఱల రేపు’ కలిసికొందునని క్షితీశుడు వెడలిపోయినాడు.

---

# ఆనందభవనము

## పదునాఅవ ప్రకరణము

## సుహాసిని యవివేకము

సాయంకాల మారుగంటలైనది. దిగంబరయై ఏదోపుస్తకము చదువుచు సుహాసిని స్టుడియోలో కూర్చుండినది. చిత్రికారుడు మహేంద్రనాథుడొక సుందరిచిత్రము రచించుచున్నాడు.

"చాలును. నేటికి నీపనిపూర్తమైన" దని మహేంద్రుడు పలికినాడు. ఆమెవెంటనే గదిలోనికి వెళ్ళిపోయి, చీరధరించి వచ్చినది. మహేంద్రుడిట్లనినాడు.

"నేను అప్పర్ సర్క్యులరు రోడ్డులోని "వసంత" పత్రికా కార్యాలయమునకుబోయి యటనుండి, చౌరంఘీలోని ఎల్ఫిన్‌స్టను సినీమాకు పోవుదును."

ఆతడు వెడలిపోయినంతనే సుహాసిని మనీపర్సునుండి చిన్నయుత్తరముతీసినది. "వెస్లీయను వీధిలోని కాళీరెస్టరెంటులో కలిసికొనగోరెదను. ఒకటి రెండు గంటలు కులాసాగా కాలక్షేపము చేయుదము.

నీమిత్రుడు

నీలచరణ ముఖర్జీ.

ఇట్లున్న యాలేఖను జదివికొని, "పోనిమ్ము. రెండుగంటలు కులాసాగాకాలక్షేపముసేయుట ఇంతేకదా" యనుకొని, సుహాసినిసుందరముగ నలంకరించుకొని బస్సునెక్కి వెస్లీయను వీధిలోని 'కాళీరెస్ట

రెంటుకు బయలుదేరినది. ఈమెకును నీలచరణునకును పన్ని మిదనాళ్ళు లనుండి పరిచయము కలదు. ఇరువురు నొకసారి బస్సులో కలిసికొని నపుడాతడే పలుకరించినాడు. అప్పటినుండి యిర్వురును సుపరిచితులై నారు. తాను మనసారప్రేమించిన మిత్రునకు తనయందు లేశమేని ప్రేమాభిమానములు లేకపోవుట తానుచెప్పినది లెక్కసేయక యపరి చితమైన నళినికొఱకు నగరమునుండి రంగూనుపోవుట యివి సుహాసిని హృదయమును కలవరపరచకపోలేదు. చిత్తము నప్పుడప్పు డావరించు కొను దుఃఖభావముల మఱచుటకే సుహాసిని యీనూత్నపరిచితుడైన నీలచరణునితో సినిమాలకు బోవుట మొదలిడినది.

సుహాసిని యచ్చటకుపోవుసరికి నీలచరణుడు వచ్చియుండెను. ఇర్వురును కాఫీత్రాగి సినిమాకుపోయిరి. తిరిగివచ్చినపుడతడామెను మరల కాఫీహోటలుకు రమ్మనెను. వారి నొకడు యితరులు తన్ను గమనించకుండ వెంబడించుచును, యదనులభించినపుడు నీలచరణుని కేవేవో సంజ్ఞలజేయుచుండెను. కడుపార తినుబండారముల నారగించినపిదప, సుహాసిని "చాలును. ఇంకనీరాత్రి భోజనమవసరములేదు." అనినది.

"ఇంకొకగంట యుందమా" యని నీలచరణుడడుగ నామె "ఇప్పటికే చాలప్రొద్దుపోయినది. ఆదివారమునాడు మరల కలిసికొందా"మనినది. అతడు సర్వరునుపిలిచి, రెండు లెమన్‌క్రిప్‌ల దెమ్మని నాడు. ఆమె "ద్వారముకడ నా పాదరక్షల విడిచి వచ్చినా"ననినది. "వానిని ధరించిరమ్మ" అని నీలచరణుడుపలుక, సుహాసినివెడలినది అట్టి యవకాశమునకే యెదురుచూచుచున్న నీలచరణుడు జేబునుండి యొకపొట్లముతీసి ఆపొడరు నాపానీయమున గలిపినాడు. సుహాసిని పాదరక్షలుదాల్చి "మఱల నీపానీయములేల? వలదు. కడుపునిండుగనున్న" దనినది. నీలచరణుడు నవ్వుచు "సుహాసినీ! ఇన్నితినగలిగిన మనకీ పానీయము లొకలెక్కా? త్రాగు" మనినాడు.

"అట్లు కోపముగ మాట్లాడకుము. నీవు చెప్పినట్లే చేయుదును. పేకాటకు పురికొల్పుటయే నాపని"

"అవును. కాని యది జరుగ"దని మరొక క్రొత్త స్వరము వారిని హెచ్చరించినది. ఇరువురును తిరిగి చూచినారు. చిత్రకారుడు మహేంద్రుడు. అతడు "నళినీ! తుదకు నీ పేరిమ బోధపడినది. పదునైదు దినములనుండి నీచర్యలను నిగూఢముగనుండి కనిపెట్టుచున్నాను. అతనిని నీయందముచే మురిపించి, నాశము చేయదలచితివా? మీసంభాషణ నేనాలకించుచునే యున్నాను. నీవసిన భయపడుదు నకొంటవి కాబోలు. పొరపాటు క్రిందటిసారి నన్ను బెదరించితివికదా!"

"అవును. ఇప్పుడును" అనినది నళిని.

"రేపు నీపద్మవ్యూహము——నీ కారాగృహనివాసులగు మిత్రులు విలాసబాబు, నళిపాదబెనర్జీ పూర్వచరిత్ర—వీనిని గూర్చి శ్రీ తీశుడెరుగగలడు."

"అతనితో నొక్క మాట చెప్పితివా? నీకు ఖైదు ప్రాప్తించినట్లు చేయుదును."

"చేయుము. నళినీ! నాతో పాటు నీవు కూడ కారాగృహమునకు రాగలవు. హత్యాపరాధమునకు శిక్షావిధి తెలియునా?

"హత్యయా? ఎవరిని?"

"అవును. ఎవరినా? అదినావిషయమై రక్షకభటులకు తెలిపినపుడు ఋజువగును. జగన్మోహనఛటర్జీ యే విలాసబాబని పోలీసులకింకను తెలియదు——"

నళిని క్రోధోన్మాదినియైనది. అతడు శ్రీతీశునకు తమరహస్యముల దెలిపినచో నంతవరకు నడినద్రను నిరర్థకమగునని——పోలీసులతో ప్రమాదకరమైనస్థితి తటస్థమగునని నళినీ విలాసబాబులు గ్రహించినారు, నళినియిట్లనినది——

"మహేంద్రా! వినుము. ఏమైననుసరే. ముందునిన్నుఖైదు నందుంచగల సాక్ష్యమునాకడనున్నది. ఆసాక్ష్యమీయగల ఆకాగితములను క్షితీశుని పెండ్లిచేసుకొనుదినమున నీకిచ్చెదను. లేదానీకుగంటలో కారాగృహవాసము సంప్రాప్తమగును. ఏమిచెప్పెదవు? ఊరకుందువా లేక—"

ఆతడు యోచింపసాగినాడు. నిజముగా నళిని క్షితీశునివివాహమాడి సుఖముగ—విశ్వాసము కలిగి—పూర్వపు దుష్టత్వమునీడి జీవించునాయని సంశయించి 'నీకుసమాధాన మిప్పుడీయలే'నని నాడు.

"అట్లయిన నాలోచించుకొనుము సుస్థబుద్ధివై యుంటే శ్రేయస్కరము. రమ్ము విలాసబాబూ! రమ్ము ఆతనినట్లే బాగుగా యోచించుకొననిమ్ము.

నళినీ విలాసబాబులు వెడలిపోయినారు. "చాలతెలివిగలదానవు ఆతనిని మఱల నణచినా"వనినాడు విలాసబాబు.

# ఆనందభవనము

## పదునెనిమిదవ ప్రకరణము

## పేకాట-వింత ఒడంబడిక

మోల్మేనులోని యింగ్లీషుక్లబ్బులో నళినీ క్షితీశులు డాబాపై కూర్చుండి మాట్లాడుకొనుచున్నారు. ఆమె తనమిత్రుని జగ్మోహన ఛటర్జీని బిలిచి, క్షితీశునితో పరిచయము కలిగించినది. మధుసూధన ముఖర్జీ వరండాలోనిలిచి. సిగరెట్ కాల్చుకొనుచున్నాడు.

"అబ్బా! డ్యాన్సు విసుగెత్తించినది. మనముకొంతసేపు పేకాడుకొందమా?" యనినది నళిని.

సరేయని క్షితీశుడనగా, నానల్వురును క్రిందనున్నగదిలో టేబిలుచుట్టును కూర్చుండి యొకగంట పేకాడినారు క్షితీశునకు సుమారునూరురూపాయలు లాభమువచ్చినది. నళినితనకడసొమ్ములేసందున తానాడననినది క్షితీశుడిచ్చెదనన్నను, ఆమెవలదనినది. విలాసబాబు "నాకుచాలయిష్టము. భోజనానంతరము మఱలహోటలులోనాడుకొంద" మనినాడు.

నల్వురును హోటలుకుబోయి, భోజనముచేసి మఱల నారంభించినారు. పదునొకండు గంటలవరకును క్షితీశుని చేయి గెలుపులోనుండెను. అప్పటనుండియాతనికాటబడలేదు ఒంటిగంటయైనది. రెండయినది క్షితీశుడుచూచికొనినాడు. ఎనిమిదివందల రూపాయలునష్ట

పడినట్లు గ్రహించి, "అక్కా! ఇంకచాలు. నిద్రింతము. చాలసొమ్ము పోయినది. మఱల కలకత్తానుండి తెప్పించుకొనవలసియున్న"దనినాడు.

ఎవరిగదులకు వారుపోయి నిద్రించినారు.

ఉదయమున క్షితీశుడు కాల్యకరణీయముల నిర్వర్తించుకొని గదిలోకూర్చుండినాడు. ఆతడు నళినిని కొన్నిప్రశ్నలడుగ నిశ్చయించుకొనినాడు. ఆయోచనలో నిమగ్నుడైయున్న క్షితీశుడాసమయమున నళినీ గదిలోనిదృశ్యమునుజూచినచో నెంతబాగుండును?

నళిని—శశిపాదబెనర్జీ—విలాసబాబు

ఆమె గతరాత్రి పేకాటలో గెలిచినధనము. లెక్కపెట్టినది. "ఎనిమిదినందల నలుబదిరూపాయలు గెలిచినార"ముని, అయిదువందల నలుబదిరూప్యముల తానుతీసుకొని, ఆయిర్వురకుచేరినూటయేబది రూపాయల నొసంగి "విలాసబాబూ! ఆటలోనీకుగల చాకచక్యముశ్లాఘనీయము" అని వీపుపై తట్టినది తొమ్మిదిగంటలకు క్షితీశచంద్రుడు, మధుసూధనముఖర్జీ యనుపేరుతో మెలగుచున్న శశిపాదబెనర్జీ, జగన్మోహనఘటర్జీయను నామధేయమువహించిన విలాసబాబుకలిసి. యాగ్రామములో నెవరనో చూచుటకు వెళ్ళినారు. నళినివరండాలో కూర్చుండి కర్తవ్యమును గూర్చి, యోచించుకొనుచుండగా వెనుకనుండిఒకవ్యక్తి వచ్చి "నళినీ ఎన్నాళ్ళకుచూచినానని యామెభుజముపై చేయివైచినాడు. ఆమెయులికి పడినది. వెనుతిరిగి చూచుసరికి చంద్రనాధబోసు ప్రత్యక్షమైనాడు. ఆమెమోము వెల్లదనమునొందినది. ఆమెయుపహాసముతో "ఎందులకిచ్చటికి వచ్చితి?"వని యడిగినది.

"ఏమి? నాభార్యవుకావానీవు? మూడువత్సరములైనది నిన్ను చూచి నిన్నుగొనిపోవుటకువచ్చినాను"

"ఛీ! నేనునీభార్యనుకాను. నన్ను ఎరగాచూపి, మొందలో

యువకులను పేకాటలో మోసపుచ్చి, సొమ్ము వేలకొలదిగ నార్జించి తిని. ఇక నేను నీతోరాను. నీహింసకు తాళజాలకనే నిన్ను విడిచితిని. నిన్ను నేను మనోవృత్తి నిమ్మనికోరలేదు. నన్ను పోషింపుమని బాధించ లేదు. అప్పుడు నీవిచ్చిన పదివేలరూపాయలతో నింతవరకు గడపినాను నీతోరాను. నీవు వెళ్ళిపొమ్ము.'

"నన్నురమ్మని నేనేడ్వుటలేదు. నళినీ అష్టైసుందరివైనను, ఆమెచిత్తము కాలకూటవిషమయమని నేనెరుగనా? అయినను నాభా ర్యవు కావున నాతోరమ్మని — నామాటవినుమని నిర్బంధింతును. రమ్ము" అని చంద్రనాథుడామె కరమును బట్టుకొనినాడు.

"ఏమైనను నేనుగాను నీభార్యనుకానందును"

"అట్లయిన రంగూనులోని హరికృష్ణభవనరహస్యమును పోలీ సులకు తెలుపుదును. అదిగాక స్పెషలిసకుఅరెస్టువారంటొకటి అమ లులోనున్నది. నిన్నురక్షకభటుల వశముచేయుచో మంచిబహుమా నమువచ్చును."

"నన్ను పోలీసులవశమొనర్పతలంచినపుడు నీతోరమ్మనెదవేల"

"నాకుపనియున్నది కనుక. అయితే నీకిటనెవరుస్నేహితులుగ నున్నారు?"

"అవన్నియు నీకెందుకు?"

"ఈమధ్య శశిపాదబెనర్జీనిచూచినట్లు జ్ఞాపకమున్నది. బెస్సి యిను నగరములోని హత్యాపరాధముతో శశిపాదబెనర్జీకి—"

"చాలు చంద్రనాథ్! నీతోప్రేమయము నాకువలదు. నాశ్రే యోభివృద్ధులగూర్చి నీవు తాపత్రియపడవలదు. మన సంబంధము వదల్చుకొందము నీకేమికావలెనోచెప్పుము"

"ఎంతధన మిచ్చెదవు?"

"అయిదువేలరూపాయలు—"

"చాలదు—"

"చాలనిచో పోయిసీయిష్టమువచ్చినట్లు చేసికొనుము. మనవివాహము రద్దుచేయుటకు కోర్టులో పిటీషను వ్రాయుము ఆపిటీషను కోర్టువారిచే నంగీకరింపబడిననాడు నీకయిదు వేలరూప్యములిచ్చెదను. అప్పటివరకు నీకుపరిస్తుతము మూడువందలరూపాయలిచ్చెదను"

ఆతనిచే తన ఏర్పాటునకు సమ్మతించిన ట్లొకయుత్తరము వ్రాయించుకొని, రు 4700 లు యీయవలసినట్లు తానొక నోటువ్రాసి యిచ్చి, మూడునందలరూప్యములను చేతబెట్టి నళిని "చంద్రనాథ్! ఇకపొమ్ము. నీకుపొమ్మనవసరమైనప్పుడు రంగూను 17 వగోడావీధికి టెలిగ్రాముయిమ్ము పంపెదను. మనము మరల భార్యాభర్తలుగ కలిసికొనరాదు ఈలోపున కోర్టువ్యవహారము ముగించుము నాస్నేహితులు రాగలరు త్వరలోపొమ్ము" అనినది.

"త్వరలో పొమ్మనక్కరలేదు చేయు'మని, నళిని భర్త చంద్రనాథ్ వెడలిపోయినాడు.

# ఆనందభవనము

## పందొమ్మిదవ ప్రకరణము.

## చిత్రకారుని లేఖ.

మధ్యాహ్నము నాల్గుగంటలైయుండెను. నళిని క్షితీశులుహా టలు నంటియున్న యుద్యానవనములో నొక చెట్టుక్రింద కూర్చుండి యున్నారు. నళిని యిట్లనినది—

"క్షితీశా! నాజీవితమింతవరకు దుఃఖమయము. నాచిత్తమున శాంతిలేదు. హృదయమున నిరంతరమావేదనయే. ఇంతవఱకు సౌఖ్య మనునదెరుగను. ఇకనైన నాజీవితము సుఖప్రదమైయుండునో-యుండ దో గ్రహింపజాలకున్నాను."

"నేను నిన్ను వివాహముచేసికొనినను నీకుసౌఖ్యముకలుగదా? నీకు కిడరుపూరులోని ఆనందభవన మానందదాయకముగ నుండదని తలంతువా?"

"నిజముచెప్పుదునా? క్షితీశా! నాకు భయమగుచున్నది. నీవు పెండ్లి చేసికొనవేమోయని—"

"ఛీ! అట్టితలంపులు మానుము. నాకిటనుండుట కిష్టములేదు. రమ్ము. కలకత్తాకుపోయి, వివాహముచేసికొందము"

ఆమె ముఖమానంద వికసితమైనది. క్షితీశుని కరపల్లవము నా మె ముద్దిడుకొనినది. వారిచర్యల గమనించుచు. మాటలనంతసేపును వెనుకగా పొంచుండి వినుచున్న జగన్మోహనఛటర్జి ముందుకు వెళ్లి "ఓహో! మీరిటనున్నారా? ఇంతవరకు మీకొఱకే వెదకుచు, విసిగి

పోయినాను. మధుసూదనముఖర్జీ మనకై వేచియున్నాడు. కారులో రంగూనుకు పోవుదమనుచున్నాడు" అనినాడు.

"మిత్రమా! జగన్మోహన్ సంతోషకరమగువార్త. నళిని నాకు భార్య కాబోవుచున్నది.''

''మిమ్మభినందించుచున్నా" నని జగన్మోహని ఛటర్జీనవ్వినాడు ముప్వురును వీధిలోనికిబోయినారు. వారు కారులో కూర్చుండినారు. క్షితీశుడు సిగరెట్ ప్యాకెట్ కొనుటకై వెడలినాడు–నళిని ఆ యవకాశము పురస్కరించుకొని యిట్లనినది—

"నేడొక దరిద్రుడు—మీరియిర్వురును యెరుగుదురతనిని–వచ్చి నన్నుచాల నిర్బంధించినాడు"

"చంద్రనాథ్ కాదుగదా?" అనినాడు విలాసబాబు.

"కొంపమునిగినది. అతడు మనల నాశముచేయగలడు? అతనికి హరికృష్ణ భవనరహస్యము—"

"అతడు ఋజువుచేయలేడు. క్షితీశుడు— చంద్రనాథ్ కలిసికొనకుండ చూడవలెను. ప్రస్తుతమతని నోరుకట్టి పంపినాను–ఆర్టిస్టుమహేంద్రుని నోరుమూయలేదా? నాభర్త—" అని నళిని పూర్తిచేయకుండగనే, క్షితీశుడు "వచ్చినా" డనినాడు.

తమ సంభాషణమునతడు వినినాడేమోయని నళినీవిలాసబాబులు కంగారు పడినారు. "ఉలికిపడినాను. మనము కలకత్తాకు పోవనుద్దేశించి నామని మధుసూదన బాబుతో చెప్పుచున్నా" ననినది నళిని—

ఇంతలో హోటలు నౌకరువచ్చి యొకకవరును క్షితీశున కొసగినాడు. అది మహేంద్రుడు వ్రాసినది. అందిట్లున్నది.

"డియర్ క్షితీశ్! నళినితో హాయిగ కాలము గడపుచున్నావని తలంతును. ఆమెనుగూర్చి నేను చెప్పినది మరువవలదు. ఇదివరలో నామెపై జెప్పినది నీకు కోపము కలిగించి యున్నచో క్షమింపగోరెదను.

నాకొక విషయము చాలబాధాకరముగ నున్నది. మూడువారములనుండి సుహాసిని కనబడుటలేదు. పోలీసులకు రిపోర్టు చేసినాను. పత్రికలలో ప్రచురించినాను. లాభముకలుగలేదు. నగరమెల్లెడల వెదకినాను. ఆమె యెవరితోనైన పారిపోయియుండు ననుటకునీలులేదు. ప్రేమనుగూర్చి ఆమె తాపత్రయ పడుటలేదని నాకు తెలియును. ఎవరైననామె నాపదల ఘటించియుండుదురేమో. దయయుంచి, కర్తవ్యముపదేశింప గోరెదను. ఆమెనీకు కూడపరిచితకదా!

ఇట్లు
మహేంద్రనాధ్.

లేఖ యతనికాశ్చర్యము కలిగించినది—

# ఆనందభవనము

## ఇరువదియవ ప్రకరణము

## భయంకర ప్రతీకారము

"మహేంద్రా! నీవేల నట్లు మూర్తీభవించిన విషాదము వలె నున్నావు? నేడు నావివాహము జరుగుదినముగదా! నీవేల సంతోష ముగనుండవు?"

"నాముఖమెట్టి భావము ప్రకటించుచున్నదో నేనెట్లు చెప్ప గలను?"

"నీకింకను నళినిపై కోపమేనా? ఆమెచేసిన అపరాధమేదో చెప్పరాదా?"

"క్షితీశా! ఈనడుమనే నేనుకొంత సూచించినాను. అదిగాక నీవు పిలచినందున నేనే నిటకువచ్చినాను. లేనిచో రాకపోయియుందును."

"దయయుంచి, నళిని విషయమై నాతోనికముందేమియు చెప్ప వలదు."

నళిని, క్షితీశుని హృదయము నెంతగాఢముగా వశీకృతమొన రించినదో మహేంద్రునకు బోధపడినది. ఆమెను గూర్చి చెప్పబూనుట తాను త్రవ్వుకొన్న గోతిలో తానేపడుటయనికూడ యతడు గ్రహించి నాడు. మహేంద్రునిముఖము విన్నదనము వహించుట గమనించి, క్షితీశుడతని చేయిపట్టుకొని, "మహేంద్రా! క్షమింపుము. నళినిపై నాకుగల గాఢానురాగ మామెకు వ్యతిరేకముగ నేమాట వినినను,

క్రోధము కలిగించును. అందులో నేడు పెండ్లిరోజుగదా! సంతోషముగ కాలము గడవుద''మనినాడు.

,,క్షితీశా! క్షమించుటకేమున్నది నీకీవివాహము తప్పక సౌఖ్య ప్రదము కాగలదని యాశింతును. నీయెడల నాకుగల భ్రాతృభావముచం చలము.''

నౌకరు జయరాం లెమొనేడ్ గ్లాసులందుంచి, యీాయగా, నిరువురును త్రాగినారు.

,,ఎవరు వచ్చినను నెలరోజులవఱకు కన్పించనని చెప్పు''మని జయరాముతో జెప్పి, క్షితీశుడు ఏ హేంద్రునితో దేవాలయమునకు బోయినాడు నళినికూడ వచ్చియున్నది. బ్రాహ్మణులంతకుముందుగనే వచ్చియున్నారు. నళినీ క్షితీశుల వివాహమునకై బ్రాహ్మణులు మంత్రముల జదువ సాగినారు.

ఒకగంటాయైనది. పదునేడేండ్ల యువతి—మాసిపోయిన చీర ధరించియున్నది—కుంతలములు సంస్కారహీనములై, జడలు గట్టి యున్నవి. నీరసముగనున్నది వచ్చి, ఆనందభవన ద్వారముకడనున్న జయరాముని జూచి, ''క్షితీశచంద్రుడున్నాడా?'' యనియడిగినది.

''ఎందులకు?''

''అత్యవసరముగ మాట్లాడవలసియున్నది. అదియాతని మేలు కొఱకే''

''అమ్మాయీ! క్షితీశబాబు కలకత్తాలోని కాళికాలయమున నుండును. నేడతని వివాహముగదా!''

''వివాహమా?—నళిననే పెండ్లిచేసికొనుచున్నాడా?''

''అవును—''

''కాళికాలయమునకా? అయ్యో! ఈపాటికి వివాహమైపోయి యుండునా?'' యని వెడలిపోయినది. కాళికాలయమునుజేరి, పూజారిని

కలిసికొని, ఆయువతి "నేడిట క్షితీశచంద్రుడను జమీందారు వివాహము జరుగునా?" అని యడిగినది.

"వివాహము జరిగినది వధూవరులు మిత్రులతో పావుగంటకు పూర్వమే వెడలిపోయినారు."

"ఎచ్చటికి వెళ్ళినారు?"

"అమ్మా! ఆవిషయము వారుచెప్పకు లేదు. నేనడుగను లేదు"

ఆమె—సుహాసిని. పూజారిపలుకుల నాకర్ణించి, యొకదీర్ఘ నిశ్వాసమువిడిచి, మరల వెనుదిరిగి వెడలిపోయినది. మూడునెలలు తగిన యాహారములేక—నిద్రలేక—మెడపై బాకుపోటువలననైన పెద్దగాయముతో బాధపడి సుహాసిని కృశించిపోయి, ఆనవాలుపట్టుటకు కూడ వీలులేని స్థితిలోనున్నది.

ఆనాడు ఎంతో ప్రేమయున్నట్లు నటించిన నీలచరణునిచే నవద్వీప గ్రామము బహిఃప్రదేశమున తోటలోని బంగాళాలో స్మృతిహీనయై పడియుండిన సుహాసిని కొంతసేపటికి తెలివొంది, తనప్రక్కనొక పరిచారికనుగాంచినది. ఆమె మెడపై బాకుపోటువలన గాయమైనట్లు—దానికి బాండేజీ కట్టినట్లు గ్రహించినది. తానెచటనున్నదో యామె గ్రహింపజాలక మూడు నెలలుగడపినది. తనపైనొక స్త్రీయును పురుషుడును కాపుగానుండుట—వారు తానడిగిన ప్రశ్నలకు సమాధానము చెప్పక, నిరంతరము బంధించియుంచుట మిక్కిలి బాధాకరముగ తోచినది. ఒకనాడామె గదిలోకూర్చుండి, పరిచారికగాని, పరిచారకుడుగాని లేరనిగ్రహించి, మెల్లగాలేచినది. తనదుస్తులు చినిగిపోయియుండుటచే-నాగదిలో నొకమూలనున్న పరిచారికదుస్తులచూచినది. తలుపు పావల బంధింపబడియుండలేదు. తనయదృష్టమునకు సంతసించి, సుహాసిని, ఆ పరిచారిక చీరధరించి, ఆబంగాళానుండి యావలకువచ్చి, నడచి నవద్వీపము చేరినది. అటనుండి కలకత్తాలోని తనయింటికిపోయి, కిడరుపూరు

లోనిక్షితీశుని ఆనందభవనమునకు వెళ్ళినది. ఆతడు నళినిని వివాహమాడి నాడని తెలిసికొన్నది. తానటబంధితయై యున్నపుడొక నూత్న రహస్యము నెఱింగినది, కాని ఆమెవచ్చి, క్షితీశుని కలిసికొనుట కొకింత యాలస్యమైనది. దేవాలయమునకూడ నతనిని చూచునవకాశము చిక్కలేదు. పాపమామె కాశాభంగమైనది. ఆమె మానసము సహస్రభిన్నమైనది. తన జీవితలక్ష్యము తప్పిపోయినది. కాని తగినయదనుకై వేచి, భయంకర ప్రతీకారమొనరింప, సుహాసిని దృఢముగ నిశ్చయించుకొనినది.

---

# ఆ న ం ద భ వ న ము

## ఇ రు వ ది యొ క ట వ ప్ర క ర ణ ము.

## స్టు డి యో లో

క్షితీశచంద్రుడు ఆనందభవనమున తనగదిలో గూర్చుండి, తన సోదరునకు నళిని వ్రాసినలేఖల జదువుచు "వీనిని కాల్చివేయుదునా" యనుకొనినాడు. మఱల ,,వీని నుంచుటయే మంచి"దని తలంచినాడు నళిని యెవరో స్నేహితురాలిని చూడ నరిగినందున నతడొక్కడే యిం టనున్నాడు. నౌకరువచ్చి యొక యుత్తరమిచ్చినాడు. అందిట్లున్నది—

"క్షితీశబాబూ! చాల ముఖ్యమైన విషయమునుగూర్చి నీతో మాట్లాడవలసియున్నది. ఆవిషయము లేఖలో వ్రాయుట కేవలమను చితము. దయయుంచి సాధ్యమైనంత త్వరలో నన్ను కలిసికొన గోరు దును. ఈవిషయము రహస్యముగనుంచవలెను. నీభార్య నళినికైన తెలియనీయరాదు. సుహాసిని"

,,ప్రియా! ఎవరో స్త్రీ నీకు లేఖవ్రాసినదే. నన్ను చూడనీయ వా?" యని యంతకుమున్నే కుర్చీవెనుకనిలిచి, ఆయుత్తరములోని యంశముల జదువుటలో విఫలమైన నళిని పలికినది.

,,నళినీ! ఇది చూపరానియుత్తరము. నీకు సంబంధించిన విష యముకాదు."

ఆమెకాసమాధాన మాశాభంగము కలిగించినది. పరిచారిక యింతలో వచ్చి ,,భోజనము సిద్ధమైన"దనగా, నతడులేచి, నవ్వుచు నామెతో భోజనశాలకు బోయినాడు.

ఆనాడే సుహాసిని మహేంద్రనిస్టుడియోకువెళ్ళినది. "ఇన్నాళ్లు నేమైతివి?" వని, "మెడపై నాగాయమే"మని, మహేంద్రుడెన్నో విధముల ప్రశ్నించినను నామెనిజము చెప్పలేదు. ఆమె లేనందున యసంపూర్తిగనుంచిన చిత్రమునతడు మఱలనారంభించినాడు. ఆగాయ మెందులకైనదో యదిచెప్పక దాచినదని గ్రహించినాడు. మధ్యాహ్నమతడేదో పనిపై నెటకోవెల్లినాడు. ఇన్నాళ్ళును మహేంద్రుడేమి చేసినాడని యామె చిత్రములఁచూచినది. నళిని చిత్రమెంతో చక్కగ రచింపబడియున్నది. "వీరిరువురకు నేదోసంబంధముండి తీరవలె"నని తలపోసినది. ఈనిగూఢరహస్యమును భేదించవలెను. నేను మనసార ప్రేమించిన క్షితీశుని తానాకర్షించిన యీముష్టురాలిపై నాపగ నెన్నటికైన తీర్చుకొందు" నని పండ్లు పటపటకొరికినది. ఆమెనేత్రము లశ్రుజలమయములైనవి.

సుహాసిని యతని డ్రాయరులో నళినినిగూర్చినదేమైన లభించునేమోయని వెదకినది. అడుగున నొకవార్తాపత్రిక—చాల సంవత్సరములకు పూర్వము ప్రచురితమైనది కన్పించినది. "హరికృష్ణభవన రహస్య"మని పెద్దయక్కరములతో నొకపుటలోనున్నది. ఆవృత్తాంతము విచిత్రముగనుండి తనకనసరమైనదగుటచే, నాపత్రిక ప్రకటితమైన తేదీని—అవృత్తాంతమును తననోట్ బుక్కులో వ్రాసికొనినది.

# ఆనందభవనము

## ఇరువదిరెండవ ప్రకరణము

## వజ్రహారము

చంద్రనాథుడు నళినికిని తనకును విడాకు (*Divora*) లిప్పించుమని కోర్టుకువ్రాసికొనిన అర్జీ విచారణకువచ్చినది. ఆమెపేరు ఉదహరింపబడక "మిసెస్ చంద్రనాథ్" అనిమాత్రమే పేర్కొనబడినది. ఒక్కసారిమాత్రము 'నళిని ఆమెపే' రని చంద్రనాథుడే కోర్టులో చెప్పినాడు. జడ్జి, ఆయర్జీనంగీకరించి, విడుదలకంగీకరించినాడు. నళిని పరిచారిక కోర్టులోహాజరై జరిగినదంతయుచూచినది. విచారణనంతరము చంద్రనాథు డామెను బిలిచి, "నీ యజమానురాలు నళిని నాకు రు 4700 యీయవలసియున్నది. రేపే ఆసొమ్ము నీయవలెనని చెప్పుము నేను రతన్‌సర్కారువీధిలో రెండవనెంబరు సౌధముపై తనకై వేచి యుందునని చెప్పుము. రానిచో నేనే ఆనందభవనమునకు వత్తు"నని నాడు. ఆమె యతనినటకు రావలదని హెచ్చరించి వెడలిపోయినది.

మరునాటి సాయంకాలమూడుగంటలకు చంద్రనాథుడు నళిని రాకకయి తనగదిలో కనిపెట్టుకొని యున్నాడు. క్షణమొకయుగమువలె తోచినదాతనికి. నళినివచ్చినది. "అబ్బా! వీలేచిక్కినదికా" దనినది.

"నీవు చెప్పినట్లు చేసినాను. నాకీయవలసినసొమ్ముతెచ్చితివా"

"లేదు"

"మరెందులకు వచ్చితివి?"

"నే చెప్పినది వినవేల? నా భర్తనింత త్వరలోనే యడిగినచో ననుమానపడును. ఏడువందల రూపాయల దెచ్చినాను. కావలెనా? వలదా?

"ఎందుకు. ఏడువందలు, ఏడ్చుటకా? రెండువేలరూప్యములతి జరుగురుగా కావలెను."

"లేవు. వీనిని స్వీకరింతువా లేదా?"

చంద్రనాథుడు కోపాతిరేకమున నామె జేతిలోని ఏడువందల రూపాయలనోట్లను లాగికొని, "చాలవు. నీవీయగలవు. నాకుమిగిలిన ధనమిచ్చితీరవలె"ననినాడు

"సరసము బాగున్నది. లేవు. నేను మరేమియు గొనిరాలేదు."

"ఆవజ్రిహార మిమ్ము తెమ్ము."

"అమ్మో! నాభర్త నన్ను బ్రతుకనిచ్చునా? పోయినదని చెప్పినచో పోలీసుకు రిపోర్టుచేయును."

"ఛీ. ఛీ. తెలివితక్కువ మాటలెందుల?" కని చంద్రనాథుడు బలిమినా హారమును దీసికొనబోయినాడు. ఆమె చేతులడ్డు పెట్టినది. లబ లబలాడినది కాని, అబలయగుట నతనికే జయము కల్గినది.

"హారమిచ్చెదవా? పోలీసురిపోర్టుచేయుదునా?" యనినళిని కోపముతో ప్రశ్నించినది.

"చేసికొనుము. మనమిర్వురము కోర్టుకు పోవుటమంచిదే."

"సరే ఈపరాభవానలము నన్ను నిరంతరముదహించును. నీకిక దమ్మిడీయైన నీయను."

"ఈయనప్పుడు చూచెదను. ఆలస్యమైనదని నీకొర్తమగడు కోపించును. పొమ్ము."

నళిని ఆపాదమస్తకము క్రోధాగ్ని చే దహింపబడుచున్నను, అతనినేమియు చేయజాలక విసవిస నడచిపోయినది.

# ఆ న ం ద భ వ న ము

## ఇ రు వ ది మూ డ వ ప్ర క ర ణ ము.

## చేతినుండి ఎగిరిపోయినపిట్ట.

---

కిడరుప్వారు ఆనందభవనములో నివసించుట నళిని కిష్టములేదు తనమిత్రులకు దూరమైతినను చింతయామెను బాధింపసాగినది అందు చే మరల రంగూనుపోయి కొలదిమాసములట గడపుదముని క్షితీశుని తోచెప్పినది అతడు సమ్మతించినాడు. ఇర్వురును రంగూనుకుబోయి నారు. నియోకోములవిలాస్ హోటలు మేడపైనొక గది యద్దెకుదీసి కొనినారు. పదునైదు దినములు గడచినవి ఒకనాటి యుదయమున నా మె యెటకో వెళ్ళినది. క్షితీశుడొక్కడే గదిలోకూర్చుండి, యప్పుడే వచ్చిన యుత్తరముల చదువుకొనుచున్నాడు, అందులో నొకయుత్తర మున నిట్లున్నది—

"1908వ సం॥రము ఆగస్టు 10వ తేదినాటి "రంగూను టైమ్సు పత్రిక చూచినచో నీకొక వింతవార్త కన్పించును.

సుహాసిని."

"ఈమె యిదివరలో నొకసారి కలిసికొనుమని వ్రాసినపుడు నేను వెళ్ళలేదు. మరల నీలేఖ. సరే ఆపత్రికలో నేమున్నదోచూత" మని, దుస్తులధరించి, నౌకరుతో నేనరగంటలోవత్తు నని నళినితో చె ప్పు మని, బయలుదేరినాడు.

క్షితీశుడు ప్రైమ్సు పత్రికాకార్యాలయమున్న హార్బరు వీథి చేరినంతనే, ఆతనికి తెలియకుండ యొక నలుబదివర్షముల ప్రాయముగల మనుజుడొకడు క్షితీశునను సరించి పోసాగినాడు. ఆపత్రికాకార్యాలయములోనికిపోయి, గుమస్తానడిగి, ఆగస్టు 10వ తేదీ 1908 సం॥ రము నాటి పత్రిక చదువు చుండగా, నతనికి తెలియకుండవచ్చిన యతడును మరియిర్వురును కొంచెముదూరమునుండి చూచుచున్నారు. ఒకడు తనజేబులోని ఫోటోతీసి "అతడే. నిస్సందేహముగనతడే. ఈసారి మనల తప్పించుకొని పోజాలడు అతనిన రెస్టు చేయుద" మనినాడు.

ముప్వురు నతనిని సమీపించినారు. ఆపత్రికలోని హరికృష్ణభవనరహస్యము నామూలాగ్రముగ చదువుచుండగనే క్షితీశున బుజముపై జేయివైచి, ఒకడు "అయ్యా! నళినిని పెండ్లిచేసికొన్న జమీందారుగారు మీరేనా?" అనినాడు.

"అవును. ఏమి? మీరెవ్వరో దయయుంచి చెప్పెదరా?"

"నేను డిటెక్టివు సార్జెంటును. నాపేరు విల్కిన్సు. మీపై నరెస్టువారంటున్నది దయయుంచి, పోలీసు స్టేషనుకు రండు"

క్షితీశుడాశ్చర్యముతో "ఏమి? నేనేమి యపరాధమొనర్చినా?" నని యడిగినాడు.

"నలుడు. ప్రశ్నలడిగి ప్రయోజనములేదు. మర్యాదిగా స్టేషనుకువచ్చి తెలిసికొనుట యుక్తము"

క్షితీశుడు నిర్ఘాంతుడైనాడు మారుమాటాడక, అతడు ఆడిటెక్టివు ఆఫీసర్లి కారులోనెక్కినాడు. కారుసిటీపోలీసుస్టేషను కడనాగినది, చీఫ్ యిన్సెస్పెక్టరు కూర్చుండి, నాగితముకట్టవిప్పి, ఫొటోగాఫు చేబట్టి ముద్దాయి యాతడేయని గ్రహించి, ప్రశ్నల వర్షము కురిపించినారు

♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦

ఆనాటిమధ్యాహ్నమే సార్జెంటు విల్కిన్సు నియోగోమలవిలాస్ హోటలుకువచ్చి, 213 నెం॥ గదిలోని నళిని ఉన్నదాయని యడిగినాడు.

హోటలు మేనేజరు "ఆమె 11-30 కు వచ్చి, బిల్లుయిచ్చి యీకవరు నా మెభర్తకిమ్మని వెడలిపోయిన"దని, ఆకవరును సార్జెంటుకిచ్చినాడు. అందులో నామె చిరునామాయుండునని, సార్జెంటాశతో చూచినాడు! ఒకతెల్లకాగితపుముక్క యున్నది. "ఓహో! ఈమె జరిగినది గ్రహించి, తగువిధమున జాగ్రతపడిన" దనుకొనినాడు ఇంతలో తనయనుచరులుకూడ వచ్చినారు. సార్జెంటు విల్కిన్సు "పక్షి ఎగిరిపోయినది- ఈకేసు చాలనిగూఢమగనున్నది. ఆమెను చాలత్వరితముగ నరెస్టుచేయవలెను. నేనుతలచినట్లామె నళినీఆస్టేయైనచో—నాలుగైదు హత్యారహస్యములు బోధపడును. ఆస్టేయనుపేరుతో నిదివరకు వ్యవహరించినది. రండు. రేపటినుండి విశ్వప్రయత్నమొనరించి, ఆమెను బంధింతు" మనినాడు.

♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦

నాల్గు నెలలు గడచినవి. సార్జెంటు విల్కిన్సు విశ్వప్రయత్నములు చేసినను నళిని దొరకలేదు. ఆమె మోరాక్కోనులో నొకహోటలులో బసచేసియుండెను. విలాసబాబు వచ్చినాడని పరిచారిక చెప్పినది. ఆమె మందహాస వికసితవదనయై, యతనిని కలిసికొన్నది. నళిని యిట్లనినది

"నేనిట మారుపేరుతో మెలగుచున్నాను. గదిదాటి యీవలకు బోవుటయేలేదు నీవెప్పుడువచ్చితివి? ఏమైన విశేషములున్నవా?"

"ఓ! లేకేమి? శశిపాదబెనర్జి అరెస్టయినాడు"

"ఏమి? ఎప్పు" డని నళిని యానందముతో ప్రశ్నించినది.

"వారముదినముల క్రితము అరెస్టుచేయబడినాడు. మేమిరువురము పదునైదుదినములకుపూర్వము ఇన్సెయినునగరములో కలిసికొన్నారము. అతనిని మూడవనాటికి రంగూనురమ్మనిచెప్పి, నేనుముందుగనే వచ్చినాను. అతడు రైలుదిగినంతనే రంగూనుస్టేషనులో సార్జెం

టు విల్క్సు అరెస్టుచేసినాడు"

"పోలీసులకు నీవే రిపోర్టుచేసినావా?"

"అవును"

"నేరమేమి?"

"క్షితీశునిపై నారోపింపబడిన యపరాధములో పాల్గొన్నాడని"

"శిక్ష—?"

"నేడే శశిపాదునకు 10 సంIIరములకఠినశిక్షము విధించినారు. మాండలే చెరసాలకతడు గొనిపోబడును—"

"విలాసబాబూ! మనమిక హాయిగనుండవచ్చును. క్షితీశునకు పదునైదువత్సరముల కఠినశిక్ష—శశిపాదునకు పదివత్సరములు—మనము మిగిలినకార్యము పూర్తిచేసి, స్వర్గసౌఖ్యము లనుభవింతము"

నళిని యిట్లుపలికి, విలాసబాబును ముద్దుపెట్టుకొనినది. కాని తానొనర్చుచున్న యాకార్యములకు భగవానుడెట్టి కఠినశిక్షవిధించునో యను పాపభీతి కపుడపుడా మెలోను గాకపోవుటలేదు.

# ఆనందభవనము

## ఇరువది నాల్గవ ప్రకరణము

## సత్యానందస్వామి.

"సత్యానందస్వామి యెచటనున్నారు?"

"మఠములోనున్నారు. ఇప్పుడే వచ్చెదరు"

సుహాసిని కొలది దినములకుపూర్వమే రిపన్‌స్క్వేరుకడ తనతో నీలచరణుడనని చెప్పుకొనుచు, ప్రేమనటించినవానినిచూచినది. ఆమె యతనిని మెల్లగా ననుసరించినది. ఆతడు చాలవీధులగడచి, హేమంత సర్కారువీధిలోని 72వ నెంబరుసౌధములోనికిబోయి తలుపుల బంధించుకొనినాడు. గోడపై ,,సత్యానందస్వామి—బౌద్ధప్రచారకుడు"అని యున్నది. తరువాత నామె యింక్వాయిరీచేసి, నీలచరణుడు—సత్యానందస్వామి యొక్క రేయని గ్రహించినది.

సుహాసిని హాలులో కూర్చుండినది. స్వామి యీవలకువచ్చి, ఆమెనుజూచి నిశ్చేష్టుడై, "నీవా—నీవు వచ్చినావని తెలియదు" అనినాడు. స్వామి యిటునటు పారిపోవుటకు ఏ లేమైన యున్నదేమోయని చూచినాడు. ఆమె ,,సత్యానందస్వామి హంతకుడని ప్రపంచమునకు తెలియదుగదా!" అనినది—

,,హంతకుడనా? ఏవరిని హత్యచేసినాను?"

,,స్వామీ! నేను నీకేమి యపకారము సలిపినానని. నీలచరణుడనని మారుపేరుతో లేసిప్రేమనటించి, నన్ను చంపబూనినావు?"

«సుహాసినీ! నేను నిన్ను హత్యగావింప బ్రయత్నింపలేదు»

"స్వామిజీ! అసత్యములెందులకు? నీదుష్టస్వభావము నాకుపూర్తిగా యవగతమైనది. నాప్రశ్నలకు సమత్తరము లీయనిచో నిన్ను పోలీసుల కప్పగింతును. లెమర్ క్రిష్‌లో మత్తుగుందుకలిపి, నన్ను స్మృతిహీనగా జేసిన ధన్యుడవు. నీకుసాయముచేసిన దౌర్భాగ్యుడెవరు?"

"చెప్పను—"

"ఎందులకు చెప్పవో చూచెదను. నీవిప్పుడే అరెస్టగుదువని గ్రహింపుము. కొన్ని నెలలకు పూర్వము రైలుపట్టాలపై మీాచేనొకమనుజుడు విడువబడి,చనిపోయినాడు. పోలీసులాచోకీతీయుచున్నారు. చెప్పుము. క్షితీశచంద్రుడెటనున్నాడు."

«నాకు తెలియ»దనినాడు సత్యానందస్వామి.

"నన్ను కూడ చంపెదవా? చంపుము. నిజముచెప్పినచో నీరహస్యముల పోలీసులకు దెల్పను."

"అట్లయినవినుము. క్షితీశుడు తన్ను వివాహముచేసికొనుటకు నీవేమార్గమున నిరోధముగ నుంటివని— నీయెడమత్సర గ్రస్తమై యున్న నళిని—ప్రేరేపణచే నేనును-శశిపాదబెనర్జీయును, నీకానాడట్టి విపత్తు ఘటించినారము. నేనామె కుందరశిష్యుడను. నారహస్యమొండామెకు తెలియును."

"నీవలెనే పాపము సుహేంద్రుడుకూడ ఆమెకుదాసుడు"

«అయ్యో! నీకన్నియు తెలియునే!

«అయితే క్షితీశుడీయధ్య నెచటనున్నాడో తెలియుటలేదు. ఆతడెటనున్నాడో చెప్పుము."

«నిజముగ నాకు తెలియదు. అతడు నళినిని వివాహమాడినపిదప నీకేల యీాయనవసరతాపత్రయము?" సుహాసిని యిట్లనినది—

«రంగూనులో నెప్పుడో హరికృష్ణ భవనమున జరిగిన హత్యా

పరాధము నేడుమఱల పోలీసుల చేతిలోనున్నది. విచారణ యీమధ్యనే ఆరంభమైనది. నేనంతయు పోలీసులకీవరకే చెప్పినాను. రంగూనులో పోలీసువారు నళినికొరకు వెదకుచున్నారు. నీవు తప్పించుకొని పోజాలవు.”

“అట్లయిన నిది నీకుతంత్రమా? నీవేనాయంతము చూడగలదాన”వని, కోపోదగ్రుడై సత్యానందస్వామి సుహాసిని కంఠమును బలముగొలది నులిమివేయసాగినాడు ఆమె సాయముకొఱకు కేకలిడినను ప్రయోజనము లేకపోయినది. సత్యానందస్వామి లోనికిబోయి, యొక చిన్న లాటీకర్రతెచ్చి సుహాసిని నెత్తిపై నొకదెబ్బకొట్టినాడు, ఆమె చైతన్యము గోల్పోయి ముద్దవలె క్రిందపడిపోయినది వెంటనే యతడుతన దుస్తులను ధనమును సూట్‌కేసునందుంచి, నౌకరుతో నతిజరూరుపనిపై పోవుచున్నానని చెప్పి వెడలిపోయినాడు. సుహాసినికి నాలుగైదు గంటలవరకు తెలివిరాలేదు. ఆమె మెల్లగాలేచి, కర్తవ్యమాలోచించుకొనుచు వెడలిపోయినది.

సత్యానందస్వామి మఠములోని తనయుద్యోగమున కాకస్మికముగ రాజీనామాయిచ్చి వెడలిపోయినాడనువార్త సాయంకాలమగుసరికెల్లెడల వ్యాపించినది.

# ఆనందభవనము

## ఇరువదియైదవ ప్రకరణము

## నళినిపైనొకకన్ను

"మనకు అతడు మరణించినట్లు సర్టిఫికేటున్న చాలును"

"ఇదిగో ఆసర్టిఫీకేటు తెచ్చినాను"

"ఏదీ? ఎట్లు తెచ్చినావు?"

"అదృష్టమువలన బెన్నయినులో నొకబెంగాలీ హోటలులో చనిపోయినాడని, ఆతడెవరో తెలియుటలేదని పత్రికలందు ప్రచురింవబడినవి. వెంటటనే విలాసబాబా నగరమునకుబోయి, ఆచనిపోయినది క్షితీశచంద్రుడని మున్సిపలు ఆఫీసులో చెప్పి సర్టిఫికేటు తెచ్చిపోయినాడు"

"బాగున్నది కాని మాకనుకూలముగ క్షితీశుని మరణశాసనమమలునందుంచి, ఆయాస్తికి నీవేయధికారిణివని, నిరూపించుటకు నాకిచ్చెదు ప్రతిఫలమెంత?"

"పదివేలరూపాయ"లన్నది నళిని.

వకీలు కైలాసనాథముఖర్జితో నామెమాట్లాడుచున్నది. కైలాసనాథముఖర్జీ యిట్లనినాడు—

"ఆచనిపోయిన క్షితీశుడు మరల వచ్చినచో మనయుందరి కొంపలు మునుగును"

"ఎందులకు భయపడవలెను పదునైదు వత్సరములు మాండలే జెయిలులలోనుండి, క్షితీశుడు సజీవుడై రాగలుగుట కల్ల యీవరణశా

సనము ననుసరించి జమీందారీయును, మిగిలినయాస్తి రొఖము నన్ని యు నాస్వాధీనమే యగునుగదా!"

"అవును, మహేంద్రునివలన మనకేమియు నపకారము జరుగదుగదా!"

"అతనివలన నేయపకారమును జరుగదు. అతనివలననే కాదు-సత్యానందస్వామివలన కూడజరుగదు ఆతడు దేశాంతరము వెడలిపోయినాడు బొంబాయిలో గ్రాండ్ నేషనల్ హోటలులోనుండును అచ్చటికి కొంతసొమ్ము పంపుమనినాడు."

"రేపే తగిన చర్య గైకొందు"నని వకీలు కైలాసనాథముఖర్జీ పలికినాడు నళిని యీావలకువచ్చి వెడలిపోయినది ఆమెవెనుక ముప్పది వత్సరములు ప్రాయముగల యువతియనుసరించి పోయినది నళిని వాటర్లూ వీధిలోనున్న తనయింటికి బోయినది ఆయువతి తలపంకించి వెడలి పోయినది.

# ఆనందభవనము

## ఇరువదియాఱవప్రకరణము.

### మాంఛలేచెఱసాలలో

సముద్రతరంగములఘోష నాలకించుచు నాలోచనామగ్నుడై యొకఖైదీ కూర్చుండినాడు. అడవిలోనివృక్షముల దినమంతయు కొట్టి, నలసట మిక్కుటముకాగా నయిదుగంటలకుగొడ్డలిని ప్రక్కనుంచియతిడు—తాను నిర్దోషియయ్యును కారణముగాపదునైదుసంవత్సరముల కఠిన కారాగారవాస శిక్షకు లోనైతినే యని విచారింపసాగినాడు. మూర్తీభవించిన నిరాశవలె కూర్చుండి హాయిగా-జమీందారువలె సుఖజీవిత పరమానధి నెరుంగ వలసినతాను దినమునకు పండ్రెండు గంటలు—హంతకులతో—బందిపోటు దొంగలలో కలిసిపనిచేయ వలసిన దురవస్థకెంతయు సంతాపించుచు, తనపూర్వకాలములో నా దురవస్థనుగూర్చియే చింతించుచు ండెను. అతడు క్షితీశచంద్రుడు అతని నేత్రముల యెదుట రంగూనులోని యా దృశ్యము—తన్నరెస్టుచేయుట తానెన్నడు పేరైనవిననివానిని హత్యచేసినట్లునేరము మోపబడుట—జడ్జీ15సం॥రములు కఠినశిక్షవిధించుట—తాండవించినది.

తన్నుప్రేమించిన నళిని యేమైనదో—తనకొరకెంతగాపలపించినదో—బెంగగొనినదోయని క్షితీశుడావేదన మందినాడు. ఖైదులోనుండితానామెకు లేఖలవ్రాయుట జైలుఆజ్ఞల నుల్లంఘించుట యగును ఆమెతనకై రెండుమూడుసంవత్సరములు చూచి తానుమృతినొందితినని

యనుమానించి, యెవరినైన వివాహము చేసుకొనునేమోయనియొకసారి తలపోసినాడు. ఆమెతనయందంతము నెరింగి యుత్తరము వ్రాయుటకతనిచిరునామా ఆమెకెట్లు తెలియును? ఓడనుండి కయిదీలను మాండలేలో దింపునపుడు వారినెంబర్లేకాని, పేళ్ళ నధికారులు మాండలేచెరసాలోద్యోగులకు తెలియజేయరు క్షితీశుడు 3198 నెంబరు ఖైదీఅతడు నళినిని తానిక చూచుటకల్ల యనుకొనినాడు రంగూనుసైమ్సు పత్రికలలో నేమున్నదో సాంతముగ చదువలేదేయనియొకమారుతలచినాడు సుహాసిని—తన్నుతిరస్కరణ.శుద్ధిగా ప్రేమించెనని గ్రహించియు తానామెను తిరస్కరించి నళినిని వివాహమాడినందున నీకష్టములు ప్రాప్తిల్లెననియొకమారు సంశయించినాడు పాపము సుహాసిని హృదయ మెంతగా నాకులపాటు నొందెనోయని, ఆమెను పెండ్లిచేసుకొనపోతినేయని విచారించుచుండ, నొకఖయిదీవచ్చి "రమ్ము.ఎనిమిదిగంటలైనది. తుపాకీప్రేలినది సైముకు సరిగా వెళ్ళనిచో పెనాల్టీతెలియునా?" యనినాడు, మెల్లగాలేచి గొడ్డలి బుజముపైవైచుకొని క్షితీశుడు వెడలినాడు

—

# ఆనందభవనము

## ఇరువదియేడవ ప్రకరణము

## సుహాసిని.

స్టుడియోలో కూర్చుండి, చిత్రకారుడు మహేంద్రనాథుడప్పుడే వచ్చిన 'వంగవాసి' వార్తాపత్రిక పుటల దిరుగవేయుచుండగా నొక చోట ముద్రితమైన వార్తను జూచి, నిర్విణ్ణుడైనాడు. అందిట్లున్నది.

"బెస్సెయిునలో మృతినొందిన జమీందారు క్షితీశచంద్రరాయిగారిరెండు లక్షలరూపాయల ఆస్తి సీల్డాయేస్టేటు, ఆనందభవనము- అతనిభార్య నళినికి చెందినది"

"ఆయ్యో! ఎంతపని నళినియే యతని మృతికి తప్పక కారణమైయుండును. ఆమె ప్రేమకుపాత్రమైన యిరువురు ముగ్గురీవరకే తమ ప్రాణముల గోల్పోయినారు. నేను—అశక్తుడను—కానిచో నీతనిమృత్యురహస్యము భేదించియుందునుగదా. ఎంతపని జరిగిన" దని యతడు తలపోయుచుండగా సుహాసిని వచ్చినది. చిత్రకారుడిట్లనినాడు—

"సుహాసినీ! క్షితీశునిగూర్చి యిపుడే యొకచెడువార్త వినినాను."

"ఏమని?"

"అతడు చనిపోయినాడని—అకస్మికముగ బర్మాలోని బెస్సెయిను నగరమున—"

"ఏమీ—క్షితీశుడు—చనిపోయి నా-డా" యనుచు సుహా

సిని స్మృతితప్పి క్రిందబడిపోయినది మహేంద్రుడు శైత్యోపచారముల సలుప, నామె తెలివొంది ,,నేను నక్కజాలను—ఆహంతకి నళిని చంపి యుండును. నేనుఋజువుచేయుదును. అతని నామెహత్యగావించినది.''

,,నీవెట్లు ఋజువుచేయుదువు? నళినీఆప్తేయెవరో—రంగూను లోని హరికృష్ణభవనమున జరిగిన—''

,,సుహాసినీ! ఇవన్నియు నీకెట్లు తెలియు?''నని మహేంద్రుడడిగి నాడు. ,,ఏమియును లే''దని, యామెచెప్పుట మానినది. ఆమె ,,ఆ దుష్టురాలు నళిని—నేను ప్రేమించినవానిని మభ్యపెట్టి వివాహము చేసికొని—చంపివేసినది. పగతీర్చుకొందు''ననినది. ఆయూర్థిని నళిని వశ పరచుకొనెనని మహేంద్రుడుచెప్పినాడు నళిని రహస్యముల నామె యెరింగినపుడు తనగుట్టుకూడ తెలిసియుండునని యాతడు భయపడి నాడు. సుహాసిని పాప మేడువసాగినది. ఆమెవిశాలనయనములుదుఃఖాశ్రుపూరితములైనవి. మహేంద్రుడామెనోదార్చి ,,అతని మృత్యురహస్యముభేదించుటలో నీకుతప్పకతోడ్పడుదును. విచారింపకు''మనినాడు. 'తలనొప్పిగానున్న'దని సుహాసిని కలతనొందిన చిత్తముతో నింటికివెడలి పోయినది.

# ఆ న ం ద భ వ న ము

## ఇరువది యెనిమిదవ ప్రకరణము.

## న ళి ని ర హ స్య ము

అనంతమైన సముద్రములో—చిన్ననావలో మువ్వురు పయన మొనరించుచున్నారు. వారికొక్క ఓడయైనను కనబడుటలేదు. ఆహార ములేదు. నిద్రలేదు. సముద్రపు ఉప్పునీరుత్రాగినందున—నాముగ్గురి లో నొకనికి మతిచెలించినది, వాని కరచరణముల బంధించి మిగిలిన యిర్వురు శిలాప్రతిమలవలె కూర్చుండినారు. ఆముగ్గురును మాండలే చెఱసాలనుండి తప్పించుకొన్న ఖైదీలు. ఎండవేడిమి మిక్కిలితీక్షణము గానున్నది కారాగారమునుండి తప్పించుకొన్న సంతోషము వారికి లేదు. తిండికిదూరమై వారు మృతినొందుటకంటె తమకు గత్యంతరము లేదని గ్రహించినారు. పాపము! వారిచేతులకు గొలుసులు విడిపోయి యున్నవి. ధరించిన బనీన్లపై నెంబర్లున్నవి. తెడ్డునుపయోగించుట—సంభాషించుట—ఏనగరమైన చేరుదమని ఆశించుట వారికి నిష్ప్రయో జనముగ తోచెను. ప్రాణములెప్పుడు పోవునోయనియే వారు తలపో యుచుండిరి. ఆరుదినములకుపూర్వము జైలుఅధికారులు క్షితీశుని-మఱి యిర్వురు ఖైదీలను సముద్రతీరమునున్న రాళ్ళను ఎన్నోమైళ్ళ దూర మునన్న యొకచోటునకు గొనిపోవ నాజ్ఞాపించిరి. వారివెంట వార్డరు లేను వారు గమ్యస్థానముచేరి, యొకనావ ఓడకప్తానుచే విడువబడి నది వారికంటబడినది, వెంటనే యానావనెక్కి తప్పించుకొని పారిపోవ

నిశ్చయించి, యాముప్పురును ముందుపయనమునర్చి నౌకలోనివారికి కానరాకుండ చిన్నగా నగుదర్పిమధ్యమునకు తెప్పతో త్రోసికొనిపోయిరి. మూండలేవారికి దృష్టికి దూరమైనంతనే స్వేచ్ఛలభించెనను నుత్సాహమినుమడించెను వారు లేనిశక్తి తెచ్చుకొని ఆరాత్రియంతయు పయనమొనరించిరి. చల్లనిగాలి వారిశ్రమ నసనయింపసాగినది గాని ఆకలియెట్లుతీరును? దప్పిక యెట్లుతీరును? తినుటకుగాని త్రాగుటకుగాని, యానావలో నేమియులేనందున నాస్త్రైదీలు నిస్పృహజెంది శయనించినారు.

తెల్లవారినది. ఆకటిబాధ సోర్చుకొనజాలక—నిరాశజెంది—తనయంతము సమీపించినదని గ్రహించి క్షితీశునిపక్క పరుండియున్న ఖైదీ ఆయాసపడుచు ,,క్షితీశా'' అనినాడు.

క్షితీశు పలికిపడి, యతనివంకతిరిగి ,,ఏమి? నన్నెట్లెరుగుదువు?'' యనినాడు.

,,ఎరుగుదును. అబ్బా! జ్వరబాధ దుర్భరముగనున్నది. దాహముచే నాలుక పిడచగట్టికొనిపోవుచున్నది ... నేను—చచ్చిపోవుదును దాపరికమేల? నన్నుగుర్తింపజాలవా?

,,నీవెవరవు. చెప్పుము మిత్రమా! దయయుంచి చెప్పుము—''

,,క్షితీశా! మధుసూదనముఖర్జీయను పేరుతో నీస్నేహమొనర్చినదినేనే—నానిజనామధేయము శశిపాదబెనర్జీ. నళినిని నదలి నీవు ఖైదులోనికెట్లువచ్చినావో గ్రహింపలేకపోతివా? ఇన్నాళ్ళును నిన్నుగుర్తింపనేరనైతిని. నీకీదురవస్థ యా నళినివలననే ఘటిల్లినది''

,,నాభార్య నళినివలననే నాకింత దుర్దశప్రాప్తించినదా?''

,,అవును. నీ నాశనమామె కోరినది. నీధనమే—నీఆస్తియే ఆమె ప్రధానలక్ష్యము. అందుచేతనే వివాహము. నేనును నీ లెనే ఆ దుష్టురాలిచే విషహృదయముతో మెలగు నాసుందరాకారమునుజూచి

భ్రమపడి నా సర్వస్వము సమర్పించి, వంచింపబడితిని. నేనిక జీవించు నాశ లేదుగాని—ఆమెను తగురీతిని శిక్షించియుందును. ఆమెతృష్ణకు మన యిర్వురిని బలియిచ్చినది-అబ్బా! దాహము—దాహము."

శశిపాదబెనర్జీ చాలబాధపడసాగినాడు. ఆయాసమతిశయింప సాగినది అతడిట్లనినాడు—

"నీవు జీవములతో కలకత్తా చేరుదువేని ఆమెపై పగదీర్చుకొందునని శపథమొనరింపుము. చెప్పవలె—"

"అయ్యో! నళిని యపరాధముల త్వరగ చెప్పవా?"

"ప్రమాణముచేయు"మని శశిపాదబెనర్జీ పలుక, క్షితీశుడట్లే యని ప్రమాణముచేసినాడు. బాధపడుచునే శశిపాదబెనర్జీ యిట్లు చెప్పినాడు—

"కొలది సంవత్సరములకు పూర్వము రంగూనులో ముగ్గురు బెంగాలీయువకులు చిత్రలేఖనము నభ్యసించుటకై కలకత్తానుండి వెళ్ళినారు. వారుముగ్గురును, లాలాశ్రీపతిగారి నొకమేడపై గదిలో కాపురముండెడివారు. శరచ్చంద్రుడు—సత్యానందుడు మహేంద్రుడు—"

"ఏమి మహేంద్రుడా?"

"అవును క్షితీశా! నీమిత్రుడైన ఆచిత్రకారుడు మహేంద్రుడే. వారు సాయంకాలము 'కాసినోడిపారిసు' నకుపోయి, యచట నృత్యగానముల నాలకించి యానందించెడివారు. ఒకనాటిరాత్రి ఆహాలులో మహేంద్రు డొక సుందరినిచూచి ముగ్ధుడైనాడు. ఆమెను వర్ణించి—చెప్పలేదు. ఆమె యంతకుముందే ఒకగజదొంగతో పరిచయము కలిగియున్నది నీకు జగన్మోహనఛటర్జీ జ్ఞప్తియందున్నాడా? ఆపేరు ధరించినది విలాసబాబు విలాసబాబుకూడ ఆమె యనుచరుడు—మిత్రుడునై యుండెను. దొంగతనము నామెకూడ వారితోకలిసి చేయును, నందువలన నార్జించిన విత్తముతో కాలము గడపుచుండెను. ఆమెయే

నళిని! ఆనళిని మూలముననే నేనిట శునకముకంటె యన్యాయమైన చావునకు గురియైనాను. క్షితీశా! దాహము. కొంచెముజలమిమ్ము. ఇంకను చెప్పవలసి యున్నది.''

ఆతడు సముద్రజలము త్రాగబోవ, క్షితీశుడు వలదని వారించినాడు. శశిపాదబెనర్జీ మరలనిట్లు చెప్పసాగినాడు—

"మహేంద్రుని తనవలలో నళిని పడవైచుకొన్నది కాని, ఆతని చిత్తమువలెనే జేబుకూడ బరువైనది కాదాయెను. ఆమె ప్రేమజాలములోబడి తుదకు నీచాతినీచమైన మరణమునకు గురికానున్న యీగజదొంగయే శశిపాదబెనర్జీ—''

"ఏమి? నీవా? నళిని నీప్రియురాలా?''

"అవును. వినుము. మహేంద్రుడు తనహృదయము నామె కర్పించినాడు. కొన్నాళ్ళకతడామెకు తనపైనంత ప్రేమలేదని, హారికృష్ణభవనమున వసించు విజయమోహనబోసు అను గొప్పవజ్రముల వర్తకునితో మైత్రి కలిగియున్నదనియు దెలిసికొని యామెనడిగినాడు. నళిని నిజము నంగీకరించి, తనరహస్యమొకడాతనికి తెలియుటచే తాను విధిలేక యతనికి వశమైయుండవలసినదని చెప్పి—అతని నిర్బంధపాశమునుండి తనకు విడుదల కలిగించినచో పెండ్లిచేసుకొందునని మహేంద్రుని భ్రమపెట్టినది. విజయమోహనబోసు కొలది దినముల యనంతరమాత్రని మేడమీదనే హత్యగావింపబడినాడు. మహేంద్రుడే హంతకుడు-''

"ఏమి? చిత్రకారుడు మహేంద్రుడు హంతకుడా?" యని క్షితీశుడాశ్చర్యముతో ప్రశ్నించినాడు.

"అవును. ఆవిజయమోహనుని యినుపమందసములోని విలువైన వజ్రములన్నియు నపహరింపబడినవి. నళినిని ప్రేమించినందుననే మహేంద్రుడు విజయమోహనుని హత్యగావించినాడు. నళినియుద్దేశము లాతనికి తెలియవు. అబ్బా! ఆయాసము—దాహము—''

"ఇదిగో నీయన్న సురేశుడు చనిపోయినాడనుకొంటివి—లేదు. లేదు. అతడుహత్యగావింపబడినాడు—అబ్బా! అదియొక పెద్దగాథ. అబ్బా!"

"శశిపాదా! చెప్పుము—"

"అబ్బా! ఆతని హత్యకు అ-బ్బా-న-ళి-నీ—న-ళి-నీ"

శశిపాదుని నోటమాట వెలువడలేదు. ఆతని కాళ్లేతులు చల్ల బడినవి. అతడు నిర్జీవుడైనాడు. వారొకఖదీ—మతిపోయిన యాక్షైగ్నీన్యూమోనియాకు గురియైయుండి—మరొకగంటకు పరలోకము చేరినాడు. ఆయిరువురి మృతకళేబరములు—ఆభీభత్సదృశ్యము క్షితీశుని కదివరకు ప్రాణములపై నున్న యాశనంతరింపజేసినది. తానుప్రేమించిన నళిని భయంకరోదంతము తలంచుకొనుచు క్షితీశుడు నావలో శయనించినాడు.

# ఆనందభవనము

## ఇరువదితొమ్మిదవ ప్రకరణము.

## కలకత్తాలో.

రాత్రిసమయము. వర్షమవిరళముగ కురియుచున్నను, ఈదర గాలి ఱివ్వునవిచుచున్నను, చేతిలో కాసైనలేక—క్షుత్పిపాసలచే పీడింపబడుచున్నను లెక్కసేయక క్షితీశచంద్రుడు కలకత్తానగరమున తనకుపరిచితములైన వీధులంగుండ నడచిపోవుచున్నాడు. అతనివస్త్రములు చినిగి—తడిసిపోయియున్నవి.

తనతోడి ఖయిదీలగ్గు మృతినొంద—శశిపాదబెనర్జి నళినిసిగూర్చి చెప్పినరహస్యములచే చిత్తమున మహోత్కల్లోలముదయింప—క్షితీశచంద్రుడు తనయంతము సమీపించినదని యెరింగి నావలోశయనించినాడు నీరసమతిశయించుటచే నతడు చైతన్యముగోల్పోయినాడు. తెలివొంది చూచుసరికతనిప్రక్క నొకనౌకరునిలిచినాడు. ఓడలోని కాబినులో శయనించియున్న క్షితీశునిచూచి యానౌకరు త్రాగుటకు పాలను—తినుటకు రొట్టెలను యిచ్చినాడు. దుస్తులు మార్చబడినవి. తాను నావలో స్మృతిగోల్పోయిపడియుండ, సింగపూరునుండి మద్రాసుపోవు స్టీమరువారుచూచి, తమయోడలోనికగొంపోయిరని తెలిసికొనినాడు. కలకత్తాహార్బరులోదిగి యతడు మెల్లగా నగరముచేరుసరికి వర్షమారంభమైనది. నళిని నివసించుగృహమునకరిగి తలుపుతట్టి ప్రశ్నింపగా

నెవరో వచ్చి "వారమునకు పూర్వము నళినియు—ఒకరొకరు ఆ పెభర్త కాబోలు—విరువురుపరిచారికలు వెడలిపోయినా''రనినారు.

"అతడెవరా?" యని క్షితీశుడు సంశయించి, తిన్నగా బోయరు చిత్పూరురోడ్డులోనున్న చిత్రికారుడు మహేంద్రుని స్టుడియో కు బోయి, తలుపుతట్టినాడు. మహేంద్రుడు తలుపుతెరచి, "ఓ! క్షితీశా ఏమిది. రమ్ము" అని మేడమీదికు గొంపోయినాడు. "మహేంద్రా! నిన్ను కొన్ని ప్రశ్నలడుగదలచి వచ్చినా"నని క్షితీశుడు పలికెను.

"రమ్ము. కూర్చుండుము. నీవు చనిపోయినావని పత్రికలు ప్రకటించినవే. ఇన్నాళ్ళు నెటనుంటివి?"

"ఖైదులో"

"ఖైదా? నీవుచేసిననేరమేమి?"

"నేరమేమియునులేదు. నీవుకూడ సాహాయ్యమొనర్చిన యొక మహాభయంకరమైనకుట్రలోపడి యూబిక్కు తెచ్చిపెట్టుకొన్నాను."

"నేనా—క్షితీశా! విరుద్ధముగా మాట్లాడుచున్నావేమి!"

"మహేంద్రా! నీవునళినిని ప్రేమించలేదా? శశిపాదబెనర్జి ని నెరుగవా? నళినిప్రేమనాశించి, విజయమోహనకోసము వజ్రములవర్తకుని నీవు హత్యగావింపలేదా?"

"అయ్యో! నీకింతయు నెవరుచెప్పినారు!"

"శశిపాదబెనర్జి. మహేంద్రా! మనస్నేహపాశము దృఢతరమైనది. దయయుంచి, నాప్రశ్నలకు సమాధానముచెప్పుము. నీ కేయాపదయు సంభవింపదు"

"క్షితీశా! నేనావజ్రముల వర్తకుని హత్యగావింప వలసిన పరిస్థితుల దెలుపుదును—నేను, శరచ్చంద్రుడు—సత్యానందముఖర్జి-మువ్వరము చిత్రలేఖనము నేర్వ, రంగూను పోయినారము. ఒకనాటిరాత్రి 'కాసినో డిపారిసు' హాలులో నళినిని కలిసికొన్నాను.ఆమె యసాధారణ

సౌందర్యమును వీక్షించి, విమోహితుడనై పోయినాను. మూర్తీభవించిన ప్రేమయని భ్రాంతిచెందినాను. ఆమెను ప్రేమించినాను. ఆమె చిత్రమును పరిపరిధమమున రచించినాను. ఆమెనొక్కక్షణము చూడనిచో తోచెడిదికాదు. నన్ను తాను ప్రేమించితినని ఆమె యొప్పుకొన్నది.

నళిని వజ్రముల నర్తకుడు విజయమోహానుని ప్రేమించెనని నిదర్శనపూర్వకముగ గ్రహించినపుడు నాచిత్తమున బాధజనించినది. ఒకటిరెండుసార్లు హోటలులో నతనిని కలిసికొనినాను. శరశ్చంద్రుడు, సత్యానందుడుకూడ నామె సౌందర్యమును ప్రశంసించెడివారు. ఆమె నొకనాడా నర్తకునిగూర్చి యడుగ తనరహస్యముల నతడెరుగుననీ— అందుచే నశక్తురాలనై యుంటినని— ఆతని బాధనుండి తనకు విముక్తి కల్గించినచో నన్ను పెండ్లి చేసికొందునని చెప్పి, నమ్మించి హత్యకుపురికొల్పినది. పదునైదు దినములు తగిన యదనుకై ప్రయత్నించినది ఒకనాటిరాత్రి—కామాంధుడనై —జీవితాంతము వరకు శాంతిలేక గడపవలసి యుండుననియూహింపక—పదిగంటలకు హరికృష్ణ భవనమున ప్రవేశించి, అటువైపు తిరిగి చదువుకొనుచున్న విజయ మోహానుని బాకుతో వీపుపై పొడిచి, వెడలి పోయినాను.

"కార్యము ముగిసినపిదప నళిని యుద్దేశము మారిపోయినది. పత్రికలన్నియు నాహత్యనుగూర్చి ప్రకటించినవని, తాను-నేను పోలీసులచే నరెస్టుచేయబడుదుమని—ఎంత బ్రతిమాలిన ను వినకయెటకో వెడలిపోయినది. నేను కలకత్తాకు వచ్చి నివసింపసాగినాను."

"ఆమెను చాలకాలమువరకు కలిసికొనలేదు. కాస్మాపాలిటన్ క్లబ్బులో మనమిర్వురముకూర్చుండి, పార్కులోనికిబోయి చూచుటయే మొదటిసారి. తనరహస్యము నీకు తెలిపినచో—నారహస్యము పోలీసులకు తెలుపుదునని కఠినముగ బెదరించుటచే నామె నీకుభార్య

గా నుండుట తగదని నుదొకమాదిరిగా చెప్పితినేగాని—నిజము చెప్ప సాహసించలేకపోయినాను''

"మన మిత్రవర్గము నామెచే వంచింపబడినారము. ఆమె తగు విధమున వర్తింపగలదు. ఆమెతో నిపుడెవరున్నారు'' అని క్షితీశుడు ప్రశ్నించినాడు.

''చెప్పలేను, విలాసబాబు డియుండును. ఆమెపన్నుగడవలననే నీవు కారాగృహవాసము సంప్రాప్తమయినదని చెప్పగలను. బెస్సీయు నులోనొక అనామకవంగయువకుని చంపో—నామృతినొందినది నీచే యని నిరూపించి మునిసిపల్లు సర్టిఫికటు తెచ్చి, నీమరణశాసనము ఋజువుపరచి, నళిని తండ్రిధనమును—రెండులక్షలరూపాయలరొక్కమును—యస్టేటును వశపరచుకొనినది''

క్షితీశుడిట్లనినాడు—"మహేంద్రా! నీవు చెప్పినపుడు విననైతిని ఇప్పుడామె గాక్షసత్వము గ్రహించితిని క్షమింపుము."

"వలదు. నేను హంతకుడను—పాపిని—నీవు పరమపవిత్రుడవు. నన్ను తాకి, నీశరీరము మాలినపరచుకొనకుము.''

''అసత్యము—మహేంద్రుడు హంతకుడు'' కాదని వెనుకనుండి యొకమనోహరమైన కంఠస్వరము వినవచ్చినది ఆమె లోనికివచ్చినది.

"రేవతీ! ఎన్నాళ్ళకు కలిసికొన్నా'' మని మహేంద్రుడు లేచి, ఆమెను కూర్చుండ జేసినాడు—"క్షితీశా! ఈమెతో రంగూనులోనున్న పుడు పరిచయమైనది. శరచ్చంద్రు డెట్లున్నాడు? ఇన్నాళ్లు నెచటనుంటివమ్మా." అని మహేంద్రుడు మరల ప్రశ్నించినాడు—

"చాలాసాహసముల నొనరించినాను. రంగూనునుండి నాకస్మికముగ మాయమగుట చూచుచాల నాశ్చర్యము కలిగించినది విజయామోహనని హత్యతోనీకు సంబంధమున్నదని-నీవు మాయమైన పిదప నేనేగ్రహించితిని— నళినిపై పగదీర్చుకొనుటకే నేనును బయలుదేరి

నాను. క్షితీశచంద్రినకును—నీకును నామె కావించిన యపకృతికి తగిన ప్రతీకారము చేయ సంసిద్ధులరై యుంటిరేని—మీరాయెదుటనే మెంట మరణించునట్లు చేయుదును."

క్షితీశున కంతయు విస్మయదాయకముగనున్నది. "నళిని నీకేమి యపకార మొనర్చినదమ్మా" యని క్షితీశుడు రేవతినుద్దేశించి, ప్రశ్నించినాడు.

"ఆమె సమక్షమున చెప్పెదను. నీభార్య నళిని—తండ్రియైన విలాసబాబుతో నానందభవనమున-నీధనమును నీటివలె వెచ్చించుచు—నిరంతరమధు సేవనమొనర్చుచు నానదించుచున్నది."

"అతడెవ?" రనినాడు క్షితీశుడు—

"రంగూనులో నీతో జగన్మోహనఛటర్జి యనుపేరుతో కలిసికొనినాడే అతడు. అతని నిజమైనపేరు విలాసబాబు మనము రేపు సాయంకాల మారు లేక సాడుగంటలకు కిడరుపూరుపోయి, ఆనందభవనమున నామెను కలిసికొందము. అప్పుడే యూమె నాటకములోని తుది యంకముయొక్క ఆరంభాంతముల చూడగలము"

ఇట్లని రేవతి—మహేంద్రుడు తయారు చేసిన టీత్రాగి-నవ్వుచు వెడలిపోయినది.

"ఈసుందరి యుదంతము మరింత నిగూఢముగనున్న"దనుకొనినాడు క్షితీశచంద్రుడు.

---

# ఆనందభవనము

## ముప్పదియవ ప్రకరణము

## ఆనందభవనమున

ఆనందభవన మత్యంత మనోజ్ఞముగ నలంకరింపబడియున్నది. సూర్యాబాయి గానసభ ఏర్పాటు చేయబడినది కిడరుపూరులోని వారే గాక కలకత్తాలోని భాగ్యశాలురుకూడ యెందరో, ప్రఖ్యాతి గాంచిన సూర్యాబాయి గానము వినుటకువచ్చినారు. వారికందరకు టీపార్టీ నళినియిచ్చినది. భర్తమరణ సంజనిత దుఃఖము నింతత్వరలోనే యీమె మరచిపోయినదా యని ఆవచ్చినవారిలో కొందరు 'రిమార్కు' చేయకపోలేదు. తనపవిత్రతనుగూర్చి యేరికి ననుమానములకలుగకుండుటకై నళిని విలాసబాబును దరచుగా తనకడకు రావలదని చెప్పినది. భవనమంతయు విద్యుద్దీపముల కాంతిచే ధగద్ధగాయమానముగ ప్రకాశించుచున్నది. ఆమె కొంచెము వైనుత్రాగి, చాలహుషారుగనున్నది.

నౌకరు జయరాంవచ్చి, "అమ్మా! ఎవరో తమకొరకువచ్చి, వెయిటింగు రూములోనున్నారు. చాలాజరురుగురు పనట" అనినాడు. సూర్యాబాయి చక్కగాపాడుచున్నది నళిని, వచ్చినదెవరాయని వెయిటింగు రూములోనికివచ్చి, చూచినది—చిత్రకారుడు మహేంద్రనాథుడు. నళిని "ఓహో! రమ్ము మహేంద్రా!" అని ఆమె మందహాసము జేయుచు పలికినది.

"నారాకనీకు చీకాకుకలిగించి యుండదుగద!"

"అదేమిమహేంద్రా! అట్లనెదవు? నాప్రియమిత్రుడవు నీకిటనెల్ల పుడు సుస్వాగత మొసగుదునని గ్రహింపవా?"

"నళినీ! అన్నియుగ్రహించినాను. నీకొరకే హత్యచేసి, తీరని యపఖ్యాతి—నివృత్తిలేని ఆవేదన తెచ్చిపెట్టుకొన్నాను." నళిని యిట్లనినది—

"ఆగొడవయంతయు నిప్పుడెందులకు? రమ్ము-కులాసాగా కొంత సేపుగడుపుదము."

"కొంచెముసేపుతాళుము ఇరువురు ప్రియమిత్రులను నీకు పరిచయమొసర్ప వచ్చినా"నని మహేంద్రుడు తలుపు దగ్గరకువెళ్ళి ఏదో సంజ్ఞ చేయగా నిర్వురువచ్చినారు.

'ఆ!! రేవతీ! క్షితీశచంద్రా! ఏమి—ఏమి? ఆనందము! మిమ్ము చూచుట చాలసంతోషదాయక"మని యామె హృదయములోనిబాధ క్రోధము—దుఃఖము వీనినన్నిటిని యణచుకొని పలికినది. మహేంద్రుడు నళిని వెడలిపోకుండ తలుపుబంధించి, జేబులోనితాళముతీసి, బంధించుట నళిని చూడలేదు. రేవతియిట్లన్నది.

"నేనిటకు వత్తునని యూహించియుండవు ఏమందువు నళినీ! రంగూను విడిచినతరువాత నన్ను మరచియుందువా??'నళిని యిట్లన్నది

"నీవంటి యవినీతి ప్రవర్తనగల స్త్రీని నేనెందులకు జ్ఞప్తియందుంచుకొనవలెను?"

"నీప్రవర్తనము బాగున్నదా? నేనెందులకు వచ్చితినో యెరుగుదువా? చనిపోయిననీభర్తను—నీకథను నీసమక్షమున వినుటకే గొని వచ్చినాను—"

,,ఏమీ? నాయింటనన్నవమానించుటకు పూనుకొన్న నిన్నేమి

చేయుదునో తెలియునా?'' యని నళిని రోషకషాయిత నేత్రయై పలికి నది. రేవతి యిట్లనినది——

,,వినుము శశిపాద బెనర్జీ యంతయు నొప్పుకొనినాడు-నీవసత్య మాడిన లాభములేదు. నీవే యతనిని——నీభర్తను పోలీసులకు వప్పగిం చినావు. కాసవీరిర్వురునో కేచెఱసాలలోనుందురని నీవ్రూహింపపైతివి.'

,,నన్నిట్లు మోసగింతువని——యింతనిర్ధయురాలవని యెరుగనై తిని నళినీ'' యని క్షితీశుడు పలికినాడు.

నళిని ,,మీారందరు ఏకమైవచ్చినారు. నేను విన''నని వెడలి పో బోయినది

,,వీలులేదు. తాళమువేసినాను. అంతయు వినితీరవలె''నని నాడు మహేంద్రుడు—— నళిని క్రోధోన్మత్తయైనది.

"వినుము'' అని రేవతి యిట్లుచెప్పసాగినది——

"కొలది వత్సరములకు పూర్వము సత్యానందుడు, శరశ్చంద్రు డు, మహేంద్రుడు నను ముగ్గురు యువకులు రంగూనులో చిత్రలేఖన మభ్యసింపబోయినారు నేనుకూడ వారునివసించు ప్రాంతములందే యుండుటచే వారితోనొకింతుక పరిచయముకలిగియుంటిని. నేనపుడొక పెద్దగాయకుని ప్రేమకుపాత్రమైతిని. అతడునన్ను వివాహముచేసికొనక యెటకో వెడలిపోయినాడు. బాల్యముననేమాతపితలు పరమపదించిరి. ఇకగతిలేక "రంగూను యంగ్మెన్సు మ్యూజిక్ క్లబ్బు''లో చేరి పొట్ట పోసికొనసాగినాను. నేనపుడు తరచుగా కాసినోడిపాడిస్ హాలుకు పోయెడిదానను. అప్పుడే నాకు నళినీఆప్టేయను నీమెతో స్నేహమైనది ఆమె తాను శశిపాద బెనర్జీయను విడదలమైన ఖైదీపోషణలోనుంటినని చెప్పి——నాకు వాటాయిచ్చెదనని——దొంగతనముచేయుటలో సాహా య్యము చేయుమని యడిగినది. నేనట్లే నళిని శశిపాదులకు తోడ్పా

త్రిలో సాయమొనరించి, రెండువేలరూపాయల భాగముతీసుకొంటిని. ఇందుల కొడబడుటకు నాదారిద్య్రమే కారణము''

"ఇట్లుండగా నేనును శరచ్చంద్రుడును మోహపాశబద్ధులమైతిమి. అతడునాకై చాలధనము వ్యయపరచుచుండెడివాడు. కొన్నాళ్ళకు ఆతడు నన్ను మనశ్శుద్ధిగా ప్రేమించుట లేదని—నళినితోకూడ పరిచయముకలిగి యున్నాడని తెలిసికొని యడిగితిని. ఆతడు నాయెడల తాను బద్ధానురాగుడై యుంటినని ప్రమాణము చేసినాడు ఒకనాడు శశిపాదబెనర్జీ చౌర్యముచేసి తెచ్చిన వస్తువులను నాగదియందుంచి, నేను వెడలితిని. గదితాళముచెవి శరచ్చంద్రునికడకూడనుండుటచే నేనులేనితరి నాతడువచ్చినాగదిలో కూర్చుండెను. నేను తిరిగి రాకుండగనే పోలీసులువచ్చి, నాగదిలోని దొంగిలింపబడిన వస్తువులనుచూచి, యాతనిపై నాయపరాధమారోపించి అరెస్టుచేసి గొంపోయిరి—"

"ఈవిషయము దానిలో శశిపాదబెనర్జీ నాతోజెప్పి, గదిదగ్గరకుపోరాదని హెచ్చరించినందున నేను వెళ్లలేకుగాని ఆతనివిచారణ జరుగునపుడు కోర్టుకు వెళ్లియుంటిని. శరచ్చంద్రునకు పదివత్సరముల కఠినకారాగారవాసశిక్ష విధింపబడినది. కలకత్తాసబ్‌జయిలులో నతడు కొన్నాళ్లుంపబడి, మాండలే చెఱసాలకు పంపబడుటకు కోర్టువారుత్తరువిచ్చినారు. మాండలేకు తానుమార్చబడుటకుముందతడు నాకొరకట్టి శిక్షననుభవింపనున్నానని, నాపైతనకుగలప్రేమ మగణ్యమని, తన్ను జయిలు అధికారుల యనుమతిగొని, కలిసికొని, పెండ్లిచేసికొనుమని యెంతోజాలికరముగ లేఖవ్రాసినాడు. తాను ఖైదులోనున్నంతకాలము నెలకైదువందలరూప్యము లిచ్చుచుండవలసినట్లు నేషనల్‌బ్యాంకునకుగూడ యుత్తరము వ్రాసితినని ఆయుత్తరములో నుదహరించినాడు.

"ఆతడట్లు వ్రాసినను, నళినిపై ప్రేమగలిగియున్నాడను నిదర్శనము లభించియుండున నామనస్సులో నాతనికి స్థానములేకుండెను. అయి

నను విధిలేక—శశిపాదబెనర్జీయును, నళినియును పోలీసులు తమ్మరెస్టుచేయుదురేమోయని భయపడి పలాయనమొనరించినందున బ్యాంకుకు వెళ్ళి ధనముతెచ్చుకొని, నవద్వీపమున విష్ణ్వాలయమున పెండ్లి చేసికొంటిమి, పెండ్లినాటినుండియు నేను శరచ్చంద్రుని చూడనేలేదు.

"అతడు జయిలునుండి రెండువత్సరములు గడచినపిదప పారిపోయివచ్చినాడు. నేనును, శశిపాదుడును ఒకనాటిరాత్రి దీపములులేని కారులో వెళ్ళుచుండగా నొకరక్షకభటుడు కారునాపి గంద్రగోళము చేసినాడు. శశిపాదబెనర్జీ బాకుతో నతనిని పొడిచినాడు. ఆవిషయమితనికి తెలియును. అదిగాక విజయమోహనబోసను వజ్రములవర్తకుడు చేసినదారుణాపరాధముల నేను తెలిసికొంటిని. ఆరహస్యముల నెవరికిని దెలుపకుండుటకై యతడు నన్ను కోరినాడు. శరచ్చంద్రుడు లక్షాధికారియనియు, నాకింకను ధనమేమైన వలయునేని తానిచ్చెదననియు. నాకిష్టమైనచో తనయింటనే నేనుండవచ్చుననియు జెప్పినాడు"

"ఇకనా విజయమోహనుని విషయము నళిని మహేంద్రుని—అతనికి తెలియకుండ శరశ్చంద్రుని—ప్రేమించి, వారిని తనకు వశంవదులుగ జేసికొన్నది. విజయమోహనుని హత్యగావించినచో నిన్నే పెండ్లియాడుదునని శరచ్చంద్రునితోను, అతనికి తెలియకుండ నదేవిధమున మహేంద్రునితోను జెప్పి—విజయమోహనునిచంపుటకు వారివాగ్దానముల దీసికొన్నది. నాకీవిషయమిట్లు తెలిసినది. శరచ్చంద్రుడు వారము దినములకుపూర్వము బొంబాయివెళ్ళినాడు. నేను టవాయికిపోయి, రాత్రి 9-30 గంటలకు రైలునుండి రంగూనుస్టేషనులోదిగి, శరచ్చంద్రుడు వచ్చినాడేమో తెలిసికొనుటకై విజయమోహనుని సౌధముకడ బండినాపి, ప్రహారీతలుపుల దెరచుకొని లోనికివెళ్ళితిని.

"మేడమెట్లదగ్గరనున్న విద్యుద్దీపమార్పివేయబడియున్నది. పైకెక్కి, తలుపుకడవరండాలోనిలిచితిని. నాకుముందుగా నొకబీరువా

యుండుటచే నెవరికిని కానరాకుండుస్థలముననుంటిని. లోపలిగదిలో నళినీ విజయమోహానులు పోరాడుకొనుచున్నట్లుగ్రహించితిని. అత డేమిచేసినాడోగాని ఆమె అయ్యోయని కేక వేసినది. "నీవాపనిచేసితి వా లేదా?" యని యడుగుచు క్రోధోన్మత్తుడై విజయమోహాను డామె కంఠమునుబట్టికొని, ముందున్నగదిలోనికివచ్చినాడు. ఇంతలో ధామ్మనుశబ్దమువినిపించినది. విజయమోహానుడు "పిశాచీ! నళినీ! నన్నురివాల్వరుతోచంపివైచితివా" యనుచు క్రిందబడిపోయినాడు.

"అతనినట్లు హాత్యగావించి, జేబులోనితాళపుచెవులగొని యి నుపపెట్టెందసముందెరచి, యందలివజ్రములను, ధనమునుదీసికొని, విజ యమోహానుని మృతకళేబరమును కుర్చీపయియుంచి, లాంపుదీపము సన్నముగాచేసినది. ఇంతలోనెదోతలుపుతెరచినచప్పుడుకాగా నామె లోనికిపోయి యొకతెరచాటునదాగినది. గడియారము 10 గంటలు కొట్టినది. ఆమెపేల్చిన రివాల్వరుతోటా విజయమోహానుని గుండెల జొచ్చినది, మహేంద్రుడు మెల్లగావచ్చి, యటునిటుచూచి, బాకుతో నతనివీపుపయిపొడిచి, వెనుతిరిగిచూడకుండ వెడలిపోయినాడు, నళిద యీనలకువచ్చి, ఆమృతకళేబరమునులేవనెత్తి మరలకుర్చీపై గూర్చుం డజేసినది. పదినిమిషములుగడచినపిదప, శరచ్చంద్రుడువచ్చి పెద్దబాకు తో విజయమోహానునిగుండెలపయిపొడిచినాడు. అతడును నళినియు వెడలిపోయినారు. ఆభయంకరదృశ్యమును కనులారజూచి, భీతచిత్తనై మెల్లగాక్రిందకుదిగి, యింటికివెడలిపోయితిని ఇదిగో ఈహాత్యాపరాధ మునుగూర్చి రంగూనుటైమ్సుపత్రిక ప్రకటించినరిపోర్టు నేనుచెప్పినట్లే గాయములు మృతకళేబరముపైనున్నట్లున్నది"

క్షితీశుడు ఆపత్రికచదివినాడు—

"అయితేనేను హంతకుడనుకానన్నమాట" అని మహేంద్రుడు నాశ్చర్యముగ పలికినాడు.

"ఈనిగూఢరహస్యముభేదించి, నాచిత్తమునకు శాంతిగూర్చితి' వని యతడామె నభినందించినాడు.

రేవతిమరల చెప్పసాగినది——

"ఖైదునుండి తప్పించుకొన్నపిదప, శరచ్చంద్రుడు తన్ను కలకత్తాలో భవానీ పూరులోని ఆశుతోషుముఖర్జీ రోడ్డులోని 12వ నెం సౌధముకడ కలిసికొనుమని నాకు లేఖవ్రాసినాడు ఆలేఖలోనే శరచ్చంద్రుడను మారుపేరుతో కొన్నికారణములవలన రంగూనులో నుండవలసివచ్చినదని, తననిజనామధేయము తెలిపినాడు——"

"ఆతనిపేరే"మని క్షితీశుడాత్రముతో ప్రశ్నించినాడు.

"అతడు నీయన్న సురేశచంద్రుడు——"

"నిజమా?——"

"ఇదిగో ఆతడు నాకువ్రాసిన యుత్తర"మని రేవతి యాలేఖ చూపినది. క్షితీశుడు తనసోదరుని దస్తూరీ గుర్తించినాడు. రేవతిమరల నిట్లు చెప్పసాగినది.

"అనినతేదీకి చాలదినములు ముందుగనే నాభర్త సురేశచంద్రుడు కలకత్తా వచ్చినాడు. ఆతడు మూండలే పోవుటకుముందు నళిని విజయమోహనుని హత్యగావించినదని నేను చెప్పుటచే నతనికామెయెడ నసహ్యము జనించినది. శశిపాదబెనర్జీ విలాసబాబు, నళిని——యీముప్వురును శరచ్చంద్రుడే సురేశచంద్రుడని గ్రహించినారు ఆతనికి చాల ధనము——ఆస్తి——యెస్టేటు కలదని యెరింగి, ఆతనినామె పెండ్లియాడుట యసంభవమని గ్రహించి, అతనిని చంపివేసినచో నాయాస్తికి నీవు కర్తవగుదువని——నిన్ను పెండ్లిచేసికొన్నచో నేదో నాటకమాడి-నీయాస్తిసంపాదించవచ్చునని యామె యాలోచించినది నీయన్న చనిపోయినచో తన రహస్యమొరులకు దెలియదని యీమెధైర్యము అందుచేతనే నళిని నీయన్న సురేశుని చంపివైచినది. అదిగాక విలాసబాబు మారుపేరు

తో యీనూన్స్వరు చేసికొని, నాల్గునెలలైనపిదప నింకొకపేరుతో సాధనము తెప్పించుకొనినాడు. అందులకేవారు జగన్మోహనచటర్జీ అను వానిని రైలుక్రింద పడవైచి చంపినారు. విలాసబాబు అందులకే రంగూను పోయి యట జగన్మోహన చటర్జీయను పేరుతో మసలినాడు.

“నళినికి ఆవృద్ధజంబుకము కైలాసనాథముఖర్జీ చాలసాయము చేసినాడు. రంగూనులో నీమెయే నీవు సురేశచంద్రుడవని— విజయమోహనునిచంపినావని పోలీసులకా చూకీయిచ్చినది. ఆతనిఫోటో నిన్ను పోలియుండుటచే పోలీసులు నిన్నరెస్టుచేసినారు.” క్షితీశుడిట్లనినాడు.

“ఆహా! ఇప్పుడంతయు బోధపడినది నాయన్న సురేశునకు నీతోడి సంబంధముండుట చేతనే ఆనందభవనమున నీమెఫోటోయున్న, ఈమె వ్రాసిన లేఖలును కాన్పించినవి. నళినీ! నీవు మానవాకృతి నున్న రక్కసివి. గోముఖవ్యాఘ్రమవు. నాఅన్నను హత్యగావించితివి. నిన్ను తాకుటవలన మహాపాతకము సంభవించును. నీమాటలింక సాగవు. నాకు నీవింకకన్పించవలదు. నీయెడ నాకెంతప్రేమయుండెడిదో నాకిప్పుడంతయసహ్యము కలిగినది. రేపటిసూర్యోదయమున పదిగంటలగుసరికి నీవిందుండి వెడలిపోవలయును, లేనిచో నేనే పోలీసు రిపోర్టుచేయుదును. నీకృతఘ్నుత వెల్లడియైనది.”

“క్షితీశా! క్షితీశా! క్షమింపు” మని నళిని ప్రాధేయపడినది.

“క్షమింపరాని యపరాధము జేసితివి. క్షమింపను”

ఇట్లని, క్షితీశుడు ఆగదినుండి యావలకుపోయి నౌకరు జయరాముతో రహస్యముగ నేదోచెప్పి, రేవతీమహేంద్రులతో గలిసి వెడలిపోయినాడు.

# ఆనందభవనము

ముప్పదియొకటవ ప్రకరణము

## పరిశిష్టము.

నళినియొక్క రీతియే ఆగదిలో కూర్చుండినది. ఆమెతో చనవు నకంతములేకున్నది. గానసభముగిసి, యందరును వెడలిపోయినదికూడ ఆమెకు తెలియదు. ఇంతలో నౌకరొకి యుత్తరమిచ్చినాడు. అందిట్లున్నది

"నళినీ! రేవతి మనవిషయమంతయు నెరింగినది. మనకు పోలీసులపాలగుటతక్క శరణ్యమేమియును లేదు. నీవు బ్యాంకులో డిపాజిట్టు చేయుమనిన పదివేలరూపాయలును దీసికొని నేను వెళ్ళిపోవుచున్నాను.

విలాస్ బాబు"

"విశ్వాసములేని ...! ప్రాణముపయితీపిచే నన్ను విడిచి, తన క్షేమమును చూచుకొనినాడు"

"నేనిటనుండి యెటకుపోవుదును! శాంతకినన్న యపఖ్యాతి బహుళవ్యాప్తమై పోయినది. క్షితీశునకంతయు తెలిసిపోయినది. రేవతి నన్ను రక్షకభటులకప్పగించగలదు" ... నోపానల మాపాదమస్తకము దహించసాగినది.

"మరణమేనాకికగతి. నాయప... వర్ణనిష్కృతలను బ్రతికియనుభవించవలసి...లేదు. పరమాత్మా! సాక్షీచెడుబుద్ధులను శశి పాదుడేల గరవవలెను? నిశుద్ధ... క్షితీశునకు ద్రోహముచేసి

మహాపాతకినైతిని, నాపాపములు—సైరింపరానివి. పశ్చాత్తాపప ప్రయోజనములేదు. తప్పక చనిపోవుదును—"

నళిని యొక లేఖవ్రాసినది.

"క్షితీశా! బొబజారునుండినడచుచుండగా, సురేశచంద్రుడు కన్పించి, పావుగంటసేపుమాట్లాడినాడు. ఇంతలో నొకబస్సురాగా, యిరువురము బస్సునెక్కినారము. మేమిర్వరమే ఆందున్నారము. అతడు విజయమోహనుని హత్యాపరాధము నాపైనారోపించి, పోలీసుల కప్పగించెదనని బెదరించినాడు. నేనుభయపడి, క్లోరోఫారమున్న జేబురుమాలు నతనికి వాసనచూపినాను. అతడుస్మృతిహీనుడైనంతనే బాకుతోపొడిచి, బస్సునడచుచుండగనే దిగిపోయినాను. నా నేరములకు పరిహారములేనందున చనిపోవుచున్నాను. నళిని"

నళినిబీరువాలోని యొక చిన్నపెట్టె నీవలకుతీసి, విషమునుసూదులందునింపి మూడుచోట్ల నింజక్షను చేసికొన్నది. విషము విద్యుత్ప్రసారమువలె నామె శరీరమంతటను వ్యాపించినది. అపరిమితముగబాధపడి, నళిని "అబ్బా! కన్నులకంతయు తమోమయముగ కన్పట్టుచున్నది. ఆహా! విలాసబాబూ! రమ్ము—రమ్ము" అనుచు క్రిందబడిపోయినది.

నళిని నిర్జీవమైనది.

♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦

ఉదయమున నౌకరువచ్చి, నళిని మృతకళేబరము చూచినాడు. పంచాయతీ జరిగినది. భర్తయైన క్షితీశుడు ఆకస్మికముగా కాన్పించుటచే నది నరములన్నియు నాపివేయునట్టి 'షాక్' యిచ్చినదని జూరీ అభిప్రాయపడిరి.

క్షితీశుడు యథావిధిగా నామె ఘంత్యక్రియల నెరవేర్చినాడు నళిని తనకు జ్ఞప్తికి రాకుండుటకై ఆమెచిత్తరువు —లేఖలు—నన్నియు భస్మీభూతమొనరించినాడు. నాల్గునెలలపాటు క్షితీశుడెవ్వరితోను

విశేషముగ పరిసంగింపక, ఏదోవిచారభరమున కృంగిపోయినట్లు కాల ముగడపెను పిదప నొకనాడతకు నౌకరుజయరాముని బిలిచి "నేడిట కు ముగ్గురు మిత్రులువచ్చుచున్నారు విందుచేయుడ" మనినాడు. సుహాసిని, రేవతి, మహేంద్రుడు వచ్చినారు

♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦ ♦

విందారగించినపిదప క్షితీశుడు తనముగ్గురు మిత్రులతో కారు నెక్కి చాలదూరము షికారువెళ్లినాడు. రేవతీమహేంద్రులు నదీతీర మున నొకచోట కూర్చుండగా, సుహాసినీ క్షితీశులు మరికొంతదూర మునడచి వెళ్ళినారు. ఆమె తాను నిర్బంధమున నుంపబడుట—మేడ పైనున్న బాకుపోటు సత్యానందస్వామునికి లిసికొనుట అంతయుచెప్పినది.

"సుహాసినీ! ఆదినుండియు నీకు నాపై పరిబలానురాగమున్న దని యెఱింగియు, నళిని విలాసవిభ్రమములకు—మూర్ఖుడనై నీసదుప దేశములు వినకపోల్లక మహేంద్రునివలెనే—నాయన్నవలెనే బాధపడితి ని. కాని సత్యానందస్వామి కేల నీనళినియునిన భయము?"

"అతడుకూడ నామెనుమోహించినాడని—ఆమెను సంతృప్తి పరచుటకొక్క చెక్కు ఫోర్జరీచేసి పదివేలరూపాయల నిచ్చినాడని— అప్పటినను ఆమెయతనిని టాక్షింపక యపుడపుడు భయపెట్టి—బెద రించి చాకిరీ చేయించుకొనెడిదని రేవతిచెప్పినది."

"సుహాసినీ! నళినిమూట మరచిపోవుదము. నిన్ను ప్రేమింతును. నన్ను పరిణయమాడుదువా?"

"నిజముగా ప్రేమింతువా?"

"ఆహా!"

సుహాసిని మందహాసోదంచితాధరయై తలవంచుకొనినది.

వారుచాలసేపు ముచ్చటించుకొన్నపిదప రేవతీమహేంద్రులువచ్చినారు.

"మహేంద్రా! సుహాసిని నన్ను వివాహము చేసికొనుటకంగీకరించినది—"

"రేవతి నన్ను పెండ్లియాడుట కంగీకరించిన"దనినాడు మహేంద్రుడు—

"రేవతికి నాయాస్తిలో సగము చెందును. ఆమె నాయన్న భార్య కదా!"

నల్వురును ఆనందభవనమునకు వెళ్ళిపోయినారు. మహేంద్రుడు క్షితీశునితో నిట్లనినాడు—

"క్షితీశా! సుహాసిని నిన్ను గాఢముగా ప్రేమించినది. ఎంతో బాధపడినది—ఏడ్చినది—ఆమెను వివాహమాడుట చాలసంతోషకరమైన విషయము"

క్షితీశుడు "మనమందరము హాయిగానుండ"మనినాడు.

శుభదినమున సుహాసినీ క్షితీశులకు, రేవతీమహేంద్రులకు వివాహమైనది.

సంపూర్ణము.